ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

విజయవాడ
: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

17-7-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 166 పేజీలు: 10+4 వెల: 6.50

### 21 నుంచి వర్షాకాల పార్లమెంటు సమావేశాలు

5లో

### వారానికి 100 గంటలు పనిచేసే ప్రధాని మోడీ



బుధవారం న్యూఢిల్లీలో టాస్క్‌ఫోర్స్ నివేదిక స్వర్ణాంధ్ర ప్రదేశ్-2047ను ఆవిష్కరిస్తున్న సీఎం చంద్రబాబు

## రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించాం..

**ఈ రోజుల్లో టెక్నాలజీ గేమ్ ఛేంజర్**

**ఆగస్టు 15 నుంచి వాట్సప్‌లో మరిన్ని పౌరసేవలు**

**కుప్పం నుంచి డిజిటల్ హెల్త్ కార్డుల కార్యక్రమం: సిఎం చంద్రబాబు**

**ఢిల్లీలో ముఖ్యమంత్రికి నివేదిక సమర్పించిన టాస్క్‌ఫోర్స్**

**విజయవాడ,జూలై16,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో తమ ప్రభుత్వం వచ్చిన తరువాత ఏడాదిలో 10లక్షల కోట్లు ఆకర్షించామని సిఎం చంద్రబాబు తెలిపారు, వచ్చే ఏడాది 13లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. 'స్వర్ణాంధ్ర ప్రదేశ్-2047'పై టాటా సంస్థల చైర్మన్ చంద్రశేఖరన్ నేతృత్వంలో ఏర్పాటైన టాస్క్‌ఫోర్స్ తమ నివేదికను సిఎంకు ఢిల్లీలో అందజేసింది. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పారిశ్రామికాభివృద్ధికి నివేది >>2

### 'సాస్కి' కింద ఎపికి అదనంగా 10 వేల కోట్లు ఇవ్వండి

2లో

# జల వివాదాలపై నిపుణుల కమిటీ

## ఎపి, తెలంగాణ సిఎంల సమావేశంలో నిర్ణయం

**రిజర్వాయర్ల వద్ద టెలిమెట్రీల ఏర్పాటుకు అంగీకారం**

**గోదావరి-బనకచర్ల సింగిల్ పాయింట్ అజెండా ప్రతిపాదించిన ఎపి**

**13 అంశాల అజెండా సమర్పించిన తెలంగాణ**

**కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశం**



బుధవారం న్యూఢిల్లీలో తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాలపై కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సిఆర్ పాటిల్ అధ్యక్షతన జరిగిన ఎపి, తెలంగాణ సిఎంల సమావేశం దృశ్యం

**విజయవాడ,జూలై16, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నడుమ ఉన్న జల వివాద అంశాలు కీలకంగా చర్చించేందుకు కేంద్ర జలశక్తిశాఖ మంత్రి సిఆర్ పాటిల్‌తో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం న్యూఢిల్లీలో బుధవారం మధ్యాహ్నం తరువాత జరిగింది. సిఎంలు నారా చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి, ఇరు రాష్ట్రాల నీటి పారుదల శాఖ మంత్రులు డాక్టర్ నిమ్మల రామానాయుడు, ఉత్తమకుమార్‌రెడ్డి, సిఎస్‌లతోపాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు ఈసమావేశంలో పాల్గొన్నారు. సమావేశం ఆరంభం లోనే కేంద్రమంత్రి పాటిల్‌తో పాటు చంద్రబాబు, రేవంత్‌రెడ్డి పరస్పరం కరచాలనం చేసుకున్నారు. సమావేశంలో గోదావరి బనకచర్ల సింగిల్ పాయింట్‌ను ఎజెండాలో ఎపి ప్రభుత్వం పెట్టింది. తెలంగాణ ప్రభుత్వం 13 అంశాలను ఎజెండాలో పెట్టింది. పాలమూరు రంగారెడ్డి, డిండి, సమ్మక్క సాగర్, ప్రాణహిత చేవెళ్ల సహా పలు కీలక ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని కేంద్రాన్ని తెలంగాణ ప్రభుత్వం కోరుతుంది. ఎపి ప్రభుత్వ ఎజెండాలో గోదావరి బనకచర్ల లింకు ప్రాజెక్టుపై చర్చను కీలకంగా ప్రస్తావించింది. తెలంగాణ ప్రభుత్వ ఎజెండాలోని 13 అంశాలు ప్రధానంగా ప్రస్తావించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, డిండి ఎత్తిపోతల పథకానికి అనుమతులు ఇవ్వాలి, శ్రీశైలంనుంచి వేరే బేసిన్‌కు నీటి తరలింపు పను లను వెంటనే ఆపేయాలి, ఉమ్మడి >>2



నవీన్ నిశ్చల్



వేణుగోపాల్ రెడ్డి

### వైఎస్సార్సీ నేతలు వేణు, నవీన్‌పై సస్పెన్షన్ వేటు

**ఇద్దరు మునిసిపల్ కౌన్సిలర్లపై కూడా..**

**హిందూపురం జూలై 16 ప్రభాతవార్త :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎపి ఆగ్రోస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, ఆ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు నవీన్‌తో పాటు పార్టీ నియోజకవర్గ మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్ రెడ్డి పై పార్టీ అధిష్టానం సస్పెన్షన్ వేటు వేస్తూ బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. నియోజకవర్గంలో పార్టీ వ్యతిరేక కార్యకలపాలకు పాల్పడుతున్నారని క్రమశిక్షణ చర్యలు తీసుకున్నట్లు ఆ ఉత్తర్వుల్లో అధి ష్టానం పేర్కొంది. అదేవిధంగా మంగళవారం రాత్రి పార్టీ అధిష్టానం ఇద్దరు మున్సిపల్ కౌన్సిలర్లను పార్టీ నుంచి సస్పెండ్ చస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 17వ వార్డు కౌన్సి లర్ మోజెస్‌తోపాటు ఆమె సోదరుడు హబీబ్, 31వవార్డుకౌన్సిలర్ చిన్నమ్మ, >>2

## రైతులకు జగన్ చేసిందేమిటి?

### బాధ్యత లేకుండా మాట్లాడుతున్న మాజీ సిఎం

### పర్యటనల పేరుతో రాష్ట్రంలో అలజడులు: మంత్రి నాదెండ్ల

**గుంటూరు, జూలై16,ప్రభాతవార్త ప్రతినిధి :** మాజీ సిఎం వైఎస్ జగన్ అవగాహన, బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారని, రైతుల కోసం మీరు చేసింది ఏంటో చర్చకు సిద్ధమా? అని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రశ్నించారు. కానూరు సివిల్ సప్లై భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ మాజీ సిఎం జగన్ అబద్ధాల ప్రచారం చేస్తున్నారన్నారు... ఆయన మాట్లాడిన మాటలకు ఇది వివరణ గాని ఎదురు దాడి కాదన్నారు... ప్రజల తీర్పును అర్థం చేసుకోవాలని హితవు పలికారు. గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో గుంతలు కూడా పూడ్చలేని జగన్ ఈరోజు కూటమి పాలన గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. మద్యపాన నిషేధం, అమ్మబడి అని మీరిచ్చిన హామీ ఎప్పుడు ప్రారంభిం చారు. ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ప్రో డెవలప్మెంట్, ప్రో వెల్ఫేర్ చేయాలని ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారు. అభివృద్ధి చేస్తారని ప్రజలు మాకు అధికారం ఇచ్చారు.. మీకంటే ఎక్కువ బటన్ లు నొక్కుతారని కాదు అన్నారు. దీపం 2 పథకంలో ఉచిత గ్యాస్ సిలిండర్ లను నాలుగు నెలలకోసారి అందిస్తున్నామన్నారు.



31 అక్టోబర్ 2024 సంవత్సరంలో దీపావళి రోజున శ్రీకాకుళం జిల్లాలో సిఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా దీపం 2పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. మొదటి విడతలో 97 లక్షల మందికి ఉచిత గ్యాస్ అందించాం అన్నారు. ఇందుకు గాను కూటమి ప్రభుత్వం 846 కోట్లు విడుదల చేసిందన్నారు. రెండవ విడత 91.10 లక్షల మందికి ఉచిత గ్యాస్ అందించాం. ఇందుకు గాను కూటమి ప్రభుత్వం 712 కోట్లు ఖర్చు ఖర్చు చేసినట్లు తెలిపారు. జగన్ పాలనలో ధాన్యం రైతులకు నరకం చూపించారు. రైతుల కోసం మీరు చేసింది ఏంటో చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. ఖరీఫ్ మరియు రబీ సీజన్లో కూటమి ప్రభుత్వం 12857 కోట్ల రూపాయల ధాన్యం కొనుగోలు చేసిందన్నారు.. ఇందులో 12000 కోట్ల రూపాయలను 24 గంటల్లో రైతు ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. వెయ్యి కోట్ల రూపా యలు జమ చేయడంలో జాప్యం జరిగిందని. 40 రోజులు ఆలస్యంగా రైతు ఖాతాలో జమ చేసిన విషయం వివరించారు. దీనిపై జగన్ అవగాహన పెంచుకోవాలన్నారు. పర్యటనల పేరుతో రాష్ట్రంలో జగన్ అలజడులు సృష్టిస్తున్నారన్నారు. చిత్తూరు జిల్లా పర్యటన పేరిట రాజకీయ ప్రయోజనాల కోసం సమాజంలో చీలిక తీసుకొస్తున్నారు. ప్రచారం కోసం సమాజంలో చీలిక కోసం ప్రయత్నిస్తున్నారని అన్నారు. పవిత్రమైన పంటను రోడ్డుపై వేసి ట్రాక్టర్లతో తొక్కిస్తారా? రాష్ట్రప్రజలు ఆలోచించాలి. అమరా వతి, పోలవరం విషయంలో ఇరిగేషన్ ప్రాజెక్టులపై కూటమి ప్రభుత్వం ఎంత చేస్తుందో చూడాలి అన్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్‌ను కాపాడడం ఆ ప్రభుత్వ బాధ్యత అన్నారు. గుడ్ గవర్నెన్స్, అడ్మినిస్ట్రేషన్, లా అండ్ ఆర్డర్, వెల్ఫేర్, అభివృద్ధి మా ప్రభుత్వ విధానం అని స్పష్టం చేశారు.

## అందరి సమస్యలు పరిష్కరిస్తా..

### 'ప్రజాదర్బార్'లో మంత్రి లోకేష్

### ప్రతి విజ్ఞప్తిని పరిశీలిస్తున్నానని వెల్లడి



బుధవారం ప్రజాదర్బార్‌లో ప్రజల సమస్యలు వింటున్న మంత్రి లోకేష్

**మంగళగిరి, జులై 16, ప్రభాతవార్త:** విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఉండవల్లి నివా సంలో ఉదయం 67వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. మంత్రి నారా లోకేష్‌ను కలిసి సమస్యలు విన్నవించేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తరలివచ్చారు. ప్రతి ఒక్కరిని స్వయంగా కలిసిన మంత్రి.. వివిధ సమస్యలపై వారి నుంచి అర్జీలు స్వీకరించారు. సమస్యల పరి ష్కారం కోసం కృషిచేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన విజ్ఞప్తులు వ్యాపారంలో వాటా ఇస్తానంటూ కాకినాడకు చెందిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి అనుచరుడు కె.రాజభాస్కరరెడ్డి రూ.1.77 కోట్ల మేర మోసంచేశాడని, విచారించితగిన న్యాయం చేయాలని బాపట్లకు చెందిన దొప్పలపూడి విష్ణు మంత్రి నారా లోకేష్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. వైఎస్సార్సీ హయాంలో తనపై అక్రమ కేసులు నమోదు చేయడంతో పాటు చంపుతామని బెదిరి స్తున్నారని ఆవేదన వ్యక్తచేశారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థలో >>2

### ప్రసన్నకుమార్ రెడ్డికి నోటీసులిచ్చి విచారణ జరపండి

**- హైకోర్టు ఆదేశం**

**విజయవాడ,జూలై 16,ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన కేసులో ఎపి హైకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. ఈ కేసులో ఎమ్మెల్యేపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన వైఎస్సార్సీ నేత నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డికి ధర్మాసనం అనుహ్యంగా షాకిచ్చింది. ఆయనపై బిఎన్ఎస్‌లోని 35(3) ప్రకారం నోటీసులు ఇచ్చి విచారించాలని పోలీసులకు ఆదేశాలు ఇచ్చింది. ఆర్నేష్ కుమార్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలి అని స్పష్టం చేసింది. పిటిషనర్ పై పోలీసులు నమోదు చేసిన సెక్షన్లు అన్ని ఏడు ఏళ్ల లోపు శిక్ష పడే సెక్షన్లు అని నల్లపురెడ్డి తరపు న్యాయవాది మనోహర్ రెడ్డి కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఈ సెక్షన్లు కూడా ఆయనకు వర్తించవు అని చెప్పారు. ప్రసన్న కుమార్ రెడ్డి తొలిరోజు ప్రశాంతిరెడ్డిపై అసభ్యకర వ్యాఖ్యలు చేసి మళ్లీ రెండవ రోజు కూడా పునరుద్ఘాటించారు అని ప్రభుత్వ న్యాయ వాది వాదనలు వినిపించారు. ఇరువురి వాదనలువిన్న ధర్మాసనం.. పోలీసులు పెట్టిన సెక్షన్లు అన్ని ఏడేళ్ల లోపు శిక్ష పడేవి కావడంతో ప్రసన్నకుమార్ రెడ్డిను బిఎన్ఎస్ లోని 35(3) ప్రకారం పిలిచి విచారించాలని ఆదేశాలు ఇచ్చింది.

## చంద్రబాబు అరాచకాలకు వడ్డీతో చెల్లిస్తాం

### ఆయనపై ప్రజలకు నమ్మకం పోయింది..

### వైఎస్సార్సీ కార్యకర్తలపై అక్రమ కేసులు: మీడియాతో జగన్

**విజయవాడ,జూలై16,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబుపై ప్రజలకు పూర్తిగా నమ్మకం పోయిం దని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్నారు. ఆయన ఏదీ చేయడని చెప్పి, వైయస్సార్‌సి తలుపు తడుతున్నారన్నారు. ఎందుకంటే, వచ్చేది మన ప్రభుత్వమే అని అందరికీ తెలుసనన్నారు..
దీన్ని చంద్రబాబు తట్టుకోలేక పోతున్నారు. బుధ వారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో జగన్ మాట్లాడుతూ ఎపి ప్రభుత్వంపై విరుచుకు పడ్డారు. కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ, పోర్టులు, ఫిష్ ల్యాండింగ్ సెంటర్ల అమ్మకం, మట్టి మాఫియా, ఇసుక స్కామ్.. దేని గురించి ఎవరూ మాట్లాడొద్దు అంటారు. ఇక్కడ నిర్మాణ వ్యయం పెంచారు ప్రతి అడుగుకు దాదాపు రూ.10 వేలు చెల్లింపు. 10 శాతం మొబిలైజేషన్ అడ్వాన్స్ ఇచ్చి, 8 శాతం కమిషన్ తీసుకుంటున్నారు. ఊరూ పేరు లేని కంపెనీలకు భూములు ఇస్తున్నారు. అయినా ఎవరూ మాట్లాడొద్దు. ప్రశ్నించొద్దు. ఎక్కువ ధరకు పిపిఎ చేసుకున్నా అడగొద్దు. ఆడపిల్లల మీద అత్యాచారాలు పెరిగాయి. అయినా ఎవరూ ప్రశ్నిం



చొద్దు. చంద్రబాబు చేసే పనులకు బదులు వడ్డీతో సహా చెల్లిస్తామన్నారు. ఒకటే చెబుతున్నా. ప్రజలతో ఉంటాం. వారికోసం పోరాడుతాం. కేసులకు భయపడం. చంద్రబాబుకు, ఆయనకు వత్తాసు పలుకుతున్న వారికి ఒకేహెచ్చరిక. ఎవరినీ వదలం. మరో మూడేళ్లుగడిస్తే, మా ప్రభుత్వం వస్తుందన్నారు. 8 మంది డిఎస్పీలను సస్పెండ్ చేశారు. వీరు కాకుండా మరో 80 నుంచి 100 మంది ఇన్స్పెక్టర్లు, వందల మంది కానిస్టే బుళ్లు వీఆర్‌లో ఉన్నారు. చంద్రబాబు >>2

### మునిసిపల్, పట్టణాభివృద్ధి శాఖలకు

## భారీగా డెప్యుటేషన్లు

### సమగ్ర మార్గదర్శకాలు జారీ

**విజయవాడ, జూలై 16,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థలు సమర్థవంతంగా పనిచేసేలా బలోపేతం చేయడానికి, మున్సి పల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఇతర శాఖల నుండి అధికారులను మున్సిపల్ కమిషనర్లు/అదనపు కమిషనర్లుగా డిప్యుటే షన్‌పై నియమించడానికి రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర మార్గదర్శకాలను జారీ చేసిందని మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేష్ కుమార్ తెలిపారు. పట్టణ రంగంలో వేగంగా మారుతున్న సవాళ్లకు ప్రతిస్పందనగా, సమర్థవంతమైన, వృత్తిపరమైన జవాబుదారీ పట్టణ పాలనను ప్రోత్సహించడానికి ప్రభుత్వ విస్తృత ప్రయత్నాలలో ఇది ఒక భాగం అని సురేష్ కుమార్ స్పష్టంచేశారు. పౌరులకు పారిశుధ్యం, నీటిసరఫరా, వ్యర్థాల నిర్వ హణ, వీధి దీపాలు, పట్టణ మౌలిక సదుపాయాలు వంటి అవసరమైన పౌర సేవలను అందించడంలో పట్టణ స్థానిక సంస్థలు ప్రాథమిక పాత్ర పోషిస్తాయి. గత కొన్నేళ్లుగా, పరిపాలనా అవసరాలు, మానవ వనరుల కొరత కారణంగా, ఇతర శాఖల నుండి అధికారులను మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి విభాగానికి డిప్యుటేషన్‌పై పంపడం జరిగింది.
అయితే, ఈవిధంగా డిప్యుటేషన్‌పై వచ్చిన అధికారులలో డొమైన్ నైపుణ్యం లేకపోవడంపై ఆందోళనలు వ్యక్తమయ్యాయి, ఇది పలు మున్సిపాలిటీలలో పాలన నాణ్యతను ప్రభావితం చేసింది. ఇటీవల, ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కమిషనర్స్ అసోసియేషన్ ఈ డిప్యుటేషన్ల వల్ల తలెత్తుతున్న అసమర్థతలను ఎత్తిచూపి, కఠినమైన అర్హత ప్రమాణాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించింది. మున్సిపల్ పరిపాలన. పట్టణాభివృద్ధి >>2

## మైనారిటీల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి

**- రాష్ట్ర మైనారిటీ సంక్షేమ మంత్రి ఫరూక్**

**విజయవాడ,జూలై16,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని మైనారిటీ వర్గాల పురోభివృద్ధికి ప్రణాళికా బద్ధంగా కూటమి ప్రభుత్వం విస్తృత చర్యలు చేపట్టి ముందుకు సాగుతున్నట్లు రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. వెలగపూడి సచివాలయంలోని మూడవ బ్లాక్ లో మైనారిటీ మంత్రిత్వ శాఖ పేషీ కార్యాలయంలో మైనారిటీ శాఖ కార్యదర్శి సిహెచ్ శ్రీధర్, వివిధ విభాగాల ఉన్నతాధికారులతో మంత్రి ఫరూక్ సమీక్ష చేశారు. మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల పురోగతి, వివిధ భవనాల నిర్మాణ పనుల పూర్తికి నిధుల వినియోగం, ప్రధాన మంత్రి విరాసత్ క సంవర్ధన్, ప్రధానమంత్రి జన్ వికాస్ కార్యక్రమం, జాతీయ మైనారిటీల అభివృద్ధి ఆర్థిక సంస్థ పథకాల ద్వారా రాష్ట్రానికి వచ్చే నిధుల వినియోగం, హజ్ 2026 యాత్రకు తీసుకొనే ముందస్తు చర్యల ప్రణాళిక, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, పురోభివృద్ధికి చర్యలు, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి రుణాల పంపిణీ, తదితర అంశాలపై మైనారిటీ సంక్షేమ శాఖ విభాగాలు ఏ విధంగా ముందుకు సాగుతున్నాయన్న విషయాలపై మంత్రి ఫరూక్ సుదీర్ఘంగా సమీక్ష చేశారు. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండి యాకుబ్ భాష, వక్ఫ్ బోర్డు సీఈవో మహమ్మద్ అలీ, క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ మేనేజర్ లు తదితరులు తమ విభాగాల పరిధిలో అమలవుతున్న, తీసుకుంటున్న చర్యలను మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ హజ్ యాత్రకు రాష్ట్రం నుండి వెళ్లిన 1618 మంది యాత్రికులకు కూటమి ప్రభుత్వం నేతృత్వంలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.



బుధవారం న్యూఢిల్లీలో జరిగిన సమావేశంలో తెలంగాణ సిఎం రేవంత్‌ను సత్కరిస్తున్న సిఎం చంద్రబాబు. చిత్రంలో కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్, తెలంగాణ మంత్రి ఉత్తమ్, ఎపి మంత్రి నిమ్మల

# నిపుణుల కమిటీ

>> ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ప్రారంభించిన ప్రాజెక్టులకు సహకరించేలా కృష్ణా ట్రిబ్యునల్‌లో మద్దతుగా వాదించేలా ఏపీని ఒప్పించాలి, కృష్ణానది జలాలను వేరే బేసిన్‌కు తరలించకుండా కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు చర్యలు తీసుకునేలా ఆదేశించాలి, కృష్ణా జలాలను అక్రమంగా తరలింపును అడ్డుకునేందుకు టెలిమెట్రీలను ఏర్పాటు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒప్పుకోవాలి, తుంగభద్ర బోర్డు నీటి తరలింపుపై చర్చించాలి, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పథకంపై ఎన్జీటీ ఉత్తర్వులను అమలు చేసే విధంగా కేంద్ర జలశక్తి శాఖ చర్యలు తీసుకోవాలి, ఈ మేరకు పునరుద్ధరణ జరపాలి. ఈ పథకంపై చట్టపరంగానే ముందుకు వెళ్లాలి, శ్రీశైలం డ్యామ్ భద్రతకు తగిన చర్యలు తీసుకోవాలి, అక్రమంగా శ్రీశైలం నుంచి నీటి తరలింపు ద్వారా విద్యుత్ ఉత్పత్తికి తీవ్ర విఘాతం కలుగుతుంది దీనిని అడ్డుకోవాలి,

పోలవరం ప్రాజెక్టు తరహాలోనే ఇచ్చంపల్లి ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలి, ఇచ్చంపల్లి నుంచి కావేరికి గోదావరి జలాల తరలింపునకు తాము సిద్ధం అందులో 200 టీఎంసీల నీటిని వాడుకునేందుకు అనుమతులు ఇవ్వాలి, సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వాలి, ప్రాణహితచేవెళ్ల సుజల స్రవంతి ప్రాజెక్టుకు ఎఐబిపి కింద నిధులు మంజూరు చేయాలి, మహారాష్ట్ర ప్రభుత్వంతో కేంద్ర ప్రభుత్వమే చర్చలు జరిపి తుమ్మిడి హట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణానికి సహకరించాలి. ఈ సమావేశంలో బనకచర్ల ఎజెండాగా చేర్చడంపై తెలంగాణ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఇప్పటికే కేంద్రానికి లేఖ రాసిన సంగతి తెలిసిందే. గోదావరి బనకచర్ల లింకు ప్రాజెక్టుపై చర్చను వాయిదా వేయాలని ఆ లేఖలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించింది. రాష్ట్రంలో కరువు ప్రాంతాలకు నీటిని తరలించేందుకు కీలకమైన పోలవరం బనకచర్ల లింకు ప్రాజెక్టును పూర్తి చేసేందుకు ఇప్పటికే ప్రణాళికలను ఎపి ప్రభుత్వం సిద్ధం చేసింది.

పోలవరం నుంచి కర్నూలు జిల్లా బనకచర్ల రెగ్యులేటర్ వరకు 200 టీఎంసీల వరద నీటిని తరలించేలా ఈ లింకు ప్రాజెక్టును ఏపి ప్రభుత్వం ప్రతిపాదించింది


**గోదావరి -బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టు వలన నష్టం లేదు**

ఎపి, టిజి సిఎంల సమావేశంలో ఏకైక అజెండా అంశంపై ఎపి ప్రభుత్వం సమగ్ర వివరణ ఇచ్చింది. గోదావరి -బనకచర్ల ప్రాజెక్టు అనుసంధానం ప్రయోజనాలను, ఇతరరాశాల నివేదిక రూపంలో సమర్పించింది. సముద్రంలో వృధాగా కలిసే జలాలనే వినియోగిస్తామని వివరించింది. ఈ సందర్భంగా గోదావరి వరదల్లో సరాసరి ప్రవాహాల గణాంకాలను సవివరంగా తెలిపింది. ఏటా 3వేల టీఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయని తెలిపింది. బనకచర్ల ద్వారా గరిష్టంగా 200 టీఎంసీలే తరలిస్తామని వివరించింది. ఈ ప్రాజెక్టు వల్ల ఎగువ రాష్ట్రాలకు ఎలాంటి నష్టం ఉండదని తెలిపింది. 11 యేళ్లుగా తెలంగాణలో కట్టిన ఏ ప్రాజెక్టుకు అభ్యంతరం చెప్పలేదని పేర్కొంది. దిగువ రాష్ట్రంగా తమ చర్యలను తెలంగాణ, కేంద్ర ప్రభుత్వం అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేసింది.

ఈ సమావేశంలో సిఎం చంద్రబాబు బనక చర్ల వలన ఎపి రాయలసీమ ప్రయోజనం జరుగుతుందన్నారు. ఎపి ఏ ఒక్కరి సొగు, మంచినీటి ప్రయోజనాలకు ఇబ్బంది కలిగించదని స్పష్టం చేసారు. దీని వలన ఉభయ తెలుగు రాష్ట్రాలకు ప్రయోజనం ఉంటుందన్నారు. సముద్రంలోకి వృధాగా పోయే గోదావరి నీటిని మాత్రమే వినియోగిస్తామని వివరించారు. అందుకు సంబంధించిన సమగ్ర వివరాలను సైతం కేంద్ర మంత్రి సిఆర్ పాటిల్‌కు ఆయన అందజేశారు. ఏ ఒక్క రాష్ట్రానికి ఇబ్బంది కలిగించకుండా.. సముద్రంలోకి వెళ్లే గోదావరి మిగులు జలాలను మాత్రమే వినియోగించుకోవడమే తమ ప్రధాన లక్ష్యమని ఈ సమావేశంలో సిఎం చంద్రబాబు పదేపదే స్పష్టం చేసారు. ఇక తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన ఎజెండాలోని 13 అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఆ ప్రాజెక్ట్‌ల విషయంలో సిఎం చంద్రబాబు ఎటువంటి అభ్యంతరం తెలపలేదని తెలుస్తుంది. తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి బనకచర్లపై తమకు అభ్యంతరాలు ఉన్నాయని వీటిపై విస్తృతమైన చర్చ జరగాలని ఉదని స్పష్టం చేసారు. ఉభయ రాష్ట్రాల పరిధిలో జలవనరుల వినియోగానికి స్పష్టమైన అవగాహన కలిగించే దిశలో కేంద్రం చర్యలు తీసుకోవాలని కోరారు. నదులు, బనకచర్లపై నిపుణులతో కమిటీ ఏర్పాటు చేయాలని కేంద్రజలశక్తి మంత్రిత్వ శాఖ ప్రతిపాదనకు ఈ సమావేశంలో ఇరు రాష్ట్రాలు అంగీకరించాయి. అమరావతిలో కృష్ణా రివర్ బోర్డు, హైదరాబాద్‌లో గోదావరి బోర్డు ఏర్పాటుకు నిర్ణయించినట్లు వెల్లడించారు. నదులు, బనకచర్లపై కమిటీ ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. రిజర్వాయర్ల నుంచి కాలువల్లోకి వెళ్లే చోట్ల టెలిమెట్రీల ఏర్పాటుకు సమావేశంలో ఎపి, టిజిలు అంగీకరించాయి. ఇక ఈ సమావేశంలో కేంద్ర జలశక్తి మంత్రి పాటిల్ ను ఎపి, టిజి ముఖ్యమంత్రులు సముచిత రీతిన సత్కరించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పరస్పరం పాటిల్ సమక్షంలో ఒకరినొకరు సత్కరించుకున్నారు. సమావేశంలో తెలంగాణ పలు అంశాలపై వాడిగా మాట్లాడిన చంద్రబాబు తెలంగాణ ప్రాజెక్టుల్లో గోదావరి -బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణానికి తెలంగాణ సహకరించాలని, కేంద్రం ఇబ్బందులు పెట్టకుండా అనుమతినివ్వాలనివ కోరింది. శ్రీశైలంకు కాల్వ ద్వారా నీటి తరలింపు, విద్యుత్ ఉత్పత్తి రాయలసీమ ఇరిగేషన్ తదితరాంశాలపై తెలంగాణ లేవనెత్తిన అంశాలపై ఆంధ్రప్రదేశ్ అభ్యంతరం వ్యక్తం చేసింది.

**తెలుగు రాష్ట్రాల నడుమ సుహృద్భావ వాతావరణంలో చర్చలు: మంత్రి నిమ్మల**

తెలుగు రాష్ట్రాల మధ్య జల అంశాలపై సుహృద్భావ వాతావరణంలో చర్చలు జరిగినట్లు ఆంధ్రప్రదేశ్ జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. ఇరు రాష్ట్రాలు ఇచ్చి పుచ్చుకునే ధోరణితో చర్చలు జరిగాయని తెలిపారు. ఎపి ఆయా అంశాలపై తగిన వివరణ ఇచ్చిందని వివరించారు. శ్రీశైలం ప్రాజెక్టును కాపాడుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. జల వివాదాలపై నిపుణులతో కమిటీ ఏర్పాటు చేస్తామని కేంద్రం జలశక్తి శాఖ మంత్రి సిఆర్ పాటిల్ స్పష్టం చేశారని ఈ కమిటీని సోమవారం లోపు ఏర్పాటు చేస్తామన్నారన్నారు. ఈ కమిటీలో కేంద్ర, రాష్ట్రాల నిపుణులు ఉంటారని చెప్పారన్నారు.



బుధవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి మన్సుఖ్ మాండవీయకు జ్ఞాపికను అందిస్తున్న సిఎం చంద్రబాబు

# అమరావతిలో బ్యాడ్మింటన్ శిక్షణ కేంద్రానికి సాయం చేయండి

## తిరుపతిలో స్పోర్ట్స్ అథారిటీ శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలి

## కేంద్రమంత్రి మన్సుఖ్ మాండవీయను కోరిన సిఎం చంద్రబాబు

**విజయవాడ జూలై 16,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో బ్యాడ్మింటన్ శిక్షణా కేంద్రం ఏర్పాటుకు సహకారం అందించాలని కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో రెండో రోజు పర్యటిస్తున్న సిఎం కేంద్ర యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయతో భేటీ అయ్యారు. రాష్ట్రంలో క్రీడాభివృద్ధి కోసం చేపట్టాల్సిన ప్రాజెక్టులు, మౌలిక సదుపాయాల కల్పనపై కేంద్ర మంత్రితో సీఎం చర్చించారు. అమరావతిలో జాతీయ జల క్రీడల శిక్షణా హబ్ ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కృష్ణానది తీరంలో వాటర్ స్పోర్ట్స్ శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు విస్తృత అవకాశాలున్నాయని భేటీలో సిఎం వివరించారు. క్రీడలకు సంబంధించి వివిధ మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి ప్రాజెక్టులపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం వివిధ ప్రతిపాదనల్ని మంత్రిత్వశాఖకు పంపినట్టు సిఎం కేంద్రమంత్రికి తెలిపారు. నాగార్జునా యూనివర్సిటీ, కాకినాడలో నేషనల్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు ప్రతిపాదించినట్టు వెల్లడించారు. తిరుపతి, రాజమహేంద్రవరం, కాకినాడ, నరసరావుపేటలలో ఖేలో ఇండియా కింద మౌలిక సదుపాయాల కల్పన ప్రాజెక్టులను పూర్తి చేయాలని పేర్కొన్నారు. విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియం అభివృద్ధికి రూ. 27 కోట్లు, గుంటూరు బీఆర్ స్టేడియంలో మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటుకు రూ.170 కోట్లు, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధికి రూ.341 కోట్లు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. జిల్లాల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించేందుకు అదనంగా ఖేలో ఇండియా కేంద్రాలు మంజూరు చేయాలని అన్నారు. రాయలసీమలోని తిరుపతిలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా శిక్షణ కేంద్రం ఏర్పాటును పరిశీలించాలని ముఖ్యమంత్రి కోరారు. 2024-29 స్పోర్ట్స్ పాలసీలో భాగంగా ఏపీలో స్పోర్ట్స్ ఎకో సిస్టం అభివృద్ధికి చర్యలు చేపట్టినట్టు సీఎం వెల్లడించారు. ఖేలో ఇండియా మార్షల్ ఆర్ట్స్ గేమ్స్ 2025ను ఏపీలో నిర్వహించేందుకు అవకాశం ఇవ్వడంపై కేంద్ర మంత్రి మాండవీయకు ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలియచేశారు. విజయవాడ, విశాఖ తదితర నగరాల్లో అత్యుత్తమ క్రీడా వేదికలపై వీటిని నిర్వహిస్తామని సిఎం స్పష్టం చేశారు. ఖేలో ఇండియా మార్షల్ ఆర్ట్స్ గేమ్స్ నిర్వహణకు రూ.25 కోట్లు విడుదల చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీకి చెందిన కేంద్రమంత్రులు కింజరపు రామ్మోహనాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, టిడిపి పార్లమెంటరీ పార్టీ నాయకుడు లావు శ్రీకృష్ణదేవరాయలు పాల్గొన్నారు.

# భారీగా డెప్యుటేషన్లు

>> శాఖ మంత్రి పి. నారాయణ ఆదేశాల మేరకు, కమిషనర్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ పట్టణ పాలన యొక్క సంక్లిష్టత స్థాయిలో సమర్థవంతమైన నాయకత్వం యొక్క ఆవశ్యకతను నొక్కిచెబుతూ ఒక వివరణాత్మక ప్రతిపాదనను సమర్పించారు. కొత్త మార్గదర్శకాలలోని ముఖ్య అంశాలను గమనిస్తే కొత్త ఉత్తర్వు ప్రకారం, సరైన అర్హతలు, అనుభవం మరియు సామర్థం ఉన్న అధికారులను మాత్రమే పరిగణనలోకి తీసుకునేలా డిప్యుటేషన్లను నియంత్రించడానికి మరియు క్రమబద్ధీకరించడానికి ప్రభుత్వం ప్రామాణిక యంత్రాంగాన్ని ప్రవేశపెట్టింది.

అర్హత ఉన్న విభాగాలకు పోస్టులుకు పట్టణ పాలన సమస్యలపై ప్రాథమిక పరిజ్ఞానం ఉన్న మరియు సంబంధిత మున్సిపల్ సంస్థ గ్రేడ్‌కు అనుగుణంగా జీతభత్యాలు పొందే అధికారులు మాత్రమే అర్హులు. డిప్యుటేషన్‌కు అర్హత ఉన్న విభాగాలు. స్థానాలు గమనిస్తే పంచాయతీ రాజ్ శాఖ: ఎంపీడీవో. ఎంఎల్‌డీవో, డిప్యూటీ సీఈవో, జిల్లా పరిషత్‌ల సిఇఒ (వివిధ గ్రేడ్‌ల మున్సిపాలిటీల కోసం). రెవెన్యూ శాఖ: తహసీల్దార్లు డిప్యూటీ కలెక్టర్లు. స్టేట్ ఆడిట్ శాఖ: అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్లు మరియు జిల్లా ఆడిట్ ఆఫీసర్లు.

సచివాలయ శాఖ: సెక్షన్ ఆఫీసర్లు మరియు అసిస్టెంట్ సెక్రటరీలు. మున్సిపల్ కమిషనర్ / అదనపు కమిషనర్ (గ్రేడ్ III నుండి సెలక్షన్ గ్రేడ్) పోస్టుకు అనుగుణంగా జీతభత్యాలు ఉన్న అధికారులను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటారు. అది కూడా కేవలం పరిపాలనా అవసరాల సమయంలో మరియు శాఖలో అర్హతగల అభ్యర్థులు అందుబాటులో లేనప్పుడు మాత్రమే డిప్యుటేషన్ అనుమతించబడుతుంది.

పాలనా ప్రమాణాలను పెంపొందించడానికి, డిప్యుటేషన్ ప్రక్రియకు ఈ క్రింది ముందస్తు అర్హతలు తప్పనిసరి ప్రస్తుత శాఖలో కనీసం ఐదు సంవత్సరాల సేవ మరియు ప్రొబేషన్ పూర్తి చేసి ఉండాలి గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి బ్యాచిలర్ డిగ్రీని కలిగి ఉండాలి. తిశిశిలీది నిర్వహించిన అకౌంట్స్ టెస్ట్ ఫర్ లోకల్ బాడీస్ పార్ట్I, II విజయవంతంగా పూర్తి చేసి ఉండాలి. విజిలెన్స్ అధికారుల నుండి క్లియరెన్స్ మరియు ప్రస్తుత శాఖ నుండి సమ్మతి పొందాలి.

**తప్పనిసరి శిక్షణ కార్యక్రమం:** ఇది ఒక వినూత్న కార్యక్రమం. డిప్యుటేషన్ ప్రాతిపదికన పోస్టింగ్ ఇచ్చిన తర్వాత విధుల్లో చేరడానికి ముందు అన్ని అధికారుల కోసం 30 రోజుల నిర్మాణాత్మక శిక్షణ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ శిక్షణలో భాగంగా, కింది సంస్థలు/విభాగాలలో అవగాహన కార్యక్రమాలు ఉంటాయి: కమిషనర్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, కార్యాలయం డైరెక్టరేట్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్. ఇంజనీర్‌ఇన్‌చీఫ్ (పబ్లిక్ హెల్త్). ఆంధ్రప్రదేశ్ టౌన్‌షిప్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ 2 రోజులు.

ఆంధ్రప్రదేశ్ గ్రీన్ బిల్డింగ్ కార్పొరేషన్ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ .మిషన్ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ పావర్టీ ఇన్ మున్సిపల్ ఏరియాస్ పట్టణ స్థానిక సంస్థలలో ఆచరణాత్మక శిక్షణ ఉంటుంది. ఈ శిక్షణ డిప్యుటేషన్‌పై వచ్చిన అధికారులకు పట్టణ పాలన, ప్రణాళిక, నిధుల సేకరణ, సేవల పంపిణీ మరియు నియంత్రణ ఫ్రేమ్‌వర్క్‌లపై సమగ్ర అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సర్వీస్‌లోని అధికారుల వృత్తి ప్రయోజనాలను పరిరక్షించడానికి, మున్సిపల్ కమిషనర్ పోస్టులకు డిప్యుటేషన్ ఆధారిత నియామకాలపై ప్రభుత్వం పరిమితినివిధించింది. డిప్యుటేషన్లు కచ్చితంగా తాత్కాలికంగా మరియు రద్దు చేయదగినవిగా ఉంటాయి.

అర్హతగల డిపార్ట్‌మెంటల్ అభ్యర్థులు పదోన్నతి, బదిలీ లేదా ప్రత్యక్ష నియామకం ద్వారా అందుబాటులోకి రాగానే, డిప్యుటేషన్‌పై ఉన్న అధికారులను వారి మూల శాఖకు తిరిగి పంపుతారు. డిప్యుటేషన్‌పై భర్తీ చేయబడిన ఖాళీలను భవిష్యత్తు నియామక ప్రణాళికలో పరిగణనలోకి తీసుకుంటారు, తద్వారా డిపార్ట్‌మెంటల్ పదోన్నతులు మరియు నియామకాలకు ఆటంకం కలగకుండా చూస్తారు.

సంస్కరణ ఆంధ్రప్రదేశ్‌లో పట్టణ పాలనను నిర్వహించే విధానంలో ఒక నమూనా మార్పును సూచిస్తుంది. అర్హత మరియు శిక్షణ పొందిన అధికారులను మాత్రమే మున్సిపల్ నాయకత్వ పదవులలో నియమించడం ద్వారా, ప్రభుత్వం అన్ని గ్రేడ్‌ల మున్సిపాలిటీలు, నగర పంచాయతీల నుండి సెలక్షన్ గ్రేడ్ మున్సిపాలిటీల వరకు - జవాబుదారీతనం, ప్రతిస్పందన మరియు సేవా నైపుణ్యాన్నిప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుందని సురేష్ కుమార్ పేర్కొన్నారు.

వృత్తిపరంగా నిర్వహించబడే పట్టణ స్థానిక సంస్థల ద్వారా మెరుగైన పౌర సేవలను అందించడానికి మా నిబద్ధతను ఈ సంస్కరణ తెలియజేస్తుంది. ఈ మార్గదర్శకాలు డిప్యుటేషన్ ప్రక్రియకు ఎక్కువపారదర్శకత, సామర్థం మరియు జవాబుదారీతనాన్నితీసుకువస్తాయి" అని మున్సిపల్ పరిపాలనపట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ అన్నారు. ఈ మార్గదర్శకాలను తక్షణమే అమలు చేయాలని భవిష్యత్ డిప్యుటేషన్లన్నీ కొత్త నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలని కమిషనర్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేష్ కుమార్ తెలిపారు.

# వేణు, నవీన్‌పై సస్పెన్షన్ వేటు

>> అదేవిధంగా ఆమె భర్త పార్టీ బి బ్లాక్ కన్వీనర్ సిఎన్వి నాగరాజు పై వేటు పడింది. వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్న దీపికా వేణురెడ్డికి వ్యతిరేకంగా పనిచేస్తున్నారన్న ఆరోపణలపై ఈ చర్య తీసుకుంది. దీపికా వేణు రెడ్డి పై కొందరు నాయకులు కొంతకాలంగా అంతర్గతంగా వ్యూహం పన్నుతూ అసంతృప్తులను కూడగట్టే ప్రయత్నాలు చేస్తున్నట్టు అధిష్టానానికి ఫిర్యాదులు అందాయి. ఆగ్రోస్ మాజీ చైర్మన్ నవీన్ ఒకవైపు, మరోవైపు మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్ రెడ్డి వేడుకలను వేరుగా నిర్వహించారు. అదే రోజు దీపిక వేణురెడ్డి కార్యాలయంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న పార్లమెంట్ పార్టీ పరిశీలకులు రమేష్ రెడ్డి కూడా దీనిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ నియామవళిని ఉల్లంఘిస్తూ క్రమశిక్షణ ఉల్లంఘించే వారిపై పార్టీ చర్యలు తీసుకుంటుందని ఆ రోజే ఆయన వార్నింగ్ ఇచ్చారు.

## సమస్యలు పరిష్కరిస్తా..

>> గత 19 ఏళ్లుగా ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న 2,400 మందికి హెచ్‌ఆర్ పాలసీ లేదా మినిమమ్ టైమ్ స్కేలు ద్వారా ఉద్యోగ భద్రత కల్పించాలని ఎపిస్టేట్ హౌసింగ్ కార్పోరేషన్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. కృష్ణా జిల్లా బాపులపాడు మండలం మల్లవల్లిలో ఎపిఐఐసి ఇండస్ట్రియల్ కారిడార్‌కోసం2016లో ప్రభుత్వం భూములు సేకరించిందని, అయితే కొంతమంది రైతులకు ఇప్పటికీ నష్టపరిహారం అందలేదని గ్రామానికి చెందిన డి.వెంకట్రావు మంత్రి నారా లోకేష్‌ను కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. తమ నాలుగేళ్ల కుమారుడి గుండె శస్త్రచికిత్సకు సిఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య సాయం అందించాలని కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గం పెదపులిపాక గ్రామానికి చెందిన తిరుమాని విమల్ రాజు మంత్రి నారా లోకేష్‌ను కలిసి విన్నవించారు. రోజు కూలీగా జీవనం సాగించే తమ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమేనని, ప్రభుత్వం తరపున సాయం అందించాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

## వారం - వర్జ్యం

**17-07-2025, గురువారం**
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆషాఢ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, కృష్ణ పక్షం
సప్తమి రా. 7.07
రేవతి రా. 3.38
వర్జ్యం : రా.10.27-11.57
దు.ఉ.10.04-10.56, 2) మ.3.16-4.08
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** ఆర్థిక వ్యవహారాలు ప్రోత్సాహ కరంగా వుంటాయి. చర్చ గోష్ఠులలో చురుకుగా పాల్గొంటారు.

**వృషభం:** భాగస్వామ్య వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు. షేర్లు భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

**మిథునం:** సంఘంలో గౌరవం పొందుతారు. కళలు, రాజకీయ, సాంకేతిక రంగాలలోని వారు సన్మాన యోగాలు పొందుతారు.

**కర్కాటకం:** బంధువుల నుండి విలువైన సమాచారం అందుకొంటారు. సోదరుల నుండి ఆస్తిలాభాలు పొందుతారు.

**సింహం:** వాహనాలు, ఆరోగ్య విషయాలలో కాస్త మెలకువ అవసరం. మిత్రులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకొంటారు.

**కన్య :** దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరట చెందుతారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**తుల :** కోర్టుకేసుల నుండి బయట పడతారు. పోటీపరీక్షలు, ఇంటర్వ్యూలలో అనుకూల ఫలితాలు పొందుతారు.

**వృశ్చికం:** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. కొత్త పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**ధనుస్సు:** పనులు అప్రయత్నంగా పూర్తి కాగలవు. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

**మకరం:** అందరిని ఆకట్టుకుని, ముఖ్యమైన వ్యవహారాలు పూర్తి చేస్తారు. సంఘంలో ప్రత్యేక గౌరవం పొందుతారు.

**కుంభం:** కొత్త ప్రయత్నాలు ఫలిస్తాయి. సంతానం నుండి ధనలాభం పొందుతారు.

**మీనం :** సోదరులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# పెట్టుబడులు ఆకర్షించాం..

>> కలో టాస్క్‌ఫోర్సు పలు సూచనలను చేసింది. ఈ సందర్భంగా టాస్క్‌ఫోర్సు నివేదిక స్వర్ణాంధ్ర ప్రదేశ్-2047 చంద్రబాబు టాటా సంస్థల చైర్మన్ చంద్రశేఖరన్ తదితరులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ ఇప్పటి రోజుల్లో సాంకేతిక అనేది గేమ్ చేంజర్ అన్నారు. ఈ సాంకేతిక యుగంలో ప్రభుత్వాల వద్ద ప్రజల డేటా ఉంటుంది. రాష్ట్రంలో ఆగస్టు15 నుంచి వాట్సాప్‌లో మరిన్ని పౌరసేవలు అందుబాటులోకి వస్తాయి. కుప్పం నుంచి డిజిటల్ హెల్త్ కార్డుల కార్యక్రమం చేపడతామన్నారు. ఏపీలో చాలా అవకాశాలు ఉన్నాయి. విజయవాడ, విశాఖ, తిరుపతి వ్యాపారానికి అనుకూల నగరాలు అన్నారు. విశాఖకు గూగుల్ రాబోతుంది, రాష్ట్రంలో పేదరిక నిర్మూలన కోసం పీ-పాలసీ తీసుకొచ్చాం అని చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు చాలా అవకాశాలు ఉన్నాయని ఫిక్కి జాతీయ కార్యవర్గ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. రాష్ట్ర సమగ్రాభివృద్ధి దిశగా ప్రభుత్వం ప్రణాళికా బద్ధంగా పని చేస్తోంది. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలకు పెట్టుబడులు వచ్చేలా పాలసీలు తెస్తున్నాం. వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమలు నెలకొల్పే కంపెనీలకు ఎక్కువ ప్రోత్సాహకాలు ఇస్తాం. ఉత్తరాంధ్ర, రాయలసీమల్లో పెట్టుబడులు పెట్టండి. రాయలసీమ ప్రాంతం గ్రీన్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్, డిఫెన్స్, హైటెక్ ఇండస్ట్రీస్, ఏరో స్పేస్ రంగాలకు అనువుగా ఉంటుంది. ఉత్తరాంధ్ర జిల్లాలకు గూగుల్ వంటి సంస్థలు రానున్నాయి. అలాగే విశాఖ కేంద్రంగా సీ కేబుల్ వేయనున్నారు. సింగపూర్‌విశాఖకు సీకేబుల్ వేస్తున్నారు. ఇక ఈ ప్రాంతంలో కెమికల్, ఫార్మా, టూరిజం, స్టీల్‌కంపెనీలు పెట్టుబడులు పెట్టడానికి అనువుగా ఉంటుంది. గోదావరి జిల్లాల్లో ఆక్వా, ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీలకు అవకాశం ఉంటుంది. అమరావతి, ఆ చుట్టు పక్కల ప్రాంతాల్లో ఎఐ, క్వాంటం వ్యాలీ.. ఇన్నోవేషన్స్ వంటి అంశాలపై ఫోకస్ పెడుతున్నాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మీకు అనువైన ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టండి. రాష్ట్రాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేయండి.. మీరు అభివృద్ధి చెందండి. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడం ద్వారా ప్రభుత్వానికి సంపద సృష్టి మీద్వారా జరుగుతుంది. ఆసంపదను పేదలకు సంక్షేమ రూపంలోఅందిస్తాం. ప్రభుత్వాధినేతగా పేదరికంలేని సమాజాన్ని భావితరాలకు అందించడం నాముందున్న ఏకైక లక్ష్యం"అని చంద్రబాబు అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సీఎంగా ఉన్నప్పుడు టెక్నాలజీని అందిపుచ్చుకుని ఐటీని ప్రమోట్ చేశానని.. ఇప్పుడు క్వాంటం కంప్యూటింగ్, ఎఐ వంటి రంగాలపై ఫోకస్ పెట్టానని సీఎం చంద్రబాబు వివరించారు. గతంలో ఐటీ కేంద్రంగా అభివృద్ధి ఆలోచనలు చేసేవాళ్లం.. ఇప్పుడు క్వాంటం వ్యాలీ మీద ఫోకస్ పెడుతున్నాం. టెక్నాలజీ ద్వారా సామాన్యునికి కూడా సేవలు అందించడంతోపాటు ఆర్థికాభివృద్ధి సాధించవచ్చు. టెక్నాలజీతో నేరాలను కట్టడి చేయవచ్చు. మన ఆరోగ్యం ఎలా ఉందో కూడా ఎప్పటికప్పుడు తెలుసుకోవడానికి టెక్నాలజీని ఉపయోగించుకోవచ్చు. ప్రజారోగ్యం విషయంలో బిల్ గేట్స్ ఫౌండేషనుతో కలిసి పనిచేస్తున్నాం. ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించేందుకు టెక్నాలజీని ఎలా వినియోగించుకోవాలనే అంశంపై కసరత్తు చేస్తున్నాం. ఈ విషయంలో ఏపీని మోడల్ రాష్ట్రంగా తీర్చిదిద్దేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. డేటా లింక్ చేస్తున్నాం. దాదాపు 50 అంశాలకు సంబంధించిన విషయాల్లో డేటాను పూర్తి స్థాయిలో అందుబాటులోకి ఉంచుకునేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. ఆ మేరకు రియల్ టైంలో సేవలు.. నిర్ణయాలు తీసుకునేందుకు ఉపయోగకరంగా ఉంటుంది టెక్నాలజీని వినియోగించుకుని ఏడాది కాలంలో ఆన్ లైన్ సేవలు అందిస్తున్నాం. అపోహ ఒకప్పుడు ఉండేది. గతంలో పారిశ్రామిక సదస్సుల్లో కూడా ప్రభుత్వం వైపు నుంచి ఎవ్వరూ పాల్గొనే వారు కాదు. దావోస్ పెట్టుబడుల సదస్సుకు హాజరైన తొలి ముఖ్యమంత్రిని నేనే. గతంలో ఎవ్వరూ విజన్ డాక్యుమెంట్లు రూపొందించేవారు కాదు. నేను 2020 విజన్ డాక్యుమెంట్ రూపొందించాను. విజన్ 2020 నిజమైంది. ఇప్పుడు రూపొందించిన 2047 విజన్ కూడా కచ్చితంగా సక్సెస్ అయి తీరుతుంది. నేను నిర్మించిన సైబరాబాద్ సిటీని బిల్ క్లింటన్ ప్రారంభించారు. ఇప్పుడు అమరావతి నగరాన్ని నిర్మిస్తున్నాం. ఇది భవిష్యత్ నగరం. అమరావతి గ్రీన్ ఫీల్డ్ సిటీ. ప్రధాని నరేంద్ర మోదీ చొరవతో దేశం ఆర్థికంగా పరుగులు పెడుతోందన్నారు.

# 'సాస్కి' కింద ఎపికి అదనంగా 10 వేల కోట్లు ఇవ్వండి

## రాష్ట్ర ఆర్థికపురోభివృద్ధికి సహకరించండి

## కేంద్ర ఆర్థిక మంత్రిని కోరిన సిఎం చంద్రబాబు



బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూలై 16,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి ఆర్థికంగా పురో భివృద్ధి సాధించేందుకు సహకరించాలని సిఎం చంద్రబాబు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కలిసి వినతి పత్రం సమర్పిం చారు. సాస్కి కింద ఆంధ్రప్రదేశ్‌కు అదనంగా రూ. 10,000 కోట్లు కేటాయించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరారు. బుధవారం రెండోరోజు ఢిల్లీపర్యటనలో భాగంగా నిర్మలా సీతారామన్‌తో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. వివిధ ప్రాజెక్టులకు సంబంధించి ఆంధ్రప్రదేశ్‌కు ఆర్థిక సహాయం కోరుతూ వినతిపత్రం అందించారు. విభజన కారణంగా రాష్ట్రం ఇప్పటికు ఆర్థిక లోటును ఎదుర్కొంటుందని నిర్మలమ్మ దృష్టి చంద్రబాబు తీసుకుని వచ్చారు., 16వ ఆర్థిక సంఘానికి రెవెన్యూ లోటును భర్తీ చేయాలని కోరుతూ ఎపి ప్రభుత్వం ఇచ్చిన వినతిని అంగీకరించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. విభజనకారణంగా రాష్ట్రం ఇప్పటికీ ఆర్థిక వనరుల లోటును ఎదుర్కొంటోందని ముఖ్యమంత్రి వివరించారు. ఇదే సందర్భంలో అమరావతి, పోలవరం నిర్మాణానికి సహకరిస్తుందన్నందుకు సీతారామన్‌కు సిఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఆమెకు ఎపి ప్రభుత్వం తరపున అరకు కాఫీ, గణపతి ప్రతిమను కానుకగా అందజేపారు

అమరావతి నిర్మాణానికి మొత్తం రూ.79,280 కోట్ల నిధులు అవసరం కాగా, ప్రస్తుతం రూ.44,351 కోట్ల విలువైన పనులు ప్రారంభించామని నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి తెలిపారు. వీటికి సంబంధించి ఇప్పటికే రూ.26,000 కోట్ల నిధులు సమీకరించినట్టు వెల్లడించారు. రాజధాని నిర్మాణానికి ఇంకా నిధుల అవసరం ఉందని కేంద్ర ఆర్థిక మంత్రికి వివరించారు. అమరావతికి రెండో విడతగా ఇచ్చే నిధులను గ్రాంటు రూపంలో ఇవ్వాలని కోరారు. రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సహకరిస్తున్న కేంద్రానికి ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు.


# చంద్రబాబు అరాచకాలకు వడ్డీతో చెల్లిస్తాం

>> మాట వినని పోలీసుల పరిస్థితి. రాష్ట్రంలో ఎంతటి దుర్మార్గపు పాలన నడుస్తోందని చెప్పడానికి ఇవన్నీ ఉదాహరణలు. కేవలం తన మోచేతి నీళ్లు తాగే అధికారులను మాత్రమే పెట్టుకుని వారిని అవినీతిలో భాగస్వాములను చేసుకుంటున్నారు.

ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు రాజకీయ పార్టీలకు లేదా? అని అన్నారు. తాడిపత్రిలో ఓ మాజీ ఎమ్మెల్యే (కేతిరెడ్డి పెద్దారెడ్డి) తన సొంత ఇంటికి వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. హైకోర్టు ఆదేశాలున్నా.. పోలీసులు అడ్డుతగులుతున్న పరిస్థితి నెలకొందన్నారు. ఆరు సార్లు ఎమ్మెల్యేగా పని చేసిన నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిపై పచ్చ సైకోలు.. అదీ పోలీసుల సమక్షంలోనే దాడికి ప్రయత్నించారని, బీహార్‌లో ఉన్నామా? ఆటవిక రాజ్యంలో ఉన్నామా? చంద్రబాబు తనను తాను ప్రశ్నించుకోవాలి అని అన్నారు. చంద్రబాబు ఏం మంచి చేశారని జనం వస్తారు? అని ప్రశ్నించారు. పాలకుల తప్పిదం వల్లే మామిడి రైతులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. మామిడి రైతులకు తాను సంఘీభావం తెలపడం తప్పా? అని అడిగారు. చంద్రబాబు భజన పేపర్లు.. టిష్యూ పేపర్లకు కూడా తక్కువేనని ఎద్దేవా చేశారు. బంగారుపాళ్యంలోనూ కేసులు పెట్టి.. అరెస్టులు చేశారని అన్నారు. రాష్ట్రంలో దిగజారిపోయిన పరిస్థితులు ఉన్నాయని ధ్వజమెత్తారు. గుడివాడలో దాడిని రాష్ట్రం మొత్తం చూసిందని, మహిళా జెడ్పీ చైర్‌పర్సన్‌పై దాడి చేశారని, బిసి మహిళ ఉప్పాల హారికపై దాడి దుర్మార్గం అని ధ్వజమెత్తారు. తన సోదరి హారిక మీద టిడిపి సైకోలు దాడి చేశారని ఆరోపించారు. ఆశ్చర్యకరమైన విషయం ఏంటే.. పోలీసుల సమక్షంలో ఇది జరిగింది అని మండిపడ్డారు. రాష్ట్రంలో పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని అన్నారు. ఒక బిసి మహిళకు ఆత్మగౌరవం లేదా ?.. ఇంతమంది సైకోలుగా, శాడిస్టులుగా ప్రవర్తిస్తారా ? అని ప్రశ్నించారు. హారికను అనకూడని మాటలు అన్నారనీ, మళ్లీ మహానటి అంటూ ఆమెనే ఎద్దేవా చేస్తున్నారనీ నిప్పులు చెరిగారు. దానవీరశూరకర్ణ కంటే గొప్పగా నటించేంది చంద్రబాబేనన్నారు. స్పష్టంగా ఆధారాలు ఉంటే ఎంత మంది మీద కేసు పెట్టారు? అని అడిగారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు రాజకీయ పార్టీలకు లేదా? అని అడిగారు." చంద్రబాబు ఈ విషయమై అడుగుతున్నా.. ప్రజాస్వామ్యంలో ఉన్నామా?.. ఇంకా ఎక్కడైనా ఉన్నామా?" అని జగన్ ప్రశ్నలు సంధించారు.

# వరుణుడి ఛత్రంలో

## పుష్పపల్లకిలో పరమాత్ముడు



**తిరుమల,జూలై 16 ప్రభాతవార్తప్రతినిధి:** ఆణివార ఆస్థానంరోజు బుధవారం సాయంత్రం వరుణదేవుడు పలకరింపుతో భారీ వర్షంలో పరమాత్ముడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులు పుష్పపల్లని అధిరోహించి భక్తులకు అభయమిచ్చాడు. ఆద్యంతం పుష్పపల్లకిసేవ మొదలైనప్పటినుండి ముగిసేవరకు వర్షం కురవడం విశేషం. సాక్షాత్తు భగవంతుడు వేసవితాపం నుండి సేదదీరినట్లు వర్షం కురవడం భక్తులను పులకింపజేసింది. ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామికి పూలంటే మహాప్రీతి. అందుకే ప్రతి గురువారం మధ్యాహ్నం మూలవిరాట్టుకు పూలంగిసేవ వైభవంగా నిర్వహిస్తారు. ఇప్పుడు దేవదేవుడు శ్రీవేంకటేశ్వరునికి ఆణివార ఆస్థానం రోజు సాయంత్రం పుష్పప్రియుడు మలయప్పస్వామి శ్రీదేవిభూదేవులతో కలసి పుష్పపల్లకిపై ఊరేగాడు. తిరుమలగిరుల్లో పుష్పాలు అన్నీ శ్రీవారిపసేవకే. అందుకే ఇక్కడ ఆలయంలోనికి వెళ్ళేసమయంలో మహిళా భక్తులు ఎవరూ పుష్పాలు ధరించరు. సువాసనలు వెదజల్లే పుష్పపల్లకిని వాహనంగా చేసుకుని భగవంతుడు ఆపదమొక్కులవాడుభక్తులను ముగ్ధమనోహరుల్ని చేశాడు. వాహనమండపం వద్ద నుండి సాయంత్రం 6గంటలకు జోరువానలోనే మొదలైన పుష్పపల్లకి ఆలయ నాలుగు మాడవీధుల్లో ఊరేగింది. దాతలు ఇచ్చిన సహకారంతో తమిళనాడుచెన్నై,బెంగుళూరు ప్రాంతాలనుండి పంపిన పలురకాల సువాసనల పుష్పాలతో పుష్పపల్లకిని అందంగా తయారుచేశారు. ఈ వాహనసేవలో పెద్దజియ్యంగారు,చిన్నజియ్యంగారు. ,టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు దంపతులు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యాచౌదరి దంపతులు, బోర్డు సభ్యులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం,ఆలయ పేష్కార్ రామకృష్ణ, విఎస్ఒలు ఎన్టీవిరామ్‌కుమార్, సురేంద్ర,ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు. పుష్పపల్లకిని సకల దేవతాస్వరూపాలతో రూపొందించారు.



# డిజిటల్ స్క్రీన్ల ద్వారా శ్రీవాణి టిక్కెట్ల సమాచారం

- సౌకర్యవంతంగా క్యూలైన్లు ఏర్పాటు
- టిటిడి ఇఒ,అదనపు ఇఒ

**తిరుమల, జూలై 16ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో ఆఫ్‌లైన్‌లోరోజువారీగా జారీచేసే శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ దర్శనాల టిక్కెట్ల సమాచారాన్ని డిజిటల్ స్క్రీన్ల ద్వారా తెలిసేలా చర్యలు తీసుకోవాలని టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యాచౌదరి ఆదేశించారు.శ్రీవాణి టిక్కెట్లు జారీచేసే నూతన కేంద్రంలో భక్తులకు సౌకర్యవంతంగా ఉండేలా క్యూలైన్లు ఏర్పాటుచేయాలని చెప్పారు. ఈ కౌంటర్‌ల వద్ద ఉదయం నుండి భక్తులు వేచి ఉంటారు కావున ఇబ్బంది పడకుండా టీ,కాఫీ, పాలు,తాగునీరు, అల్పాహారం పంపిణీ చేయాలని సూచించారు. తిరుమలలో శ్రీవాణి టిక్కెట్లు జారీచేసే నూతన కార్యాలయం కౌంటర్లను బుధవారం మధ్యాహ్నం టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యాచౌదరి అధికారులతో కలసి తనిఖీ చేశారు. ఇక్కడ అన్ని మౌళిక సదుపాయాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. 22వతేదీ నుండి ఈ కౌంటర్లు భక్తులకు అందుబాటులో ఉంటాయన్నారు. అక్కడ నుండి ఏఎన్‌సి,హెచ్‌విసి విచారణ కార్యాలయాల వద్ద జరుగుతున్న ఆధునీకరణ పనులను తనిఖీ చేసి అధికారులకు సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో సిపిఆర్‌ఒ డాక్టర్ తలారి రవి, డిప్యూటీ ఇఒలు భాస్కర్, సోమన్నారాయణ, డిఇ చంద్రశేఖర్, ఇఇ సుబ్రమణ్యం,ఆరోగ్యఅధికారి డాక్టర్ మధుసూదన్ పాల్గొన్నారు.

# ఆయుర్వేద వైద్యుడికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

- ఢిల్లీలో కేంద్రమంత్రి ప్రదానం



**తిరుపతి,జూలై 16ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతికి చెందిన ఆయుర్వేద వైద్యుడు డాక్టర్ భాస్కర్‌రావుకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లబించింది. ఈ అవార్డును 14వతేదీ న్యూఢిల్లీలో కేంద్ర ఆయుష్‌శాఖమంత్రి ప్రతాప్‌రావు జావేద్ నుండి అందుకున్నారు. గత 35సంవత్సరాలుగా ఆయన ఆర్స మొలలు, ఫిస్టులాలు క్షామసూత్ర విధానం ద్వారా దాదాపు 15వేలకుపైగా శస్త్రచికిత్సలు చేశారు. డాక్టర్ భాస్కర్‌రావు ఆంగ్లంలో రాసిన ఐదు ఆయుర్వేదం పుస్తకాలు ప్రజా బాహుళ్యంపొందాయి. వెయ్యికిపైగా జాతీయఅంతర్జాతీయ సమ్మేళ్ళనాల్లో పాల్గొని ఆయుర్వేదంపై పరిశోధన పత్రాలను సమర్పించారు.

### నడకమార్గంలో అవ్వాచారికోనలో దూకిన ఓ భక్తుడు

- కాపాడి పైకితెచ్చిన భద్రత సిబ్బంది

**తిరుమల,జూలై 16ప్రభాతవార్తప్రతినిధి:** కాలినడకన తిరుమలకు వచ్చే అలిపిరి మార్గంలో మొదటిఘాట్‌రోడ్డుప్రాంతంలో బుధవారం మధ్యాహ్నం ఓ భక్తుడు అవ్వాచారికోన లోయలోనికి అచేతనంగా దూకేశాడు. అసలు అతను ఎందుకు అలా దూకాడు, కారణం తెలియకున్నా వెంటనే కాలినడకన వస్తున్న తోటి భక్తులు గమనించి అక్కడి భద్రత సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే స్పందించిన విజిలెన్స్ సిబ్బంది, అగ్నిమాపక, అటవీశాఖ సిబ్బంది అవ్వాచారికోనలోయలోనికి త్రాళ్ళతో దిగి అడవిలో పడివున్న అతనిని అతికష్టంపై పైకి లాక్కువచ్చారు. దూకేసిన అతడ్ని త్రాళ్ళసాయంతో సురక్షితంగా తీసుకువచ్చి తదుపరి చికిత్సకోసం తిరుమల అశ్వనీ ఆస్పత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అందించారు.

# పట్టణ ఎస్‌హెచ్‌జిలకు ఆడిట్ నిర్వహణ

- 'స్టార్ రేటింగ్' పొందిన వాటికి రూ.2 కోట్ల వరకూ రుణాలు

**విజయవాడ,జూలై16,ప్రభాతవార్తప్రతినిధి:** పట్టణ స్వయం సహాయక సంఘాల(ఎస్‌హెచ్‌జీ)కు ఆడిట్ నిర్వహించనున్నారు. వాటి పనితీరు ఆధారంగా 'స్టార్ రేటింగ్' ఇచ్చి బ్యాంకుల ద్వారా రూ.2 కోట్ల వరకు రుణం అందిస్తారు. ఫలితంగా ఎస్‌హెచ్‌జీలు స్వయం ఉపాధి రంగంలో మరింత అభివృద్ధి సాధిస్తాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. విశాఖపట్నం, విజయవాడ,తిరుపతిలో ఇప్పటికే ఈ విధానాన్ని ప్రయోగాత్మకంగా చేపట్టారు. ఇప్పుడు దీన్ని మరో 14 నగరాలకు విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో 123 పట్టణ స్థానిక సంస్థల్లో 2.47 లక్షల స్వయం సహాయక సంఘాలున్నాయి. వీటిలో 22 లక్షల మంది సభ్యులు ఉన్నారు. సంఘాల అధ్వర్యంలో స్వయం ఉపాధి కొత్త యూనిట్ల ఏర్పాటుకు, ఇప్పటికే ఉన్న యూనిట్ల విస్తరణకు బ్యాంకుల నుంచి పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) ఏటా కోట్ల రూపాయల రుణాలు అందిస్తోంది. ఈ విషయంలో ఇప్పటి వరకు సరైన విధానం లేని కారణంగా రుణాలు దుర్వినియోగం అవుతున్నాయన్న విమర్శలూ ఉన్నాయి. వీటిని అధిగమించే క్రమంలో సంఘాల పనితీరుపై ఆటిట్ నిర్వహించి రేటింగ్ ఆధారంగా రుణాలివ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# ఎన్‌హెచ్-16పై ట్రంపెట్ ఇంటర్ ఛేంజ్

## రూ.46.49 కోట్లతో టెండర్లు

**విజయవాడ,జులై 16,ప్రభాతవార్త ప్రతినిధి:** చెన్నై-కోల్‌కత్తా జాతీయ రహదారి-16 నుంచి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి రాకపోకలు సాగించేందుకు వీలుగా ట్రంపెట్ ఇంటర్‌ఛేంజ్ నిర్మాణానికి జాతీయ రహదారుల ప్రాధికారిక సంస్థ(ఎన్‌హెచ్‌ఏఐ) శ్రీకారం చుట్టింది. సవరవిల్లికి సమీపంలో విమానాశ్రయ రహదారి కలిసేచోట ఈ నిర్మాణాన్ని చేపట్టేందుకు టెండర్లు ఆహ్వానించింది. దీనిని ఈపీసీ విధానంలో రూ.46.49 కోట్ల అంచనా విలువతో నిర్మించనున్నారు. బిడ్లు దాఖలు చేసేందుకు సెప్టెంబరు ఒకటి వరకు అవకాశం కల్పించారు. సెప్టెంబరు 2న టెండర్లు తెరవనున్నారు. బిడ్లు ఖరారయ్యాక 8 నెలల్లో గుత్తేదారు నిర్మాణాన్ని పూర్తి చేయాలి.

# డిగ్రీలో సింగిల్ మేజర్ సబ్జెక్టు విధానం

- ఇంటర్న్‌షిప్‌లో 20 క్రెడిట్ల నుండి నాలుగు క్రెడిట్లకు తగ్గింపు

**విజయవాడ,జూలై16,ప్రభాతవార్తప్రతినిధి:** డిగ్రీలో సింగిల్ మేజర్ సబ్జెక్ట్ విధానం అమలుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటి వరకు ఉన్న సింగిల్ మేజర్‌లో కొన్ని మార్పులు చేసింది. సింగిల్ మేనేజర్ సబ్జెక్టుకు ప్రస్తుతం 60 క్రెడిట్లు ఉండగా...దీన్ని మేజర్ కోర్,ఎలెక్టివ్‌గా పేర్కొంటూ 60 క్రెడిట్లు కేటాయించింది. మూడేళ్ళ డిగ్రీలో ప్రస్తుతం 136 క్రెడిట్లు ఉండగా...దీన్ని 126 క్రెడిట్లకు కుందించింది. మూడేళ్ళలో 10 నెలల ఇటర్న్‌షిప్‌నకు 20 క్రెడిట్లు ఉండగా...వాటిని నాలుగు క్రెడిట్లకు తగ్గించింది.ప్రస్తుతం మొదటి ఏడాది వేసవి సెలవుల్లో రెండు నెలల కమ్యూనిటీ ప్రాజెక్ట్ వర్క్,రెండో ఏడాది సెలవుల్లో రెండు నెలల స్వల్పకాలిక ఇంటర్న్‌షిప్‌నకు నాలుగేసి చొప్పున మొత్తం 8 క్రెడిట్లు ఇస్తున్నారు. మూడో ఏడాది సెమిస్టర్ ఇంటర్న్‌షిప్‌నకు 12 క్రెడిట్లు ఉన్నాయి. ఇప్పుడు దీని వెయిటేజి నాలుగు క్రెడిట్లకు తగ్గించారు. మేజర్ కోర్ సబ్జెక్టుకు 44 క్రెడిట్లు,మేజర్ ఎలెక్టివ్‌కు 16 క్రెడిట్ల చొప్పున కేటాయించింది. మూడు సెమిస్టర్ల పాటు ఆంగ్లం,మాతృభాష సబ్జెక్టులు ఉంటాయి. వీటికి సెమిస్టర్‌కు మూడు క్రెడిట్ల చొప్పున 18 క్రెడిట్లు కేటాయించింది. ప్రస్తుతం నాలుగేళ్ళ డిగ్రీ అమలెఒల్ల ఉండగా..మూడో ఏడాదిలో బయటకు వెళ్ళే ఐచ్ఛికం ఉంది. ప్రస్తుతం జారీ చేసిన క్రెడిట్ ప్రేమ్‌లో మూడేళ్ళ డిగ్రీ మాత్రమే ఉంది. నాలుగో ఏడాది ఉంటుందా? లేదా అనే దానిపై కొంత సందిగ్ధత నెలకొంది.

# రామాయపట్నం పోర్టు నిర్మాణ గడువు పెంపు

**విజయవాడ,జూలై16,ప్రభాతవార్తప్రతినిధి:** రామాయపట్నం పోర్టు తొలి దశ నిర్మాణ గడువు పెంపు,పోర్టు డ్రాఫ్టని 16 మీటర్ల నుంచి 18.5 మీటర్లకు పెంపు ప్రతిపాదనల్ని పరిశీలించి సిఫార్సులు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్,పెట్టుబడులు,మౌలిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి,పర్యాటక శాఖ మంత్రి కందుల దర్గేష్ కమిటీలో సభ్యులుగా ఉంటారు. పెట్టుబడులు,మౌలిక వసతుల శాఖ కార్యదర్శి కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. రామాయపట్నం పోర్టు పనుల్ని నవయుగ ఇంజనీరింగ్ కంపెనీ లిమిటెడ్ (ఎన్ఈసీఎల్),అరబిందో రియల్టీ లిమిటెడ్ సంస్థల భాగస్వామ్యంతో ఏర్పడిన సంస్థ(జేవీ) దక్కించుకుంది.మొదట నిర్దేశించిన గడువు ప్రకారం రూ.4,929.39 కోట్లతో చేపట్టే తొలి దశ పనుల్ని 2025 జూన్ 23కు పూర్తి చేయాలి. కానీ పనులు నిలిచిపోవడం,గుత్తేదారు సంస్థకు భూమి అప్పగించడంలో జాప్యం,ఇతర అంశాల్ని పరిగణనలోకి తీసుకొని గడువు పొడిగించాలని ఈ నెల నాలుగో తేదీన జరిగిన ఈపీసీ కమిటీ ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. దాని ఆధారంగా 2026 ఏప్రిల్ 27వ తేదీ వరకు గడువు పొడిగించాలని ఏపీ మారిటైమ్ బోర్డు సీఈఒ ప్రభుత్వానికి లేఖ రాశారు. మరో పక్క పోర్టు లోకి కేప్ సైజ్,సూపర్ కేప్ సైజ్ నౌకలు వచ్చేందుకు వీలుగా ప్రతిపాదిత డ్రాఫ్టని 16 మీటర్ల నుంచి 18.5 మీటర్లకు పెంచేందుకు అనుమతివ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దీని కోసం అప్రోచ్ ఛానల్,బెర్త్ పాకెట్స్‌లో అదనపు డ్రెడ్జింగ్,ప్రతిపాదిత బ్యాకప్ యార్డ్ వరకు అదనపు రైల్వే లైన్ల నిర్మాణం,కార్గో నిల్వ,ట్రక్‌ల రాకపోకలు,

మెటీరియల్ హ్యాండ్లింగ్ పరికరాల కోసం బ్యాకప్ యార్డ్ సదుపాయాల అభివృద్ధి,అదనపు రోడ్డు కనెక్టివిటీ,పోర్టు లోపల అంతర్గత రోడ్డు కనెక్టివిటీ వంటి పనులు చేపట్టాల్సి ఉంటుందని, దానికి అవసరమైన మార్గదర్శనం చేయాలని మారిటైమ్ బోర్డు సీఈఒ ప్రభుత్వాన్ని కోరారు. దానిపై ప్రభుత్వం మంత్రుల కమిటీని నియమించింది. వీలైనంత త్వరగా నివేదిక అందచేయాలని సూచించింది.

**- ప్రతిపాదనపై మంత్రివర్గ ఉపసంఘం**
**- డ్రాఫ్ట్ పెంపు అంశంపైనా సిఫార్సులు చేయనున్న కమిటీ**

# విజయవాడలో జంట హత్యలు

- రద్దీ రోడ్డులో కలకలం

**విజయవాడ క్రైం,జులై 16,ప్రభాతవార్త** బెజవాడలో రద్దీ రోడ్డులో బుధవారం జరిగిన జంట హత్యలు నగరవ్యాప్తంగా కలకలం రేపాయి. ఒకే రూంలో ఉన్న ముగ్గురిలో ఒకరు ఇద్దరిపై కత్తితో దాడి చేయడంతో ఆ ఇద్దరు అశువులు బాసారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విజయనగరం జిల్లాకు చెందిన ఎం.రాజు,గాదె వెంకట్రావులు క్యాటరింగ్ పనుల నిమిత్తం నగరానికి వచ్చారు. వీరు అన్నపూర్ణ థియేటర్‌కు సమీపంలోని గదుల్లో అద్దెకు ఉంటున్నారు. వీరితో పాటు జమ్ము కిషోర్ కూడ వీరితో పాటే రూంలో ఉంటూ క్యాటరింగ్ పనిని వారితో పాటు చేస్తుండేవాడు. ఈ నేపథ్యంలో బుధవారం రూంలో మద్యం సేవించిన ముగ్గురికి మధ్య స్వల్ప వివాదాన్ని పురస్కరించుకొని తాగిన మత్తులో చిల్లర డబ్బుల నిమిత్తం వీరి మధ్య ఘర్షణ వాతావరణం తలెత్తిన నేపథ్యంలో వీరితో జమ్ము కిషోర్‌తో ఘర్షణ పడ్డారు.ఈ నేపథ్యంలో జమ్ము కిషోర్ కత్తితో ఇరువురిపై దాడి చేయడంతో వారు అక్కడికక్కడే మృతి చెందారు.అయితే వీరిలో జమ్ము కిషోర్‌కి నగరం లోని ఒక పోలీస్ స్టేషన్‌లో రౌడీషీటు ఉన్నట్లు సమాచారం ఉందని దీనిపై వివరాలు సేకరిస్తున్నామని సిఐ తెలిపారు.సమాచారం మేరకు గవర్నర్‌పేట పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చి వివరాలు నమోదు చేసుకొని కేసు నమోదు చేశారు. హత్యకు గల కారణాల గురించి కూలంకుషంగా దర్యాప్తు జరుపుతున్నట్లు గవర్నర్‌పేట సిఐ తెలిపారు.

# ఒక టూర్ చేస్తే మూడు ప్రాణాలు బలి

- రచ్చబండలో జగన్ పై మంత్రి ఫైర్ - జై బాలయ్య నినాదాలు



రచ్చబండలో ప్రసంగిస్తున్న మంత్రి సత్యప్రసాద్

**హిందూపురం జూలై 16 ప్రభాతవార్త** 11 నాయకుడు టూర్ చేస్తే మూడు ప్రాణాలు పోతాయని.. అమాయకులపై కారును తొక్కించుకుంటూ పోతాడని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి సత్యసాయి జిల్లా ఇన్చార్జ్ అనగాని సత్యప్రసాద్ వైఎస్‌ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ని ఘాటుగా విమర్శించారు. వి ా ం ద ా వ ు ం నియోజకవర్గం లోని చిలమత్తూర్, లేపాక్షి మండలాల్లో మంత్రి బుధవారం పర్యటించి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే బాలకృష్ణ కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర, శ్రీనివాసరావు, వీరయ్య, బాలాజీ నేతృత్వంలో బిసిలమానేపల్లి గ్రామంలో జరిగిన రచ్చబండ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. పొగాకు రైతుల పరామర్శ పేరుతో వెళ్లి తన అనుచరులతో వాటిని తొక్కి వేశారని, మామిడి రైతును తమ ప్రభుత్వం ఆదుకున్నప్పటికీ సీజన్ ముగిసే సమయంలో వచ్చి యువకులను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారని జగన్ పై ధ్వజమెత్తారు. అతని పాలన ఉగ్రవాదం తలపించిందని ఆరోపించారు. అందుకే ప్రజలు 11 సీట్లకు పరిమితం చేశారని చురకలు అంటించారు. అతని ఐదేళ్ల పాలన రాష్ట్రాన్ని 40ఏళ్లు వెనక్కి తీసుకెళ్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ హామీలన్నీ త మ ప్రభుత్వం అమల్లోకి తెచ్చిందన్నారు. వెనుకబడిన హిందూపురం ప్రాంతాన్ని నందమూరి తారక రామారావు ఎంపిక చేసుకొని ఇక్కడ ప్రాతినిధ్యం వహించారని ఆయన కుమారులు కూడా ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తూ పారిశ్రామికంగా, విద్యారంగం ఇలా అనేక అంశాల్లో ఎక్కడా లేని రీతిలో హిందూపురాన్ని నెంబర్ వన్ చేస్తున్నారని కొనియాడారు. గత ప్రభుత్వ హయాంలో హిందూపురం ఎంపీగా పని చేసిన వ్యక్తి కియా పరిశ్రమకు వెళ్లి ఏ విధంగా బెదిరింపులకు పాల్పడ్డారో అందరికీ తెలిసిందేనని ఇంకా అతని గురించి చెప్పాలంటే ఎన్నో ఉన్నాయని పరోక్షంగా గోరంట్ల మాధవ్ ను ఉద్దేశించి విమర్శించారు. సమావేశం అనంతరం జై బాలయ్య అంటూ మంత్రి నినాదాలు చేశారు. అంతకుముందు చిలమత్తూరు మండలం నల్లరాళ్లపల్లిలో మంత్రి, ఎంపీ తదితరులు ఇంటింటా తిరుగుతూ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం బ్రోచర్లను ప్రజలకు అందజేస్తూ పథకాలు సరిగా అందుతున్నాయా.. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకునే ప్రయత్నం చేశారు. సమావేశంలో ఎంపీ పార్థసారథి, టిడిపి జిల్లా అధ్యక్షులు అంజన ప్ప ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థిని వైష్ణవి హత్యలో ప్రియుడు లోకేష్ పాత్ర లేదు

## డిఐజి కోయ ప్రవీణ్ వెల్లడి

**ప్రొద్దుటూరు జూలై 16 ప్రభాతవార్త** జమ్మల మడుగు నియోజకవర్గంలోని గండికోటలో ఇంటర్ విద్యార్థిని వైష్ణవి హత్యలో ప్రియుడు లోకేష్ పాత్ర లేదని కర్నూల్ రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ వెల్లడించారు. బుధవారం వైష్ణవి హత్య జరిగిన ప్రాంతాన్ని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో పాటు ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రియుడి లోకేష్ తో బైక్ లో గండికోటకు వచ్చిన వైష్ణవి, సీసీ పుటేజీ రికార్డు సమయం నుండి రెండు గంటల వ్యవధిలోనే ప్రియుడు లోకేష్ గండికోట నుండి ఒంటరిగా బయటకు వెళ్ళాడని, ఈ హత్య లో ప్రియుడి పాత్ర లేదని రాష్ట్ర డిఐజి కోయ ప్రవీణ్ వెల్లడించారు. వైష్ణవి హత్య కేసును అన్ని కోణాల్లో విచారణ చేపడుతున్నామని, బుధవారం మధ్యాహ్నం తాము అనుమానిస్తున్నట్లుగానే ఆధారాలు కనుగొన్నామని, విచారణను మరింత వేగవంతం చేసి వివరాలు మీడియాకు వెల్లడిస్తారన్నారు.

# తిరుమల సమాచారం

## ఆణివార ఆస్థానాన 'లచ్చన' తాళపు చెవి గుత్తి

### -'రూపాయి' హారతి చందనం, తాంబూలం, శఠారి మర్యాద



**తిరుమల, జూలై 16ప్రభాతవార ప్రతినిధి:** ఆపదమొక్కులవాడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆణివార ఆస్థానం రోజు బుధవారం ఉదయం పెద్దజీయర్,చిన్నజీయర్,టిటిడి ఇఒ చేతులకు "లచ్చన"తాళపు చెవిగుత్తిని వరుసక్రమంగలో కుడి చేతికి తగిలించారు. "రూపాయి" హారతి చందనం, తాంబూలం,తీర్థం, శఠారి మర్యాదలు చేసిన అనంతరం తాళపు చెవిగుత్తిని మూలవిరాట్టు వేంకటేశ్వరస్వామి పాదాలచెంత ఉచడంతో ఆస్థానం ముగిసింది. అంతకుముందు బుధవారం ఉదయం ఆనందనిలయంలోని బంగారువాకిలిలో ఘంటామండపంలో ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు సర్వభూపాల వాహనంలో శ్రీదేవిభూదేవిలతో కలసి మలయప్పస్వామి గరుత్మంతునికి అభిముఖంగా కొలువుకు వేంచేశారు. మరోపీఠంపై స్వామివారి సర్వసైనాధ్యక్షుడు విశ్వక్సేనులవారు దక్షిణాభిముఖంగా వేంచేపుచేశారు. మూలవిరాట్టుకు, ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాలు నివేదించారు. స్వామివారిద్వారా బియ్యపు దక్షిణ స్వీకరించి ఏడుకొండలస్వామినే "నిత్యైశ్వర్యోభవ:"అని ఆశీర్వదించారు. వైఖానస ఆగమోక్తంగా కైంకర్యాలు జరిగే తిరుమల వెంకన్న ఆలయంలో ఆణివార ఆస్థానం దక్షిణాయన పుణ్యకాలంలో కర్కాటక సంక్రాంతిరోజు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. తమిళుల కాలమానం ప్రకారం ఆణిమాసం చివరిరోజు నిర్వహించే కొలువును ఆణివార ఆస్థానంగా పురాణాల్లో పేర్కొన్నారు. పూర్వం మహంతులు ఆలయ పరిపాలనను స్వీకరించిన రోజు కాడంతో టిటిడి ఆదాయ వ్యయాలు, నిల్వలు తదితర వార్షిక లెక్కలు ప్రారంభమయ్యాయని శాసనాలద్వారా తెలుస్తోంది,. టిటిడి ధర్మకర్తలమండలి ఏర్పడిన తరువాత మార్చినెలకు బడ్జెట్ రూపకల్పన మారింది. ఈ ఆస్థానం సందర్భంగా పెద్దజీయర్‌స్వామి పెద్ద వెండితట్టలో ఆరు పెద్దపట్టువస్త్రాలను తలపై పెట్టుకుని మంగళవాయిద్యాల నడుమ భక్తితో ఆలయంలోనికి చేరుకున్నారు. నాలుగు పట్టువస్త్రాలు వెంకన్న మూలవిరాట్టుకు, ఒకటి మలయప్పస్వామికి, మరొకటి విశ్వక్సేనులవారికి అలంకరించారు. కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు దంపతులు, టిటిడి ఇఒ శ్యామలరావు దంపతులు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, బోర్డు సభ్యులు భాను ప్రకాశ్‌రెడ్డి, పనబాకలక్ష్మి, నరేశ్‌కుమార్, శాంతారాం, జానకిదేవి, మహేందర్‌రెడ్డి, సదాశివరావు, జంగా కృష్ణమూర్తి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాధం,ఆలయ పేష్కార్ రామకృష్ణ, వివిఎస్ఒ ఎన్టీవిరామ్‌కుమార్, అల్లంసురేంద్ర, ఆలయ ఏవిఎస్ఒ రాజశేఖర్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## నాణ్యతా ప్రమాణాల్లో రాజీపడొద్దు

### - ఆహార ల్యాబ్ తనిఖీల్లో టిటిడి ఇఒ ,అదనపు ఇఒ




**తిరుమల, జూలై 16ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి శుచిగా తయారుచేసి నివేదించే నైవేద్యప్రసాదాలుకు విని యోగించే ఆహారపదార్థాలు నాణ్యత, ప్రసాదాలను తనిఖీ చేయడంలో రాజీలేని ధోరణితో వ్యవహరించాలని టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి స్పష్టం చేశారు. దేవుని సేవలను పారదర్శకంగా నిర్వహిం చాలని, ఏ చిన్న లోపం లేకుండా చూడాలన్నారు. తిరుమలలో ఆధునీకరించినఅత్యాధునిక తనిఖీ పరికరాలు ఉన్న పుడ్,వాటర్ పరిశోధనశాలను బుధవారం మధ్యాహ్నం సందర్శించారు.. ఇక్కడ పరిశోధనశాల డాక్టర్, ల్యాబ్‌టెక్నీషియన్ చేస్తున్న తనిఖీలను గమనించారు. నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ఎప్పటికప్పుడు తాగునీరు, ఆహారం, స్వామివారి నైవేద్యప్రసాదాలు పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు.

## టిటిడి బర్డ్‌ట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం



**తిరుమల, జూలై 16ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు ట్రస్ట్‌లు, పథకాలకు భక్తులైన దాతలు తమవంతుగా విరాళాలందించి అవసరమైన వారికి సేవలందించేందుకు ముందుకు వస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం ఉదయం సికింద్రాబాద్‌కు చెందిన దాతలు ముప్పరాజు జగదీష్, కదూరు విజయలక్ష్మి బర్డ్ ట్రస్ట్‌కు 10,01,116 రూపాయలు విరాళంగా అందించారు. తిరుమలలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడును క్యాంపు కార్యాలయంలో బోర్డు సభ్యుడు నన్నపనేని సదాశివరావుతో కలసి విరాళానికి సంబంధించిన చెక్ అందజేశారు.

## శ్రీరంగం నుండి తిరుమలేశునికి పట్టువస్త్రాలు



**తిరుమల, జూలై 16ప్రభాత వార్తప్రతినిధి:** తమిళులకు అత్యంత పవిత్రమైన ఆణివార ఆస్థానంరోజు తమిళనాడు శ్రీరంగంలోని ప్రసిద్ధ వైష్ణవాలయం శ్రీరంగనాధస్వామి నుండి తిరుమలేశునికి పట్టు వస్త్రాలు చేరాయి. బుధవారం ఉదయం ఈ పట్టువస్త్రాలను సాంప్రదాయంగా తమిళనాడు దేవాదాయశాఖ కార్యదర్శి శ్రీధరన్, దేవదాయశాఖ అదనపు కార్యదర్శి మణివాసగం, శ్రీరంగం ఆలయ జాయింట్ కమిషనర్ శివరామ్‌కుమార్, ఆలయ ప్రధాన అర్చకుడు సుందరబట్టర్ ఈ పట్టువస్త్రాలను,పండ్లు, పూలు, చందనం, కుంకుమ తదితర వాటిని తొలుత తిరుమలలోని పెద్దజీయంగారి మఠం వద్దకు తీసుకువచ్చారు. ఇక్కడ పెద్దజీయచ్,చిన్నజీయర్ స్వామి వాటిని స్వీకరించారు. టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు దంపతులు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా ఆలయంలోనికి తీసుకెళ్ళారు. అనంతరం స్వామివారికి పట్టువస్త్రాలు అలంకరించారు.

## తిరుమలేశుని దర్శనంతో మనసు ఆనందం: సినీనటి ప్రణీత, గోవా మంత్రి



**తిరుమల,జూలై 16ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగప్రత్యక్ష దైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకుని, ఆశీస్సులందుకుంటే మనసు ఎంతో ఆనందంగా ఉంటుందని ప్రముఖులు విశ్వాసం వ్యక్తం చేశారు. ఆణివార ఆస్థానం పర్వదినాన బుధవారం ఉదయం విఐపి బ్రేక్‌లో సినీనటి ప్రణీత కుటుంబం, గోవా మంత్రి విశ్వజిత్‌రాణే వేర్వేరుగా శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

వార్త


మౌనం ఎల్లప్పుడూ బంగారం కాజాలదు. అప్పుడప్పుడూ అది అపరాధం అవుతుంది.

-అసన్

# శుభస్య శీఘ్రం !

రోదసి యాత్రలో మరో వ్యోమగాముల బృందం విజయకేతనాన్ని ఎగురవేసి విజయవంతంగా నేలకు దిగివచ్చింది. యాక్సియమ్-4 వ్యోమగాములు కాలిఫోర్నియా తీరంలో పసిఫిక్ మహాసముద్రంలో శాండియాగో తీరంలో ల్యాండయ్యారంటే ఆ విజయం భారతీయుల ఖాతాలో వేసుకోదగినదే. దాని పైలట్ శుభాన్షుశుక్లా. భారతీయ అంతరిక్షయానంలో భూతల వాసులది సుదీర్ఘ ప్రయాణం. అంచెలంచెలుగా అన్నీ విజయాలే. భారత్‌తోపాటు అమెరికా, చైనా, రష్యా అంతరిక్ష పరిశోధనలన్నీ మెచ్చుతునకలే. ఆరున్నర దశాబ్దాల నాడు అంతరిక్షంలోకి తొలి అడుగుపెట్టింది సోవియట్ వ్యోమగామి యూరీగగారిన్ అయినా, నాలుగు దశాబ్దాల క్రితం అంతరిక్షంలోకి భారతీయుడు రాకేష్‌శర్మ తొలి పరిశోధక వ్యోమగామిగా చేరాడు. ఆ తర్వాత శుభాన్షు శుక్లా అనే భారతీయ వ్యోమగామి వినువీధులు తిరిగొచ్చి భారతీయ కాలమాన ప్రకారం మంగళవారం మధ్యాహ్నం 3.01గంటల సమయంలో భువికి చేరుకున్నాడు. స్పేస్ మాడ్యూల్ నుంచి బయటికి వస్తూ చిరునవ్వులు చిందించాడు. అంతర్జాతీయ అంతరిక్ష పరిశోధన కేంద్రంలో అడుగుపెట్టినది మొదలు రోదసి నుంచి భూతలాన్ని వీక్షించాడు. విశేషాలను ఎప్పటికప్పుడు చేరవేయడం ఆధునిక సాంకేతికత పుణ్యమే. ఎంతో ఉత్సాహవంతంగా రోదసి యాత్రకు బయలుదేరిన శుభాన్షు 'ఇస్రో' తరపున వెళ్లాడన్న మాటే గాని ఎన్నో దేశాల ఆకాంక్షలను నెరవేర్చుకొచ్చాడు. ఈసారి వెళ్లిన వ్యోమగాముల బృందం భారత్, అమెరికా, హంగరీ, పోలెండ్, సౌదీ అరేబియా, నైజీరియా, బ్రెజిల్ తదితర దేశాల తరపున దాదాపు 60కిపైగా అంతరిక్ష శాస్త్రీయ పరిశోధనలపై కూలంకష అధ్యయనం చేశారు. 18 రోజులు అంతరిక్షంలో అనుభవం వారిని ఎంతో తన్మయుల్ని చేసింది. రోదసి యాత్రను పూర్తి చేసుకొని తిరిగొస్తున్న అద్భుత ఘట్టాలను వీక్షించిన భారతీయులు ఎంతగానో పులకించిపోయారు. గగన్‌యాన్ యాత్రలో మరో మైలురాయిని చేరుకోవడాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్రమోడీలు అభినందించారు. అశేష భారత ప్రజానీకం ఉప్పొంగిపోయారు. కొన్ని ప్రాంతాల లో కేరింతలు కొట్టారు భారత్‌కు సంబంధించి 7 ప్రయోగాలను శుభాన్షు నిర్వహించారు. రోదసిలోని భావరహిత స్థితి నుంచి తిరిగి భూ గురుత్వాకర్షణ శక్తి ఛాయల్లోకి పయనించడం కాస్త కష్టమే అయినా అంతరిక్ష పరిశోధనలను వేగవంతం చేయడంలో వారి బాధ్యత ఏమిటో గుర్తించి ముందుకు కదిలారు. డ్రాగన్ గ్రేస్ స్పేస్ క్రాఫ్ట్ నుంచి భారత వ్యోమగామి శుభాన్షు భూమికి దిగిన సమయంలో ఆయన తల్లిదండ్రుల భావోద్వేగంతో ఆనంద బాష్పాలు రాలాయి. ఈ సన్నివేశం ప్రపంచమంతా గర్వించదగినది. అంతరిక్ష పరిశోధన, ప్రయోగాలంటే అంత తేలిక కాదు. ఒకప్పుడు కల్పనా చావ్లా తదితర వ్యోమగాములు నింగి నుంచి నేలపైకి వస్తూనే దారిలోనే భస్మీపటలమైందని తెలిసిందే. అదొక దురదృష్టకరమైన సంఘటన. అయితే ఆ తర్వాత పెరిగిన అంతరిక్ష సాంకేతికతల కారణంగా రోదసి యాత్రలో ఎన్నో అననుకూల వాతావరణాన్ని దాటుకుని సునీతా విలియమ్స్ బృందం విజయవంతంగా భువికి దిగివచ్చింది. ఈ అంతరిక్ష యాత్ర ఖర్చెంతో తెలుసా రూ.548 కోట్లు. తొలినాళ్లలో రోదసి యానానికి ఇన్ని కేటాయింపులు ఉండేవి కావు. చంద్రమం డలం మీద ఎప్పుడైతే నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ పాదం మోపాడో ఆ తర్వాత అదేస్ఫూర్తితో భారత్ అంతరిక్ష పరిశోధనలకు అంకురార్పణ చేసింది. ఆ తర్వాత చంద్రయానమూ అంగారక గ్రహం మీద పరిశోధనలు తీవ్రతరం చేసింది. ఇప్పుడు మానవసహిత గగనయానానికి వీలైనంత అవకాశాలను తీసుకోగలుగుతున్నారు. భారత అంతరిక్ష పరిశోధనల కోసం వ్యవసాయం నుంచి జాతీయ భద్రతా వ్యవహారాలకు వ్యూహప్రణాళిక రూపొందించే అంశాలపై ఎన్ని వేల కోట్లయినా వెచ్చించేందుకు భారత్ సిద్ధమవుతోంది. శుభాన్షు శుక్లాతోపాటు పెగ్గీవిట్సన్, స్లావోస్ ఉజ్‌నైన్స్కీ కలిసి యుస్కీ, టిబోర్ కాపు వ్యోమగాములు కూడా అభి నందనీయులే. ఇంత వరకు ఐఎసెస్‌కు వెళ్లిన వ్యోమగాము ల్లో శుక్లాది 634వ స్థానం. వారం రోజుల పాటువీరంతా రిహాబి లిటేషన్ సెంటర్‌లో ఉంటారు. ఆపై వారి అధ్యయనాల విశ్లేషణ ప్రారంభమౌతుంది. అంతరిక్షయానానికి వెళ్లొచ్చిన యాత్రీకులకు వాతావరణ సంబంధిత అనారోగ్యాలుంటాయి కనుక వారిని సహజస్థితికి చేర్చేందుకు వైద్యుల పరిరక్షణలో ఉంచాల్సి వస్తుందని నాసా నిపుణులు వెల్లడించారు. నిజానికి అంతరిక్షయానానికి అంగీకరించా రంటే వారు ఎంతో ఎలాంటి సమస్యలైనా ఎదుర్కోవడానికి సిద్ధమైన ధైర్యవంతులు, అకుంఠిత దీక్షాపరులు, అంకితభావం ఉన్న వారేఅవుతారు. ఇలాంటి రోదసి పరిశోధనలు, ప్రయోగాల పట్ల ఆసక్తి ఉన్న యువతీ యువకులనుముందు రోజులలో శాస్త్రీయ అవగాహన కల్పించి శిక్షణనిచ్చే యంత్రాంగం, ప్రభుత్వం సమకూర్చడం అవసరం. శాస్త్ర సాంకేతిక రంగాల్లో పురోగమించే ఏ దేశమైనా అద్భుతాలు సాధించగలదు. అంతరిక్ష పరిశోధనల్లో ఎప్పుడు ఇలాంటి విజయాలు సాధించగలిగినా సువర్ణాక్షరాలతో వాటిని లిఖించుకోవాల్సిందే. శుభాన్షు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లఖనవూకు చెందిన వ్యక్తి. ఈ పరిశోధనలు సాఫల్యమైతే 2035 నాటికి సొంత అంతరిక్ష కేంద్రం ద్వారానే వ్యోమగాములను పంపడం సాధ్యమౌతుంది. ఈలోగా ఇలాంటి ఎన్నో ప్రయోగాలకు నాసా, ఇస్రో సంయుక్తంగా చేపడితే మరెన్నో శుభయానాలు చరిత్రకెక్కుతాయి.

కష్టతరమైన పనిని చేసే వ్యక్తి, అప్పగించబడిన పనిని చాలా బాగా చేసే వ్యక్తి ఎన్నటికీ తన ఆత్మగౌరవాన్ని కోల్పోడు.



జార్జి బెర్నార్డ్ షా

ప్రతిసారీ కింద పడినప్పుడు సర్దుకుని మళ్లీ లేచినప్పుడే, అది మన అతిఉత్తమమైన గొప్పతనాన్ని చాటుతుంది.



గోల్డ్‌స్మిత్

# సురక్షిత విమానయానం ప్రభుత్వ తక్షణ కర్తవ్యం

**భారత్‌కు సంబంధించినంత వరకూ ఈ సంఘటన తదుపరి బోయింగ్ విమానాల్లో ప్రయాణాలు 'సేఫ్' అన్న కచ్చితమైన రుజువులు ప్రభుత్వాలు ఇచ్చేంతవరకు ప్రయాణీకులు బెరుకు బెరుగ్గానే విమానయానం చేపట్టారు. అది అవసరమా అన్నదే ముఖ్యమైన ప్రశ్న. అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద విమానాసంస్థల మీదా ఉంది. ఈ ఘటన తర్వాత విమానాలు సాంకేతిక కారణాలతో ఎమెర్జెన్సీ లాండింగ్స్ చేస్తుండటంతో ప్రయాణీ కులు మరింత బేజారవుతున్నారు. ఇంతకు మునుపు రోడ్డు ప్రయాణంకంటె విమాన ప్రయాణం 'సేఫ్' అన్నభావన సర్వత్రా ఉండేది. అది ఇప్పుడు మచ్చుకైనా ఎవరూ అనుకోవడం లేదు. అందుకే త్వరగా సంబంధిత అధికార యంత్రాంగం ప్రభుత్వం సముచిత రీతిలో భయాలను పోగొట్టటమే కాకుండా నిర్మాణాత్మకంగా సాంకేతిక నైపుణ్యత్వంతో విమాన ప్రయాణం సురక్షితం అన్నభావన కలిగించిననాడే ఆకాశంలో ప్రయాణీకులు విమానాల్లోహాయిగా ట్రావెల్ చేస్తారు.**



రావులపాటి సీతారాం రావు

భయంకరమైన దుర్ఘటనలు కూడా అనుకోని రీతిలో హాస్యానికి దారి తీస్తాయేమో! అహ్మదాబాద్‌తో పాటు మరికొన్ని విమానాల ప్రమాదాలు ప్రపంచం నలుమూలలా పెద్దవో, చిన్నవో జరుగుతుండటంతో అమ్మకాలను వృద్ధి చేసుకొనే ప్రయత్నంలో టీ తాగే మగ్గులను అమ్మే యూరప్ బిజినెస్‌దారులు 'ఇఫ్ యిట్ ఇజ్ బోయింగ్ ఐయామ్ నాట్ గోయింగ్' అని మగ్గులపై రాసి అమ్ముతుంటే అమెరికాలోని వ్యాపారస్థులు 'ఇఫ్ ఇట్స్ ఆన్ ఎయిర్‌బస్, ఐయామ్ టేకింగ్ ది బస్' అన్న మాటలతో మగ్గులు అమ్ముకుంటూ బదులుకు బదులు ఇస్తున్నారట! ఇలాంటివి ఎంతవరకు నిజమోకాని వైరల్‌గా మారుతున్న ఈ మాటల వెనుక విమానాల తయారీ, మార్కెటింగ్ ధోరణులు కూడా బట్టబయలు అవుతున్న విషయాన్ని గుర్తించక తప్పదు. ఏ వస్తువు తయారీలోనైనా కొన్ని లోపాలు ఉండవచ్చు. బయటకు వచ్చేంతవరకూ తెలియవు. బోయింగ్ విమానాల తయారీలోనే లోపాలు ఉన్నాయన్న ఆరోపణలు అహ్మదాబాద్ బోయింగ్ విమాన ప్రమాదంతో మరింత హైలైట్ అవుతున్నాయి. యూరప్, అమెరికాలు విమానాల ఉత్పత్తి, అమ్మకాల్లో ముందరి వరుసలో ఉంటాయి. ఆధునిక విజ్ఞానం ఆర్థిక ప్రగతిని కూడా తెచ్చిపెడ్తుంది. బోయింగ్ 787-8 ప్రమాదంతో అమెరికాలో ఉత్పత్తి చేస్తున్న బోయింగ్ కమర్షియల్ ఎయిర్ ప్లేన్స్ కంపెనీ ప్రస్తుతం పెక్కు విమర్శలను ఎదుర్కొంటున్నది. 2025 సంవత్సరం జూన్ 12, నాడు జరిగిన అహ్మదాబాద్ విమాన ప్రమాదపు ప్రాథమిక నివేదిక బయటకు వచ్చింది. అందులోని సెంట్రల్‌పాయింట్ అందరినీ ఆలోచింప చేస్తున్నది. ఎయిర్‌క్రాఫ్ ఎక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో విడుదల చేసిన 15 పేజీల నివేదికకు కేంద్రంగా ఈ ముఖ్యవిషయమే అందరి నోళ్లల్లో నానుతున్నది. ఇంజన్ 1, ఇంజన్ 11 విషయమే కంట్రోల్ స్విచ్చులు వేసే పోజిషన్ నుంచి ఆఫ్ చేసే పొజిషన్‌కు ఒక దాని తర్వాత మరొకటి, ఒక సెకండు తేడాతో మారటం ప్రస్తుతం ముఖ్యాంశంగా మారింది. ఈ బోయింగ్ విమానం 3,505 మీటర్ల పొడవువైన రన్ వే నుంచి పైకి ఎగురుతున్నప్పుడు, ఇంజన్లు రెండూ ఫ్యూయల్ ఇంజన్లకు అందకపోవడంతో టేకాఫ్ స్థితి నుంచి విమానం కూలిపోయే ప్రమాద స్థితికి చేరుకుంది. నిజానికి ఇలాంటి పరిస్థితికి అవకాశం లేని విధంగా సిస్టమ్స్‌ను అమర్చటం జరిగింది. రెండు విడి స్విచ్చులు, బ్రాకెట్లుతోసహా ఉండటమే కాకుండా మెటల్ స్టాపింగ్ మెకానిజంతో విడివిడిగా ఉన్నవి ఏవిధంగా ఆగిపోయే స్థితికి అంటే టెక్నికల్ భాషలో 'కటాఫ్' స్టేజీకి వచ్చాయి అన్నదే చిక్కు ప్రశ్నగా ఉంది. ఈ నివేదిక క్లారిటీ ఇవ్వకపోవటం 'కన్‌ఫ్యూజన్' పరిస్థితి నిపుణులకు కూడా ఏర్పడింది. 'కటాఫ్ నీవు చేసావా' అని ఒక పైలట్ అడగటం నాకు తెలియదు అని మరో పైలట్ అనటం వరకే రికార్డు అయి ఉండటం విశేషం. కాక్‌పిట్ వాయిస్ ట్రాన్స్‌క్రిప్ట్ పూర్తిగా అందుబాటులోకి ఈ నివేదిక తెచ్చినట్లు లేదు. అయితే ఇంత అగమ్యగోచర పరిస్థితుల్లో కూడా నిబ్బరాన్ని వదలకుండా పైలట్లు ఇంజ్లను రీలైట్ చేయడానికి ప్రయత్నిస్తూ మేడే కాల్ (ఎస్.ఓ.యస్ లాంటిది) ఇవ్వటం వారు బాధ్యత విస్మరించకుండా ప్రమాదాన్ని తప్పించే ప్రయత్నం




చేయడం చరిత్రలో మిగిలిపోతుంది. అందుకనే విమానాలు పైలట్ల అసోసియేషన్ ఈ రిపోర్టును దాదాపు తిరస్కరించింది. ప్రతిసారి మాదిరే ఈ ప్రమాదానికి అసలు కారణాలు ముఖ్యంగా విమానంలో యంత్రాల పనితీరు లోపాలనుఎత్తి చూపకుండా, పైలట్ల మీదికే త్రోసివేసి, వారినే తప్పుపట్టే ఈ రిపోర్టు ఉందని వారు భావిస్తున్నారు. ముఖ్యమైన అంశాలు వెలికి తీయడానికి బదులు ఈ ఇన్వెస్టిగేషన్ కేవలం పైలట్ తప్పిదాలను ఎత్తిచూపటమే చేసింది. మరింత నిగూఢమైన దర్యాప్తు అందుకే అవసరమని పైలట్ల అసోసియేషన్ అప్పీలు చేస్తున్నది. ఎయిర్‌క్రాఫ్ట్ ఎక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ప్రాథమిక రిపోర్టులో ఎలాంటి చర్యలూ అటు బోయింగ్ 787-8 ఎయిర్‌క్రాఫ్ట్ విషయంలో కానీ ఇటు బోయింగ్ జియి జియియస్.ఎక్స్-ఐ.బి ఇంజన్ విషయంలో కాని ప్రస్తావించినట్లు బయటకు రాలేదు. రిపోర్టు కేవలం మానవ తప్పిదాన్ని మాత్రమే అదీ కొంతవరకే బయటపెట్టింది. ఈ స్విచ్చెస్ ఆన్ నుంచి ఆఫ్‌కు పొరపాటున సంభవించిందా, లేక కావాలని చేయబడ్డదా అన్న అంశాన్ని కూడా రిపోర్టు ప్రస్తావించలేదు. కేవలం కాక్‌పిట్ రికార్డు చేసిన పైలట్ల వాయిస్ విషయాలు మాత్రమే రిపోర్టులో పేర్కొన్నది. కాక్‌పిట్‌లో రికార్డు అయిన మొత్తం పైలట్ల సంభాషణ అంతవరకే పరిమితమా లేక పూర్తిగా బయటకు రాలేదా అన్న విషయం కూడా నిపుణులు తర్జన భర్జన పడుతున్నారు. (క్లారిటీ రిపోర్టులో లేకపోవడంతో). అంతర్జాతీయంగా ఒత్తిడి ఎఎఐబి మీద ఉండటం వల్ల పూర్తి సమాచారం అందుకే బయటకు రావటం లేదనే ఆరోపణలు పైలట్ల ఎసోసియేషన్స్ పరంగా బయటకు వస్తున్నాయి. కొన్ని వివరాలు ఇచ్చినా పూర్తిస్థాయి సమాచారం రిపోర్టులో లేకపోవడంతో అనేక ఊహాగానాలు ఊళ్లేలుతున్నాయి. ఈప్రమాదం జరిగిన మరుసటి రోజు నుంచీ ఎలక్ట్రానిక్ మీడియా, యూ-ట్యూబ్ కథనాలూ, బోయింగ్ 787-8 డ్రీమ్ లైనర్ (అలాంటి ఎయిర్ క్రాఫ్ట్ క్రాష్ కాబడ్డది)ను భూతద్దంలో చూపిస్తున్నాయి. కేంద్ర విమానశాఖ మంత్రి కె.రామమోహన నాయుడు తొందరపడి ఈ ప్రాథమిక రిపోర్టుతో నిర్ధారణకు రావద్దని, ఫైనల్ రిపోర్టులోనే పూర్తి వాస్తవాలు వెలికివస్తాయని హెచ్చరించిన తర్వాత కూడా విమర్శల పరంపరకు 'ఫుల్‌స్టాప్' పడకపోవడం దురదృష్టకరం. ఏవియేషన్ సేఫ్టీ ఎక్స్‌పర్ట్ అమిత్‌సింగ్‌కు చాలా అనుభవం ఉంది. బోయింగ్ 777 ఎయిర్‌క్రాఫ్ట్‌ను నడిపిన వ్యక్తి యన్.జి.వో సేఫ్టీ విషయాలు వేదిక ఫౌండర్ కూడా. ఆయన ఈ రిపోర్టు టెక్నికల్ విషయాలల్లో పారదర్శకతను అవలంబించలేదు. అవసరమైన రికమెండేషన్స్, ఇన్‌స్పెక్షన్స్ చేయకుండా, సత్వరం తీసుకోవాల్సిన సర్దుబాటు చర్యలు చెప్పకుండా ఇంతపెద్ద ప్రమాదాన్ని ఈ రిపోర్టుతో సరిపెట్టడం భావ్యంకాదని అభిప్రాయపడ్డారు. వాల్‌స్ట్రీట్ జర్నల్, ఎయిర్ కరెంట్ కథనాలు మరో విషయం ఎంతవరకు నమ్మాలో గానీ, బయటపెట్టాయి. ఫ్యూయల్ స్విచ్ఛ్ విషయప్రస్తావన దర్యాప్తు సందర్భంగా యు.యస్ నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డ్, ఎఎఐబి (యు.కె) వాక్‌ఔట్ బెదిరింపులకు కూడా తలపడ్డాయని ఈ కథనాలు తెలపటం విశేషం. అందువల్లే ప్రాథమిక రిపోర్టు త్వరగా వచ్చిందని ఆ కథనాలు చెప్తున్నాయి. ఒక సంఘటన అదీ అత్యంత విషాదకరమైనది సంభవించినప్పుడు నిజాలు అంత తేలిగ్గా బయటకురావు. ఎవరికి వారు స్వలాభం కోసం కథనాలు వండి ప్రచారంలో పెట్టడం కొత్తేమీ కాదు. కానీ భారత్‌కు సంబంధించినంత వరకూ ఈ సంఘటన తదుపరి బోయింగ్ విమానాల్లో ప్రయాణాలు 'సేఫ్' అన్న కచ్చితమైన రుజువులు ప్రభుత్వాలు ఇచ్చేంతవరకు ప్రయాణీకులు బెరుకు బెరుగ్గానే విమానయానం చేపట్టారు. అది అవసరమా అన్నదే ముఖ్యమైన ప్రశ్న. అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద విమానాసంస్థల మీదా ఉంది. ఈ ఘటన తర్వాత విమానాలు సాంకేతిక కారణాలతో ఎమెర్జెన్సీ లాండింగ్స్ చేస్తుండటంతో ప్రయాణీకులు మరింత బేజారవుతున్నారు. ఇంతకు మునుపు రోడ్డు ప్రయాణం కంటె విమాన ప్రయాణం 'సేఫ్' అన్న భావన సర్వత్రా ఉండేది. అది ఇప్పుడు మచ్చుకైనా ఎవరూ అనుకోవడం లేదు. అందుకే త్వరగా సంబంధిత అధికార యంత్రాంగం ప్రభుత్వం సముచిత రీతిలో భయాలను పోగొట్ట టమే కాకుండా నిర్మాణాత్మకంగా సాంకేతిక నైపుణ్యతతో విమానప్రయాణం సురక్షితం అన్నభావన కలిగించిననాడే ఆకాశంలో ప్రయాణీకులు విమానాల్లోహాయిగా ట్రావెల్ చేస్తారు. ●

# ఆమదాలవలస సుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కీలకం!

అప్పన్న గొనప

ఉత్తరాంధ్ర రైతాంగ చరిత్రలో ఆమదాలవలస షుగర్ ఫ్యాక్టరీ ప్రత్యేకమైన స్థానం కలిగి ఉంది. 1960లలో స్థాపితమైన ఈ పరిశ్రమ, చెరకు రైతులకు, కార్మికులకు ఉపాధి మాత్రమే కాకుండా గౌరవం, భద్రతను కూడా అందించింది. సమీపంలోనే చెరుకును ప్రాసెస్ చేసి తగిన ధరతో రైతులకు చెల్లింపులు అందించడం ద్వారా ఈఫ్యాక్టరీ గ్రామీణ జీవన ప్రమాణాలను మెరుగుపరిచింది. 1960-90లలో ఉత్తరాంధ్రలో వృద్ధి చెందుతున్న చెరకు సాగుతో పాటు, ఆమదాలవలస ఫ్యాక్టరీ సంవత్సరానికి లక్షల టన్నుల చెరుకును ప్రాసెస్ చేసింది. 1200 మందికి పైగా కార్మికులకు ఉద్యోగాలు ఇచ్చింది. 1990ల చివరి వరకు ఉత్తరాంధ్రలో 50లక్షల టన్నుల చెరుకు ప్రాసెసింగ్ సాధ్యమయ్యింది(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గణాంకాలు, 1995). ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు సుస్థిరతను కలిగించింది. వీటి ద్వారా స్థానిక వ్యాపారాలు, రవాణా రంగం కూడా అభివృద్ధి చెందాయి. కానీ, 1990లలో నుంచి పాలనా లోపాలు, అప్పుల భారం, రాజకీయ జోక్యాలు కారణంగా ఈ పరిశ్రమ ఆర్థిక కష్టాల్లో పడింది. రైతులకు చెల్లింపులు ఆలస్యమై నమ్మకం కోల్పోయింది. 2003లో ఫ్యాక్టరీ మూత పడటంతో ఉత్తరాంధ్రలో చెరుకు సాగు 2014 నాటికి 1.25లక్షల హెక్టార్ల నుండి 40,000 హెక్టార్లకు (సుమారు 68 తగ్గుదల) తగ్గింది. 2010 దశకంలో రాష్ట్రంలో 29 షుగర్ ఫ్యాక్టరీలు ఉండగా, ఇప్పుడు 5 ఫ్యాక్టరీలు మాత్రమే యాక్టివ్‌గా ఉన్నాయి. 2022-23లో షుగర్ కేన్ ప్రాసెసింగ్ 25 తగ్గడం, జగ్గెరి ఉత్పత్తి 38 క్షీణించడం ఈ పరిశ్రమ సంక్షోభాన్ని సూచిస్తుంది. అయితే ఇటీవల కూటమి ప్రభుత్వం పరిశ్రమ పునఃప్రారంభానికి రూ.300 కోట్ల నిధులు మంజూరు చేస్తామని, ప్రైవేట్ భాగస్వామ్యంతో ఆధునిక యంత్రాలు అమలు చేస్తామని ప్రకటన చేసింది. ప్రజలు ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారు. కానీ గతంలో ప్రభుత్వాలు హామీలు నెరవేర్చకపోవడం వల్ల ఆ సందేహాలు కూడా ఉన్నాయి. పునఃప్రారంభానికి ముందు మార్కెట్ పరిస్థితులు పూర్తిగా విశ్లేషించాలి. దేశీయ, అంతర్జాతీయ షుగర్ డిమాండ్, ధరల మార్పులను దృష్టిలో పెట్టుకుని వ్యూహాత్మక ఉత్పత్తి చేయాలి. రైతులకు కనీసం రూ.4500 టన్ను ధర హామీగా ఇవ్వాలి. చెల్లింపులు వేగంగా జరగాలంటే పారదర్శక వ్యవస్థను ఏర్పాటు చేయాలి. రైతులను ప్రాసెస్‌లో భాగస్వాములుగా చేర్చడం ద్వారా నమ్మకం పెరుగుతుంది. గతంలో పనిచేసిన 1200 కార్మికుల గ్రాట్యుటీ, పెన్షన్‌లు వెంటనే చెల్లించాలి. వారి అనుభవాన్ని




వినియోగించుకొని సలహాదారులుగా నియమించుకోవడం పరిశ్రమ విజయానికి దోహదం అవుతుంది. యువతకు శిక్షణా కేంద్రాలు ఏర్పాటుచేసి ఆధునిక యంత్రాలనిర్వహణ, నాణ్యత నియంత్రణలో నైపుణ్యాలు కల్పించాలి. స్థానికులకు ఉద్యోగాల్లో ప్రాధాన్యం ఇవ్వాలి. ఫ్యాక్టరీ పునరుద్ధరణతో గ్రామీణ వ్యాపారాలు, రవాణా రంగం, మార్కెటింగ్ సేవలు అభివృద్ధి చెందుతాయి. స్థానిక బ్యాంకులు, కో ఆపరేటివ్ సంస్థలు క్రియాశీలక మవుతాయి. ఇది గ్రామీణ ఆర్థికవ్యవస్థలో కొత్తశక్తిని నింపుతుంది. ఈ మార్గంలో ప్రభుత్వం పారదర్శకతతో వ్యవహరించాలి. ప్రతిరోజూ పురోగతి నివేదికలు, ప్రజలతో నేరుగా కమ్యూనికేషన్ అవసరం. రైతులు, కార్మికులు, అధికారుల మధ్య సమన్వయానికి ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయాలి. ప్రతి నిర్ణయం ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలి. అందువల్ల ఆమదాలవలస ఫ్యాక్టరీ పునఃప్రారంభం కేవలం ప్లాంట్ ఓపెనింగ్ కాదు -ఉత్తరాంధ్ర గ్రామీణ జీవనానికి వెలుగు. ఇది రైతుల, కార్మికుల ఆత్మగౌరవానికి ప్రతీక. ఇది ఒకసామాజిక బాధ్యత. ఈ నేపథ్యంలో, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం బాధ్యతగల దృష్టితో ముందుకు రావాలి. గత హామీలను కార్యరూపంలోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలి. కేవలం నిధుల మంజూరు మాత్రమే కాదు, వాటి వినియోగం ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలి. రైతులకు తక్షణ చెల్లింపులు, కార్మికుల బకాయిలు వెంటనే చెల్లించాలి. ●

# ప్రజావాక్కు



## మౌలిక వసతుల లోపం

హైదరాబాద్ వంటి ఆధునికనగరంలోనూ మానసిక ఆరోగ్యాన్ని పట్టనట్లు చూసే ధోరణి కొనసాగుతోంది. ఇటీవల ప్రచురించిన వార్త కథనం ప్రకారం, నగరంలో సుమారు 32శాతం మంది మానసిక ఆందోళనలకు లోనవుతున్నారు. అయితే వారికితగిన వైద్యసదుపాయాలు అందుబాటులో లేవు. ప్రభుత్వ ఆసుపత్రులు తీవ్రమైన భారం మోస్తున్నాయి. ఎర్రగడ్డ మానసిక ఆరోగ్య సంస్థ, ఉస్మానియా ఆసుపత్రిలో నిపుణుల కొరత, మౌలిక వసతుల లోపం తలెత్తుతోంది. ప్రైవేటు సేవలుఎంతో ఖరీదైనవిగా మారాయి. ఒక్కో సలహా సమావేశానికి రూ.500 నుంచి రూ.2000 వరకు ఖర్చవుతుండటంతో, మధ్య తరగతి కుటుంబాలకు అందుబాటులో ఉండడం లేదు. పాతబస్తీ, ఎమ్జెట్, బాలాపూర్ లాంటిప్రాంతాల్లో మానసిక ఆరోగ్యంపై మౌలిక అవగాహన కూడా లేదు. మానసిక సమస్యలను చాలామంది తప్పుడు విశ్వాసాలతో చూడటం వల్ల బాధితులు సమయానికి చికిత్స తీసుకోవడం లేదు.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## బీమా సౌకర్యం కల్పించాలి

ఉపాధి హామీ కూలీలకు ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన వర్తింపజేయాలి అన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం ఆహ్వానించదగింది. తెలంగాణలో మొత్తం 1 కోటి 10 లక్షల పని కార్డ్స్ ఉండగా వారిలో 55 లక్షల మంది ప్రతి రోజూ పనికి వెళ్తున్నారు అంటే ఈ 55 లక్షల మంది జీవితాలకు బీమా లభించబోతోంది అన్నది వాస్తవం. ఇక దీనికి చెల్లించాల్సిన మొత్తం ఏడాదికి 20 రూపాయలు మాత్రమే అందువల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఉండే పేద ప్రజలు సులువుగా బీమా పొందుతారు. పని చేసేటప్పుడు ప్రమాద వశాత్తు ఏమైనా జరిగిన భీమా లభించే అవకాశం ఉంటుంది.

- భారత అవినాష్, జనగామ

## లక్కపురుగుల నివారణ జరిగేనా?

తెలంగాణ రాష్ట్రంలో వరంగల్ జిల్లాలో నెక్కొండ మండల కేంద్రంలోని రైల్వే ట్రాక్ ప్రక్కన ఉన్న గోదాం నుండి నిత్యం వచ్చే లక్కాపురుగుల వలన చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలు లక్క పురుగుల వలన శరీరంపై దద్దుర్లు దురదలు శరీరం మంటలతో ఇబ్బందులు పడుతున్నారు.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

## చెత్తను ఉచితంగా తరలించాలి

గ్రేటర్ హైదరాబాద్ నగరంలో ఖాళీ స్థలంలో నగర నాగరికులు చెత్తనుపార వేస్తుంటారు. కాలనీలోని ట్రాన్స్‌ఫర్మర్ పార్కుల వద్ద ఇతర ఎక్కడ ఖాళీ స్థలం దొరికినా చెత్తను పారవేయడం ఒక ప్రక్రియగా కొనసాగుతున్నది. చెత్తను తరలించే వాహనదారులకు పైసలు చెల్లించలేక ఈ పని చేస్తుంటారు కొందరు. నిజంగా పైసలు లేక మరికొందరు ఎందుకు పైసలు చెల్లించాలనిఉద్దేశంతో మరికొందరు ప్రభుత్వమే భరించాలని ఉద్దేశంతో ఉంటున్నారు, అదేవిధంగా ఇళ్ల నిర్మాణం కోసం కూల్చివేసిన వ్యర్థాలు కూడా ఖాళీస్థలంలో రోడ్డు ప్రక్కన దర్శనమిస్తుంటాయి. రాష్ట్రప్రభుత్వం ఉచితంగా మంచినీటి సరఫరా, మహాలక్ష్మి పథకం క్రింద స్త్రీలకు ఉచిత బస్సు ప్రయాణము, ఇంకా ఇతర ఉచితంగా పథకాలు సేవలు అందిస్తున్నారు. కార్పొరేషన్ వారు చెత్తను ఆయా స్థలంలో పారవేయకుండా నిరోధించుటకు కొన్ని స్థలాలలో సిబ్బందిని నియమిస్తున్నారు. చెత్తను ఉచితంగా తరలించుటకు ఏర్పాటు చేసిన ఎడల ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుంది.

-దండంరాజు రాంచందర్ రావు,పాత బోయినపల్లి

## డైట్ బి.ఎడ్ కాలేజీలకు పూర్వ వైభవం

ప్రభుత్వ డైట్ బి.ఎడ్ కాలేజీల్లో లెక్చరర్ పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ విడుదల కొరకు కసరత్తు జరుగుతున్నది. గత కొంత కాలంగా డైట్ బి.ఎడ్‌కాలేజీల్లో అధ్యాపకులు అందుబాటులో లేకపోవడం వల్ల ఉపాధ్యాయ శిక్షణా కోర్సులు చేసే విద్యార్థులకు తరగతులు చెప్పేవారు లేకుండాపోయారు. గెస్ట్ లెక్చరర్‌పోస్టులు కొన్నిచోట్లఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో న్యాయం చేయలేకపోయారు. గతంలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు ప్రమోషన్స్ ప్రక్రియ ద్వారా డైట్ బి.ఎడ్ లెక్చరర్‌గా పదోన్నతులు కల్పించారు. ఇప్పుడురెగ్యులర్ అధ్యాపకుల కోసం నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయుటకు కసరత్తు జరగడం మంచి పరిణామం.

-రావుల రామ్మోహన్ రెడ్డి, హైదరాబాద్

## నిజాయితీకి పట్టం

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మంత్రిగా కేంద్ర విమానయాన శాఖ మంత్రిగా సేవలు అందించిన పూసపాటి అశోక గజపతి రాజు గోవా గవర్నర్గా నియమింపపడడం అభినందనీయం. ఏడుసార్లు ఎంఎల్ఏ గా ఎంపిగా రాష్ట్ర కేంద్ర మంత్రిగా సేవలు అందించి నిజాయితీకి ప్రతి రూపంగా ఎన్నోసేవలు చేసి గవర్నర్‌గా నియామకం కావడం తెలుగు ప్రజలకు గర్వకారణం.

-కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

మనవి

ఎడిట్ పేజీకి..


ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# భారత్ - కెనడా దౌత్య సంబంధాలు కొత్త మలుపు

యేచన్ చంద్రశేఖర్

అనూహ్యమైన నిర్ణయాలకు నిలయం అమెరికా విశ్వసనీయత లేని చైనా మధ్య చిక్కుకున్న కెనడాకు, భారత దేశంతో కలిసి ముందుకు సాగడం స్థిరమైన ప్రత్యామ్నాయంగా గోచరిస్తోంది. జీ7 శిఖరాగ్ర సమావేశం అనంతరం భారత్, కెనడాలు పరస్పర ప్రజాస్వామ్య విలువలు, చట్టపాలన పట్ల గౌరవం, సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రత సూత్రాలకు నిబద్ధతపై చేసిన ఉమ్మడి ప్రకటన ఇటీవలి సంవత్సరాల ఉద్రిక్తతలకు ఉపశమనంగాభావించవచ్చు. ఈ ఏడాది జూన్ 15 నుంచి మూడు రోజుల పాటు ఆల్బెర్టాలోని కననాస్కిస్‌లో జరిగిన జీ7 శిఖరాగ్ర సమావేశానికి భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని కెనడా ప్రధాన మంత్రి మార్క్ కార్నీ ఆహ్వానించడంతో భారత్, కెనడా సంబంధాలలో ఒక ముందడుగు పడింది. అప్పటి కెనడా ప్రధాని ట్రూడో ఆరోపణలు అసంబద్ధమైనవి, రాజకీయంగా ప్రేరేపితాలని ఖండించడంతో పాటు ఖలిస్తానీ ఉగ్రవాదులు తీవ్రవాదులకు ఆ దేశం ఆశ్రయం కల్పిస్తోందని, మనదేశ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటోందని వెంటనే ప్రత్యారోపణలతో తిప్పి కొట్టాం. తన ఆరోపణలకు మద్దతు ఇచ్చే ఏ ఆధారాలన్నీ అందించలేకపోయింది. కెనడియన్ సిక్కు కార్యకర్త హర్దీప్ సింగ్ నిజ్జర్‌ను జూన్ 2024లో బ్రిటిష్ కొలంబియాలో భారత ప్రభుత్వ ఏజెంట్లు హత మార్చారని కెనడా మాజీ ప్రధాని జస్టిన్ ట్రూడో సెప్టెంబర్ 2023లో చేసిన ఆరోపణ తర్వాత ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక దౌత్య సంబంధాలు స్తంభించాయి. మళ్లీ ఇన్నాళ్లకు ఇప్పుడు పునరుద్ధరణ దిశగా సాగే అవకాశాలు కనబడుతున్నాయి. 2025 జీ7 శిఖరాగ్ర సమావేశం సందర్భంగా పలు జీ7 సభ్య దేశాలు ప్రపంచంలోనే నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్న భారతదేశంతో సహకారాన్ని పెంపొందించుకున్న నేపథ్యంలో, జీ7 శిఖరాగ్ర సమావేశం కెనడాకు కూడా ఒక వ్యూహాత్మక అవకాశాన్ని అందించినట్లయ్యింది. అయితే, ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాల పునరుద్ధరణ మార్గం రెండు వైపులా జాతీయ భద్రతా సమస్యలతో ముడిపడి ఉంది. కెనడా విదేశీ జోక్యం అంతర్జాతీయ అణచివేత గురించి ఆందోళన చెందుతుండగా భారతదేశం కెనడాలో వేళ్లూనుకుంటున్న ఖలిస్తానీ ఉగ్రవాదం గురించి ఆందోళనచెందుతోంది. అనిశ్చితి, అనైకృత నేపథ్యంలో, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కెనడా పర్యటన ద్వైపాక్షిక సంబంధాలలో అనూహ్యమైన స్వాగతించదగిన మలుపుకు తెరలేపింది. మాజీ కెనడా ప్రధానిజస్టిన్ ట్రూడో పదవీకాలంలో సుదీర్ఘకాలం కొనసాగిన దౌత్యపరమైన ఒత్తిడి తర్వాత ఈ మార్పు రావడం హర్షించదగ్గ పరిణామం. ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాల పునరుద్ధరణ మారుతున్న ప్రపంచ ఆర్థిక దృశ్యానికి, ముఖ్యంగా



గ్లోబల్ సౌత్ పెరుగుతున్న ప్రాబల్యానికి సంకేతంగా నిలుస్తాయి. రెండు దేశాలు తమ విదేశాంగ విధానాల పునఃమూల్యాంకానికి సిద్ధమవుతున్న తరుణంలో భారతదేశంతో కెనడా సంబంధాలు మరింత ప్రాముఖ్యతను సంతరించుకుంటాయి. రెండు దేశాలు కూడా తమ తమ హైకమిషనర్లను పునర్నియమించడం, సీనియర్ మంత్రిత్వ కార్యనిర్వాహక స్థాయి కార్యకలాపాలను పునఃప్రారంభించడంతో పాటు సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందానికి దారితీసే సహకార రంగాలను గుర్తించడం లాంటి నిర్ణయాలు ద్వైపాక్షిక సంబంధాలకు శుభసూచకం. భారత్‌లో కెనడా సంబంధాలను పునఃపరిశీలిస్తానని ప్రధానమంత్రి మార్క్ కార్నీ ఎన్నికలకు ముందు చేసిన వాగ్దానాన్ని అమలులో కెనడా ప్రధాని తీసుకున్న ఈనిర్ణయానికి కెనడాలోని కొన్ని వర్గాల నుండి వ్యతిరేకత వ్యక్తమవుతోంది. కార్నీ ఈ నిర్ణయంతో కెనడా దీర్ఘకాలిక భౌగోళికఆర్థిక వ్యూహం అభివృద్ధి చెందడంతోపాటు భారతదేశంతో సంబంధం ద్వైపాక్షికంగా, ప్రత్యేకించి ఇండో పసిఫిక్ క్షేత్రంలో ఒక కీలకమైన అంశంగా మారే అవకాశం ఉంది. ఈ ఏడాది శిఖరాగ్ర సమావేశంలో జీ7 స్వభావంలో కొంత మార్పు కనిపించింది. కీలకమైన అంతర్జాతీయ సమస్యలపై జీ7 సభ్యులు, అమెరికా మధ్య గణనీయమైన అంతరాలను ఈ సమావేశం వెల్లడిచేసింది. ఉక్రెయిన్‌పై ఏకీకృత విధానాన్ని కొనసాగించలేని పరిస్థితి గత ప్రకటనను ఉపసంహరించుకొంది. దౌత్యంలో మాత్రమే కాకుండా, ఆర్థిక భద్రతా నిబద్ధతలలో కూడా అమెరికా నిరంతర మద్దతు ఆవశ్యకతను తేటతెల్లం చేసింది. అంతేకాదు, అర్థవంతమైన చర్చలు వ్యూహాత్మక కార్యాచరణకు గ్లోబల్ సౌత్ దేశాలైన భారత్, బ్రెజిల్, మెక్సికో దక్షిణాఫ్రికాల ఉనికి అత్యంత కీలకం అనే సంకేతం అందించింది. మునుపటి 'జీ8'నుండి రష్యాను తొలగించడం ఒక వ్యూహాత్మక తప్పిదమని ట్రంప్ చేసిన ప్రకటన ఉక్రెయిన్‌లో రష్యా యుద్ధంపై ఉద్రిక్తతలను పెంచింది. గాజాలో కాల్పుల విరమణతో సహా శత్రుత్వాలను తగ్గించాలని' పిలుపునిచ్చే ప్రకటనను జీ7 ఆమోదించినప్పటికీ, ఇలాంటి ప్రకటనలు ఏకాభిప్రాయ సాధనలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా, ప్రపంచ సప్లై అండ్ చైన్ వ్యవస్థలలో కీలకమైన శక్తిగానే కాకుండా ఇండోపసిఫిక్ భద్రతలో కీలక పాత్ర పోషించే దేశంగా, భారతదేశం ప్రధాన జీ7 చర్చలకు దూరంగా ఉండటంవల్ల అనేక ఫలితాలు అర్థరహితంగా ఉంటాయన్న ఒక వాస్తవం బయటకొచ్చింది. గ్లోబల్ సౌత్ దేశాలుగా పరిగణించబడే భారతదేశం, బ్రెజిల్, మెక్సికో దక్షిణాఫ్రికా చేరికతో అర్థవంతమైన చర్చలు సాధ్యమనే సంకేతం కూడాపంపింది. ఒకప్పుడు ఏకాభిప్రాయం గల సంపన్న ప్రజాస్వామ్య దేశాలక్లబ్‌గా ఉన్న జీ7పరిస్థితి ఇప్పుడు భిన్నంగా ఉంది. ఈ సమూహం భవిష్యత్ ఔచిత్యం దాని అంతర్గత ఐక్యతను కొనసాగించే సామర్థ్యంపై మాత్రమే కాకుండా, ప్రపంచంలోనే నాల్గవ ఆర్థిక శక్తిగా ఎదుగుతున్న భారతదేశంతో కలిసి పనిచేయడంతోపాటు ఎజెండాను రూపొందించడానికి దానిసంసిద్ధతపై కూడా ఆధారపడి ఉంటుంది. జీ7 శిఖరాగ్ర సమావేశం భారత్, కెనడా సంబంధాలలో ఒక కొత్త అధ్యాయానికి తెరలేపింది. హైకమిషనర్లను పునరుద్ధరించడానికి వాణిజ్యం ఇతర రంగాలలో సహకారాన్ని ఇచ్చిపుచ్చుకునేందుకు ఇది మార్గం సుగమం చేసింది. ●

# 21 నుంచి వర్షాకాల పార్లమెంటు



## 8 కీలక బిల్లులు ప్రవేశపెట్టనున్న ప్రభుత్వం

### పహాల్గాం, ఆపరేషన్ సిందూర్, ఓటర్ల సవరణలపై విపక్షాల ఫోకస్

**న్యూఢిల్లీ, జూలై 16:** పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ఈనెల 21వ తేదీనుంచి ప్రారంభం కానున్న తరుణంలో వచ్చే ఆదివారం రోజున అఖిలపక్ష సమావేశం నిర్వహించనున్నట్లు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్‌జోషి తెలిపారు. ఈనెల 21వ తేదీనుంచి వచ్చేనెల 21వ తేదీవరకూ వర్షాకాల సమావేశాలు జరుగుతాయి. ఈ సమావేశాల్లో మొత్తం 8 బిల్లులు ప్రవేశ పెట్టి ఆమోదింప చేసుకో వాలని అధికార పక్షం చూస్తోంది. మొత్తం 21 సార్లు సమావేశాలు జరుగు తాయని అంచనా.

అధికార విపక్షాల మధ్య ఈసారి సమావేశంలో కూడా వాదోపవాదాలు వాడివేడిగానే జరిగే అవకాశాలున్నాయి. ఎన్నికల సంఘం బీహార్ ఎన్నికల తరుణంలో ప్రత్యేక సవరణలకు ఆదేశించడాన్ని కాంగ్రెస్, ఆర్జేడీలు వ్యతిరేకిసున్నాయి. అయితే ఎన్నికల సంఘం వీటిని పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ కోసమే చేస్తున్నట్లు ప్రకటించింది.ప్రస్తుతం ఈ అంశం సుప్రీంకోర్టు పరిధిలోఉంది. అలాగే ఢిల్లీ హైకోర్టు జడ్జి జస్టిస్ యశ్వంత్‌వర్మ పదవీచ్యుతిపైనా చర్చలుజరిపే అవకాశం ఉంది. ఆయన ఇంట్లో నోట్లకట్టలు లభించిన కేసుకు సంబంధించి సుప్రీం చీఫ్‌జస్టిస్ గతంలోనే నివేదిక ఇచ్చారు. ఇక పహాల్గాంవ్ ఉగ్రదాడిపైనా, ఆపరేషన్ సిందూర్‌పైనా ప్రత్యేక చర్చలు జరపాలని ప్రతి పక్షాలు పట్టుబడుతున్నాయి. ఇక అధికారపక్షం పరంగా కొత్త ఆదాయపు పన్నుసవరణబిల్లును ఈసమావేశంలో ప్రవేశ పెట్టాలనిచూస్తోంది. గత సమావేశాల్లో ఈ బిల్లును జెపిసి పరిశీలనకు పంపించారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ సమావేశాల్లోనే పాతచట్టం స్థానంలో సవరణ లతో కొత్తచట్టం ఉంటుందని, సరళీకృత విధా నంలో ఐటిఆర్ దాఖలుకు వీలుకల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశాల్లో బిల్లు పాస్ అయితే 2026 ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి అమలుకు వస్తుంది. అలాగే ఆర్థిక సంవత్సరం స్థానంలో పన్ను సంవత్సరంగా వినియోగించాలన్న ప్రతి పాద నలు. వంటివి ఈ బిల్లులో ఉన్నాయి. ట్యాక్స్ ఇయర్ అంటే ఆ యేడాది ఆర్జించిన ఆదాయంపై పన్నుఅని అర్థం వస్తుంది. అలాగే జాతీయ క్రీడా విధానం, సుపరిపాలన బిల్లు, నేషనల్ యాంటీ డోపింగ్ సవరణ బిల్లు మైన్స్ అండ్‌మినరల్స్ సవరణ బిల్లులు వంటివి ఈ సమావేశాల్లో ప్రవేశపెడుతున్నారు. మణిపూర్ గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ సవరణ బిల్లు, జన్‌విశ్వాస్ సవరణ కేటాయింపుల బిల్లు, ఐఐఎం సవరణ బిల్లు, పన్నులవ్యవస్థ సవరణ బిల్లులు మొత్తం ఈ సమావేశాల్లోనే ఆమోదింప చేసుకోవాలని ఎన్డీయే పక్షాలు యోచిస్తున్నాయి. మొత్తంగాచూస్తే ఎన్డీయే పక్షం ఈ సమావేశాల్లో 8 కీలక బిల్లులను ఆమోదింప చేసుకోవాలనిచూస్తోంది. అన్నింటికంటే ముఖ్యంగా జెపిసికి నివేదించిన కొత్త ఆదాయపు పన్నుచట్టం పైనే ఎన్డీయే ఫోకస్ పెంచింది.



## వారానికి 100 గంటలు పనిచేసే ప్రధాని మోడీ

### ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి

**న్యూఢిల్లీ, జూలై 16:** పనిగంటలపై కొంతకాలంగా దేశంలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో వారంలో 100 గంటలు పనిచేసే వ్యక్తి ప్రధాని మోడీ మాత్రమేనని ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకులు నారాయణమూర్తి అభిప్రాయపడ్డారు. ఎంపి తేజస్వి సూర్య ఈ విషయాన్ని వెల్లడించారు. నారాయణమూర్తితో కలిసి విమానంలో ప్రయాణించగా తమ మధ్య పని గంటలపై చర్చ జరిగినట్లు వెల్లడించారు. ముంబయి నుంచి బెంగళూరుకు తిరిగి వెళుతుండగా నారాయణ మూర్తితో కలిసి విమానంలో ప్రయాణించినట్లు తేజస్వి ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. తమ మధ్య ఎంతో స్పూర్తిదాయకమైన సంభాషణ జరిగిందన్నారు. భారత ఐటి సేవల రంగానికి నారాయణ మూర్తి మార్గదర్శకత్వం వహించి దానిని ప్రపంచశక్తి కేంద్రంగా మార్చారన్నారు. ఇన్ఫోసిస్ లక్షలాది మంది మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు కారణమవుతుందన్నారు. ఈ సందర్భంగా ఎఐ, నైతిక విలువలు తదితర అంశాల గురించి కూడా తమ మధ్య చర్చకు వచ్చాయని తెలిపారు. కాగా మీరు చెప్పిన వారానికి 70 గంటలు పని చేయడానికి ప్రయత్నిస్తున్నా అని నారాయణమూర్తితో సరదాగా చెప్పానని తేజస్వి పేర్కొన్నారు. అందుకు నాకు తెలిసి వారానికి 100 గంటలు పనిచేసే వ్యక్తి ఒక్క ప్రధాని నరేంద్రమోడీ మాత్రమే అని ఆయన బదులిచ్చారని తెలిపారు. ప్రపంచదేశాలతో పోటీపడాలంటే భారత్‌లోని యువత వారానికి 70 గంటలపాటు పనిచేయాలని నారాణమూర్తి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. కొందరు దీన్ని సమర్థించగా మరికొందరు వ్యతిరేకించారు. వారానికి 90 గంటల పాటు పని చేయాలంటూ ఎల్ అండ్ టి చైర్మన్ ఎస్.ఎన్ సుబ్రహ్మణ్యన్ చేసిన వ్యాఖ్యలు చర్చకు దారితీశాయి.




## ఇస్లామిక్ విద్యా బోధనలో తప్పేముంది? సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, జూలై 16:** ఎంఐఎం పార్టీ గుర్తింపును రద్దు చేయాలన్న ఓ పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ మేరకు ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. తిరుపతి నరసింహా మురారి అనే వ్యక్తి తరఫున దాఖలైన ఈ పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జయ్‌మాల్యా బాగ్చిలతో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది. పిటిషనర్ తరఫున విష్ణుశంకర్‌జైన్ అనే న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. ఎంఐఎం పార్టీ ముస్లింలలో ఇస్లామిక్ విద్యను పెంపొందిస్తామని, షరియా చట్టం పట్ల అవగాహన పెంచుతామని చెబుతోందని అభ్యంతరం వ్యక్తంచేశారు. దీనికి ధర్మాసనం స్పందిస్తూ 'దీంట్లో తప్పేముంది? ఇస్లామిక్ విద్యను బోధించటం తప్పేమీకాదు. మరిన్ని రాజకీయపార్టీలు ఇలా విద్యాసంస్థలను ఏర్పాటు చేస్తే మేంస్వాగతిస్తాం' అని వ్యాఖ్యానించింది. దీనిపై న్యాయవాది స్పందిస్తూ.. వేదాలు, ఉపనిషత్తులు, పురాణాలను నేర్పించటానికి హిందూ పేరుతో తాను ఒక రాజకీయ పార్టీ పెడతానంటే ఎన్నికల సంఘం అంగీకరించదని, ఇది వివక్షేనని అన్నారు. దీనికి ధర్మాసనం బదులిస్తూ.. 'వేదాలు, ఉపనిషత్తులు బోధించటానికి ఇసి అభ్యంతరం చెబితే సంబధిత వేదికలపై ఫిర్యాదు చేయండి. చట్టం తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటుంది' అని స్పష్టం చేసింది. ఒక మతపరమైన చట్టానికి రాజ్యాంగం రక్షణ కల్పిస్తున్నప్పుడు ఆ మతపరమైన చట్టాన్ని తాము బోధిస్తామని ఏదైనా రాజకీయపార్టీ చెబితే అందులో అభ్యంతరాలు ఉండక్కర్లేదని తెలిపింది. ఇక, దేశంలోని మైనారిటీల హక్కులకు రాజ్యాంగం కొన్ని రక్షణలు కల్పించిందని, ఆ రక్షణల అమలుకోసం పనిచేస్తామని ఎంఐఎం రాజ్యాంగం స్పష్టం చేస్తోందని పేర్కొంది. సమాజం శ్రేయస్సు కోసం కృషిచేస్తామని హామీ ఇచ్చినప్పటికీ సమాజంలో మతపరమైన చిచ్చు రేపే పనులు చేసేపార్టీలు, అభ్యర్థులు ఉండే అవకాశం ఉందని ధర్మాసనం పేర్కొంది. కొన్ని పార్టీలు కులంపై ఆధారపడి రాజకీయాలు చేస్తున్నాయని, ఇది సమాజానికి ప్రమాదకరమని తెలిపింది.

## భారత్ నౌకాదళ అమ్ములపొదిలో కొత్త అస్త్రాలు!



**న్యూఢిల్లీ, జూలై 15:** భారత నౌకాదళం అమ్ముల పొదిలో అణు, జీవ, రసాయన ప్రమాదాలను సైతం గుర్తించి, అరికట్టే వ్యవస్థలు వచ్చి చేరాయి. స్వదేశీ పరిజ్ఞానంతో అత్యంత ఆధునిక సాంకేతికతను వినియోగించి రూపొందించిన ఆరు రక్షణ వ్యవస్థలను నౌకాదళానికి డిఆర్‌డివో అందించింది. వీటిలో అణు, జీవ, రసాయన రక్షణ వ్యవస్థలు ఉన్నాయని, ఇవి వ్యూహాత్మక జాతీయ భద్రతలో అత్యంత కీలక పాత్ర పోషిస్తాయని డిఆర్‌డివో వెల్లడించింది. అదే విధంగా నౌకాదళ సిబ్బంది గుణాత్మక అవసరాలకు ఇవి ఎంతగానో తోడ్పడనున్నాయని తెలిపింది. ఈ వ్యవస్థలను నౌకాదళ ప్రధాన కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో అడ్మిరల్ శ్రీరాం అముర్‌కు డిఆర్‌డివో చైర్మన్, డిడిఆర్‌డి సెక్రటరీలు అందించారు. గామా రేడియేషన్ ఏరియల్ సర్వైవలెన్స్ సిస్టమ్‌లో తేలికపాటి గామా రేడియేషన్ మాడ్యూల్‌ను వినియోగించి రూపొందించిన ఈ వ్యవస్థ అణు స్థావరాలు, రేడియేషన్ ఉన్న ప్రాంతాల్లో సైతం వైమానిక రేడియలాజికల్ నిఘా వ్యవస్థను ఏర్పాటు చేస్తుంది. ఎన్విరాన్‌మెంటల్ సర్వైవలెన్స్ వెహికల్ ప్రమాదకర వాతావరణాల్లో కూడా అణు, జీవ, రసాయన ఆయుధాలను, దాడులను గుర్తిస్తుంది. వెహికల్ రేడియలాజికల్ కంటామినేషన్ మానిటరింగ్ సిస్టమ్ (వీఆర్‌సీఎంఎస్) అయితే అణుకలుషిత, రేడియలాజికల్‌గా ప్రమాదకరమైన వాతావరణ పరిస్థితుల్లో పనిచేసే వాహనాలు, సిబ్బందిపై రేడియేషన్ ప్రభావాన్ని గుర్తిస్తుంది. అదేవిధంగా సర్వే చేసేందుకు ఉపయోగపడుతుంది.
అండర్ వాటర్ గామా రేడియేషన్ మానిటరింగ్ సిస్టమ్‌తో నీటి అడుగున గామా రేడియేషన్ స్థాయిలను అంచనా వేసి, డేటా బేస్ స్టేషన్‌కు చేరవేస్తుంది. పోర్టులు, తీరప్రాంతాలు, నేవీ కార్యకలాపాల్లో భద్రతకు దోహదపడుతుంది. ఇక డర్ట్ ఎక్స్‌ట్రాక్టర్ అండ్ క్రాస్ కంటామినేషన్ మానిటర్ సాయంతో ప్రమాదకర పదార్థాలను బదిలీ చేసే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. జీవ, రసాయన, రేడియాలజీ ప్రమాదం ఉన్న ప్రాంతాల్లో ఇది ఉపయోగపడుతుంది. పాదరక్షల నుంచి కూడా కలుషితాలను సంగ్రహిస్తుంది. చివరిగా ఆర్గాన్ రేడియాక్టివిటీ డిటెక్షన్ సిస్టమ్‌ను ఏర్పాటుచేయడంవల్ల మానవ అవయవాలలో రేడియోధార్మికత స్థాయిలను గుర్తిస్తుందని డిఆర్‌డిఒ విశ్లేషించింది.

## బస్సులోనే ప్రసవం.. బిడ్డను బయటికి విసిరేసిన తల్లి

**ముంబయి,జూలై 16:** మహారాష్ట్రలో అత్యంత అమానవీయ ఘటన చోటుచేసుకుంది. బస్సు ప్రయాణంలో ఓ బిడ్డకు జన్మనిచ్చిన యువతి.. ఆ పసికందును కిటికీలో నుంచి బయటకు విసిరేసింది. దీంతో గాయాలపాలైన ఆ పసికందు అక్కడికక్కడే చనిపోయింది. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు బస్సును ఆపి తనిఖీ చేశారు. పందొమ్మిదేళ్ల యువతిని, ఆమెతో పాటు ఉన్న యువకుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పర్భణికి చెందిన రితిక ధీరే, అల్తాఫ్ షేక్‌లు కొంతకాలంగా పూణేలో జీవిస్తున్నారు. ఈ క్రమంలో రితిక గర్భం దాల్చింది. తాజాగా సోమవారం రాత్రి నిండు గర్భిణి రితికతో అల్తాఫ్ పర్భణి బయలుదేరాడు. స్లీపర్‌కోచ్‌లో రాత్రంతా ప్రయాణించారు. తెల్లవారుజామున రితికకు పురుటి నొప్పులు ప్రారంభమయ్యాయి. పత్రి సేలురోడ్డులో ప్రయాణిస్తుండగా బస్సులోనే బిడ్డకు జన్మనిచ్చింది. పుట్టిన బిడ్డను అల్తాఫ్ ఓ గుడ్డలో చుట్టి కిటికీలో నుంచి బయటకు విసిరేశాడు. బస్సులో నుంచి ఏదో వస్తువు పడడం చూసిన స్థానికుడు దగ్గరికి వెళ్లి పరిశీలించాడు. అందులో పసిబిడ్డను చూసి వెంటనే పోలీసులకు ఫోన్ చేశాడు. విషయం తెలిసిన వెంటనే స్పందించిన పోలీసులు ఆ బస్సును ఆపి రితిక, అల్తాఫ్ లను అదుపులోకి తీసుకున్నారు.తాము భార్యాభర్తలమని, బిడ్డను పెంచే స్తోమత లేకపోవడం వల్లే ఈ పని చేశామని అల్తాఫ్ చెప్పుకొచ్చాడు. అయితే, వారిద్దరూ భార్యాభర్తలు అనేందుకు ఎలాంటి ఆధారం చూపలేకపోయాడని పోలీసులు తెలిపారు.

## క్షమాబిక్ష ప్రశ్నేలేదు.. శిక్షపడాల్సిందే!



### మృతుడి సోదరుడు అబ్దుల్ ఫత్తా మెహదీ

### కేరళ నర్సు నిమిషప్రియ కేసు రోజుకో మలుపు

**న్యూఢిల్లీ, జూలై 16 :**యెమెన్‌లో మరణశిక్ష ఎదుర్కొంటున్న కేరళ నర్సు నిమిష ప్రియ కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. బుధవారం అమలు కావాల్సిన ఉరిశిక్ష తాత్కాలికంగా వాయిదా పడటంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. బాధిత కుటుంబాన్ని బ్లడ్ మనీకి ఒప్పించేందుకు సమయం చిక్కిందని అంతా భావించారు. కానీ, అంతలోనే మృతుడి సోదరుడు అబ్దుల్ ఫత్తా మెహదీ బాంబు పేల్చాడు. నేరానికి క్షమాపణ అంటూ ఉండదని, చేసిన తప్పుకు నిమిషకు శిక్ష పడాల్సిందేనని ఫేస్ బుక్ వేదికగా పోస్ట్ చేశారు. బుధవారం శిక్ష అమలు తాత్కాలికంగా నిలిపేసిన అనంతరం మృతుడి సోదరుడు ఫేస్ బుక్‌లో ఇలా పోస్ట్ చేశాడు. ఈ వాయిదాను మేం ఊహించలేదు.
మా కుటుంబం రాజీ కుదిర్చేందుకు చేసిన ప్రతిపాదనలు అన్నింటినీ తిరస్కరించింది. ఈ ప్రయత్నాలు మాకు కొత్తేమీ కావు. ఎన్ని విధాలా ఒత్తిడిచేసినా మేం అభిప్రాయాన్ని మార్చుకోం. బ్లడ్ మనీకి అంగీకరించే ప్రసక్తేలేదు. నా సోదరుడిని హత్య చేసిన ఆమెకు ఉరిశిక్ష పడితీరాల్సిందే. క్షమాపణ అనే మాటే లేదు. మాకు కావాల్సింది డబ్బు కాదు. న్యాయం అని స్పష్టం చేశారు. భారతీయ మీడియా దోషిగా నిరూపితమైన నిమిషను బాధితురాలిగా చిత్రీకరిస్తోందని మండిపడ్డారు.
యెమెన్ ప్రభుత్వం నిమిష ప్రియ మరణశిక్షను తాత్కాలికంగా వాయిదా వేయడంపై మృతుడు తలాల్ అదిబ్ మెహది కుటుంబం తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తోంది. డబ్బుతో పోయిన ప్రాణానికి వెలకట్టలేరని మాకు న్యాయం కావాలని పట్టుబడుతోంది. యెమెన్ చట్టం ప్రకారం, మరణించిన వ్యక్తి కుటుంబం నిందితులను క్షమించి పరిహారానికి అంగీకరిస్తే శిక్షను రద్దు చేయవచ్చు. అందుకే ఈ విషయమై చాలా కాలం నుంచి భారత ప్రభుత్వం యెమెన్ స్థానిక జైలు అధికారులు, ప్రాసిక్యూటర్‌తో నిరంతర చర్చలు జరుపుతోంది. మరో పక్క మత గురువు కాంతాపురం ఎపి అబూబకర్ ముస్లియార్ మృతుడి కుటుంబంతో క్షమాధనానికి ఒప్పుకునేందుకు తీవ్ర చర్చలు జరిపారు. నిమిష కుటుంబం బాధిత కుటుంబానికి ఒక మిలియన్ డాలర్ల (దాదాపు రూ.8.6కోట్ల) క్షమాధనం ఇచ్చేందుకు సిద్ధమైన సంగతి తెలిసిందే.

## సంక్షిప్తంగా

### సిరియా సైనిక కేంద్ర కార్యాలయంపై ఇజ్రాయెల్ దాడి



**దమాస్కస్,జూలై 16:** సిరియా రాజధాని దమాస్కస్‌లోని సైనిక ప్రధాన కార్యాలయంపై ఇజ్రాయెల్ సైన్యం దాడులు నిర్వహించింది. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. తమ రక్షణ శాఖ కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ దాడి చేసిందని సిరియన్ సైనిక వర్గాలుకూడా ధృవీకరించాయి. సిరియాలోని స్వెయిదా ప్రాంతంలో స్థానిక మిలీషియాల మధ్య జరిగిన సాయుధ ఘర్షణలో 100 మంది ప్రాణాలు కోల్పోయారు. మైనార్టీ షియా తెగకు చెందిన డ్రూజ్ మిలీషియాకు, సున్ని బెడ్విన్ తెగలకు మధ్య ఆదివారం ఘర్షణ జరిగింది. డ్రూజ్ జాతికి చెందిన ఒక కూరగాయల వ్యాపారిని కొందరు సాయుధులు దోచుకోవడంతో సమస్య ప్రారంభమైందని అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స్ సంస్థ తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా సుమారు 10లక్షల మంది డ్రూజ్ జాతీయులు ఉన్నారు. అందులో సగంమంది సిరియాలో ఉన్నారు. మిగిలినవారు ఇజ్రాయెల్, లెబనాన్ దేశాల్లో నివసిస్తున్నారు.

### ఎస్‌సిఓ శిఖరాగ్ర సదస్సుకు ప్రధాని చైనా పర్యటన

**న్యూఢిల్లీ,జూలై 16:** ప్రధాన మంత్రి నరేంద్రమోడీ త్వరలో చైనాలో పర్యటించనున్నట్లు తెలుస్తోంది. వచ్చే నెలలో జరుగనున్న షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్ శిఖరాగ్ర సదస్సుకు మోడీ హాజరవుతారని విశ్వసనీయ వర్గాల కథనం. 2020లో తూర్పు లద్దాఖ్‌లోని గల్వాన్ లోయలో సైనికుల మధ్య ఘర్షణతో చైనాభారత్ మధ్య దౌత్య సంబంధాలు స్తంభించిన అనంతరం చైనాలో మోడీ పర్యటించనుండటం ఇదే ప్రథమం. అయితే మోడీపర్యటనను అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది. తియాంజిన్ వేదికగా షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్ సదస్సు ఆగస్టు 31సెప్టెంబర్ 1 తేదీల్లో జరుగనుంది. రష్యా అధ్యక్షుడు వ్లాడిమిర్ పుతన్, ఎస్‌సిఒ సభ్య దేశాల నేతలు కూడా ఈ సదస్సుకు హాజరుకానున్నారు. కాగా, చైనా పర్యటనలో భాగంగా దేశాధ్యక్షుడు జిన్‌పింగ్‌తో మోడీ ద్వైపాక్షిక చర్చలు జరిపే అవకాశం ఉంది.

### గాజాపై ఇజ్రాయెల్ దాడిలో 93 మంది మృతి

**గాజా, జూలై 16:** గాజాపై ఇజ్రాయెల్ జరిపిన దాడిలో కుటుంబాలకు కుటుంబాలే హతమయ్యాయి. పాలస్తీనా లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడితో పాటు మరో కుటుంబంలోని 19 మంది మరణించారు. ఈ దాడుల్లో మొత్తం 93 మంది మృతి చెందారు. 278 మందికి గాయాలయ్యాయి. వీరిలో పిల్లలు, మహిళలే అధికంగా ఉన్నారు. ఉత్తర షాటీ శరణార్థ శిబిరంపై జరిగిన దాడిలో 68 ఏళ్ల హమాస్ సభ్యుడు, పాలస్తీనా లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడు అయిన మహ్మద్ ఫరాజ్ అల్ గౌల్ మృతి చెందారు. ఆయనతోపాటు అక్కడే ఉన్న భార్యాభర్తలతో పాటు వారి ఆరుగురు పిల్లలు మరణించారు. గాజా సిటీ టెల్‌అల్ హవాలోని ఒక ఇంటిపై జరిగిన భీకర దాడిలో ఒకే కుటుంబానికి చెందిన 19 మంది మృతి చెందారు. ఇందులో 8 మంది మహిళలు, ఆరుగురు చిన్నారులున్నారు. ఇదే ప్రాంతంలోని మరో టెంట్ ఆవాసంపై జరిగిన దాడిలో భార్యాభర్తలు, వారి ఇద్దరు పిల్లలు మరణించారు.

### పార్లమెంటు కేంటీన్‌లో ఎంపిలకు పసందైన రుచులు

**న్యూఢిల్లీ,జూలై 16:** పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో ఎంపీలకు కొత్త ఆహార మెనూ అందుబాటులోకి రానుంది. ఎంపీలకు రాగి మిల్లెట్ ఇడ్లీ, జవార్ ఉప్మా, పెసర పప్పు దోశ, చేపల వేపుడు, ఇతరత్రా ప్రత్యేక వంటకాలను అందించనున్నారు. తక్కువ కార్బోహైడ్రేట్లు, సోడియం, కేలరీలు, ఎక్కువ ఫైబర్, ప్రొటీన్లతో రుచికరంగా, పోషకాలతో కూడిన ఫుడ్‌ను ఎంపీలకు వడ్డించేందుకు పార్లమెంటు క్యాంటీన్ రెడీ అవుతోంది. ఆగస్టు 12 వరకు దాదాపు 21 రోజుల పాటు ఉభయసభలు సమావేశం కానున్నాయి. ఆగస్టు 12 నుంచి 18 వరకు రక్షాబంధన్, స్వాతంత్ర్య దినోత్సవ విరామం ఉంటుంది. ఎంపీల మెనూలో మార్పులుచేసారు. ఈ సారి సెషన్ వేళ ఎంపీలకు రుచికరమైన, పోషకాహారమైన వంటకాలను అందించాలని పార్లమెంటు క్యాంటీన్‌కు లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా సూచనలు చేశారు. ఎంపీల సౌకర్యార్థం పలు రకాల వంటకాల తయారీని పునరుద్ధరించాలని ఆయన నిర్దేశించారు. అందుకే ఉభయ సభల ఎంపీల కోసం పార్లమెంటు క్యాంటీన్ కొత్త మెనూను తయారు చేసింది. నోరూరించే కూరలు, వీలైనన్ని ఎక్కువ వెరైటీలతో కూడిన థాలీలు, మిల్లెట్‌లతో కూడిన వంటకాలు, ఫైబర్ పుష్కలంగా ఉండే సలాడ్‌లు, ప్రొటీన్లతో కూడిన సూప్‌లను ఎంపీలకు అందించనున్నారు.

## నిన్నటితరం ఆయుధాలతో ఆధునిక యుద్ధాలు చేయలేం..

### సిడిఎస్ అనిల్‌చౌహాన్

**న్యూఢిల్లీ:** భారతదేశం తన రక్షణ సామర్థ్యాలను తక్షణం ఆధునీకరించాల్సిన అవసరం ఉందని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సిడిఎస్) జనరల్ అనిల్ చౌహాన్ అన్నారు. రేపటి టెక్నాలజీని ఉపయోగించి ఈరోజు యుద్ధం చేయాల్సి ఉంటుందని, నిన్నటి ఆయుధాలతో నేడు యుద్ధం చేసి గెలవలేమని వ్యాఖ్యానించారు. న్యూఢిల్లీలో బుధవారంనాడు జరిగిన యూఏవీ, కౌంటర్‌అన్‌మ్యాన్డ్ ఏరియల్ సిస్టమ్స్ (సియూఏఎస్) స్వదేశీకరణ వర్క్‌షాప్‌లో అనిల్ చౌహాన్ మాట్లాడుతూ, ఇవాళ్టి అధునాతన యుద్ధంలో అత్యాధునిక సాంకేతికతకు ప్రాధాన్యత పెరుగుతోందని చెప్పారు. నిన్నటి ఆయుధాలతో ఇవాళ యుద్ధంలో గెలవలేమన్నారు.
మన వ్యూహాత్మక మిషన్లకు కీలకమైన సాంకేతికత కోసం విదేశాలపై ఆధారపడటం తగ్గించుకోవాలని సూచించారు. దిగుమతి చేసుకున్న టెక్నాలజీపై ఆధారపడితే మన సంసిద్ధత దెబ్బతింటుదన్నారు. ఇందువల్ల స్వదేశీ సాంకేతికతను త్వరితగతిన అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉంటుదని చెప్పారు. మేలో జరిగిన ఆపరేషన్ సిందూర్‌ను ప్రస్తావిస్తూ, సరిహద్దుల వెంబడి నిరాయుధ డ్రోన్లు, మందుగుండు సామగ్రిని పాకిస్థాన్ మోహరించిందని, దాదాపు అన్నింటినీ సమర్థవంతంగా నిర్వీర్యం చేశామని అనిల్ చౌహాన్ చెప్పారు. యూఎఐల వల్ల భారత సైన్యానికి కానీ, పౌరుల మౌలికి సదుపాయలకు కానీ ఎలాంటి నష్టం జరగలేదని వివరించారు.

## ఐదేళ్లు దాటిన పసిపిల్లల ఆధార్ అప్‌డేట్ తప్పనిసరి




**న్యూఢిల్లీ,జూలై 16:** భారతీయులకు యూఐడిఎఐ కీలక సూచన చేసింది. పిల్లలకు ఏడేళ్ల వయసొచ్చినా ఆధార్ బయోమెట్రిక్ వివరాలు అప్‌డేట్ చేయని తల్లిదండ్రులు వీలైనంత త్వరగా ఈ అప్‌డేషన్ పూర్తి చేయాలని స్పష్టం చేసింది. ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ తాజా ప్రకటన ప్రకారం, తల్లిదండ్రులు, సంరక్షకులు తమ పిల్లల బయోమెట్రిక్ వివరాలను ఎప్పటకప్పుడు అప్‌డేట్ చేయాలి. పిల్లల తాజా ఫొటోతో పాటు పేరు, వయసు, పుట్టిన తేదీ, అడ్రస్ వివరాలను తగిన ధ్రువీకరణ పత్రాలతో సమర్పించాలి. అయితే, ఐదు ఏళ్ల లోపు వయసున్న పిల్లల చేతి వేలిముద్రలు, ఐరిస్ వివరాలను యూఐడిఎఐ సేకరించదు. చిన్నారుల్లో ఇవి పూర్తి స్థాయిలో రూపుదిద్దుకోకపోవడమే ఇందుకు కారణం. కేవలం పేరు, పుట్టిన తేదీ, అడ్రస్ తదితరాలతోనే ఐదేళ్ల లోపు చిన్నారులకు ఆధార్ కార్డు జారీ చేస్తారు.
ఇక ఐదేళ్ల దాటిన తరువాత తొలిసారిగా పిల్లల ఫింగర్ ప్రింట్స్, ఐరిస్ వివరాలను తీసుకుంటారు. దీన్ని ఫస్ట్ మ్యాండేటరీ బయోమెట్రిక్ అప్‌డేట్ (ఎమ్‌బీయూ) అని అంటారు. ఇక ఐదు నుంచి ఏడేళ్ల లోపు ఉన్న చిన్నారుల ఎమ్‌బియూ పూర్తిగా ఉచితం. ఏడేళ్లు దాటితే మాత్రం బయోమెట్రిక్ అప్‌డేషన్ కోసం రూ.100 రుసుము చెల్లించాల్సి ఉంటుంది. ఆధార్ నిబంధనల ప్రకారం, పిల్లలకు ఏడేళ్ల వయసొచ్చినా ఎమ్‌బియూ పూర్తికాకపోతే వారి కార్డు డీయాక్టివేట్ అయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే ఎమ్‌బియూ పూర్తికానీ పిల్లల తల్లిదండ్రులను అప్రమత్తం చేస్తూ యూఐడిఎఐ మెసేజీలు పంపించడం కూడా ప్రారంభించింది. స్కూల్ అడ్మిషన్లు మొదలు ఎంట్రన్స్ పరీక్షల రిజిస్ట్రేషన్ వరకూ పిల్లలు ఎన్నో సేవలు పొందేందుకు ప్రస్తుతం ఆధార్ అవసరం. ఈ ప్రక్రియల్లో ఎటువంటి ఆటంకాలు కలగకుండా ఉండేందుకు ఆధార్ వివరాలు ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం సూచిస్తోంది.

## జమ్ముకాశ్మీర్‌కు రాష్ట్రహోదా పునరుద్ధరించండి



### ప్రధాని మోడీకి ఖర్గే, రాహుల్ లేఖలు

**న్యూఢిల్లీ,జూలై 16:** జమ్మూకాశ్మీర్‌కు పూర్తి స్థాయి రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని ప్రధాని మంత్రి నరేంద్ర మోడీకి లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ప్రధానికి లేఖ రాశారు. ఖర్గే రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా కూడా ఉన్నారు. రానున్న పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో జమ్మూకశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతానికి పూర్తిస్థాయి రాష్ట్ర హోదాను మంజూరు చేస్తూ చట్టాన్ని కేంద్రాన్ని మేము కోరుతున్నాం. లద్దాఖ్ కేంద్ర పాలిత ప్రాంతాన్ని రాజ్యాంగంలోని 6వ షెడ్యూల్‌లో చేర్చాలని కూడా విజ్ఞప్తి చేస్తున్నాం అని ఆ లేఖలో రాహుల్, ఖర్గే పేర్కొన్నారు. జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర ప్రతిపత్తిని పునరుద్ధరించాలని గత ఐదేళ్లుగా అక్కడి ప్రజలు కోరుతున్నారని ఆ లేఖలో కాంగ్రెస్ అగ్రనేతలు ఇరువురు కోరారు. దీనితో పాటు లద్దాఖ్‌ను రాజ్యాంగంలోని 6వ షెడ్యూల్‌లో చేర్చాలని, ఈ రెండు డిమాండ్లు చట్టబద్ధమైనవని, అవి రాజ్యాంగపరంగా, ప్రజాసామ్యపరంగా ప్రజలకున్న హక్కులని సూచించారు. కేంద్ర పాలిత ప్రాంతాలకు రాష్ట్ర పతిపత్తి కల్పించిన ఉదాహరణలు గతంలో ఉన్నాయని, అయితే జమ్మూకశ్మీర్ విషయంలో ఇందుకు భిన్నంగా జరిగిందని, పూర్తి స్థాయి రాష్ట్రాన్ని కేంద్ర పాలిత ప్రాంతానికి తగ్గించి విభజించడం మొదటిసారిగా జరిగిందని ఆ లేఖలో ఖర్గే, రాహుల్ పేర్కొన్నారు. రాష్ట్ర హోదాను పునరుద్ధరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వ్యక్తిగతంగా మీరు పలుమార్పు చెప్పారు. 2024 మే 19న భువనేశ్వర్ ఇంటర్వ్యూలో జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర ప్రతిపత్తిని పునరుద్ధరిస్తామని ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టు కుంటామని మీరు చెప్పారు. జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదానుపునరుద్ధరిస్తామని పార్లమెంటులో చెప్పినట్టు కూడా శ్రీనగర్‌లో 2024 సెప్టెంబర్ 19న జరిగిన ర్యాలీలో మీరు పునరుద్ఘాటించారు అని కాంగ్రెస్ అగ్రనేతలిరువురు ప్రధానికి గుర్తుచేశారు. 370వ అధికరణ సమయంలోనూ సాధ్యమైనంత త్వరగా జమ్మూకాశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తామని సుప్రీంకోర్టుకు హామీ ఇచ్చిన విషయాన్ని కూడా గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో రాబోయే పార్లమెంటు వర్షాకాల సమావేశంలో కేంద్రపాలిత జమ్మూకాశ్మీర్‌కు పూర్తిస్థాయి రాష్ట్రహోదా కల్పించేచట్టాన్ని తీసుకురావాలని ప్రధానికి వారు విజ్ఞప్తి చేశారు.

# బందరును ఆదర్శవంతమైన నగరంగా తీర్చిదిద్దుతాం : మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ,జూలై16,ప్రభాతవార్తప్రతినిధి:** మచిలీపట్నం నియోజకవర్గంలో చదువుకున్న యువతీ యువకులందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించి నిరుద్యోగులు లేకుండా రూపుమాపుతానని,ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.వచ్చిన ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర గనులు భూగర్భవనరులు బుధవారం ఉదయం నగరంలోని ఆంధ్ర జాతీయ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా జాబ్ మేళా ప్రారంభ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రివర్యులు ముఖ్యఅతిథిగా విచ్చేసి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీతో కలిసి వివిధ కంపెనీల స్టాళ్లను పరిశీలించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో విద్యార్థులను ఉద్దేశించి మంత్రివర్యులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నైపుణ్యాల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాలు నిర్వహిస్తోందన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతీ యువకులకు20 లక్షల ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. ఇందుకోసం మంత్రులతో ఏర్పాటుచేసిన సబ్ కమిటీలో తాను కూడా సభ్యులుగా ఉన్నానని, ప్రతి మంత్రివర్గ సమావేశం జరిగిన తర్వాత తాము నైపుణ్యాల అభివృద్ధి ఏ విధంగా చేయాలి, ఉద్యోగ అవకాశాలు ఎలా కల్పించాలి అనే అంశాల పైన చర్చించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి 1994లో ఒక విజన్ డాక్యుమెంట్ 2020 తయారుచేసి కంప్యూటర్ సాఫ్ట్వేర్ సంస్థతో అనుసంధానమై హైదరాబాదులో హైటెక్ సిటీ ని నిర్మించారన్నారు. ప్రపంచంలో ఏ దేశానికి వెళ్లిన మనవాళ్లు ఐటి నిపుణులుగా ఉన్నారన్నారు. యువతలో ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి 201419 లో రాష్ట్ర ముఖ్యమంత్రి నైపుణ్య అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేశారన్నారు. ఇకపై మచిలీపట్నం నియోజకవర్గంలో ప్రతి ఆరు నెలలకు ఒకసారి జాబ్ మేళా నిర్వహిస్తామని నిరుద్యోగ యువతీ యువకులు ఎప్పటికప్పుడు నైపుణ్యాలను పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చిన్న ఉద్యోగాలు లేదా వ్యాపారాలని మానుకోకుండా అందులో చేరి మెలకువలు నేర్చుకుని పెద్ద అవకాశాలు పొందాలన్నారు. నేడు ప్రపంచంలో ఏ దేశంలోనైనా ఆహారానికి సంబంధించిన ఆర్డర్ పెట్టుకోవాలంటే స్విగ్గి ని ఆశ్రయిస్తున్నారని, దాని రూపకర్త మన ఉయ్యూరు నివాసి హర్ష అందరికి స్ఫూర్తిదాయక మన్నారు. నేటి యువత సాంకేతికతను అందిపుచ్చుకోవాలని, ముఖ్యమంత్రి పిలుపు మేరకు మైక్రోసాఫ్ట్ సంస్థ క్వాంటం లేబరేటరీ నెలకొల్పేందుకు ముందుకు వచ్చిందన్నారు. మచిలీపట్నం నగరాన్ని ఒక ఆదర్శవంతమైన నగరంగా అభివృద్ధి పరిచేందుకు అన్ని విధాల కృషి చేస్తున్నామన్నారు 2026 జూన్‌డిసెంబర్ నాటికి మచిలీపట్నం ఓడరేవు నిర్మాణం పూర్తయి రవాణా రాకపోకలు మొదలవుతాయన్నారు. ఓడరేవు అనుబంధంగా పలు ఉద్యోగాలు రాబోతున్నాయన్నారు.యువత ఖాళీగా ఉండి సమయం వృధా చేయరాదని తెలియజేశారు. గోవా షిప్పింగ్ కంపెనీ వారు ఓడల నిర్మాణానికి స్థలం కావాలని కోరుతూ ముఖ్యమంత్రితో ఎంఓయూ చేసుకునేందుకు ముందుకు వచ్చారన్నారు. తద్వారా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయన్నారు. సింహాద్రి టిఎంటి, వైజాగ్ వారు 10 వేల కోట్ల రూపాయల పెట్టుబడితో స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి 1000 ఎకరాల స్థలం కావాలని కోరారన్నారు. మచిలీపట్నం ఓడరేవు, మంగినపూడి బీచ్, జాతీయ రహదారులు, విమానాశ్రయం వంటి పలు రకాల సదుపాయాలు ఉన్నందున రానున్న రోజుల్లో మచిలీపట్నానికి మంచి భవిష్యత్తు రాబోతుందన్నారు. అక్టోబర్ 2 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఆంధ్ర జాతీయ కళాశాలకు వచ్చారని ఆ సమయంలో సమీపంలో చెత్తాచెదారాలను తొలగించి చెత్త లేకుండా చేయాలని సూచించారన్నారు. రానున్న అక్టోబర్ 2 తేదీ నాటికి ఈ ప్రాంతంలో చెత్తాచెదారం లేకుండా తొలగించి మంచి పార్కు అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ఆంధ్ర జాతీయ కళాశాలకు పూర్వవైభవం రాబోతోందని, ఒక గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ గా తీర్చిదిద్దేందుకు రీసెర్చ్ సెంటర్ ను నెలకొల్పేందుకు మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. ఒక చిన్న ఆలోచన చాలా మార్పులకు నాంది పలుకుతుందన్నారు. మంగినపూడి బీచ్ ఉత్సవం ద్వారా పర్యాటక రంగం అభివృద్ధికి ఎంతో మంచి అవకాశాలు ఉన్నాయని ప్రపంచానికి తెలిసిందన్నారు పర్యాటక రంగ అభివృద్ధికి ఒక సమగ్ర ప్రాజెక్టు నివేదికను తయారుచేసి స్వదేశీ దర్శన్ నిధులు పొందుట కోసం ప్రతిపాదనలు పంపామన్నారు. గనుల శాఖలో కూడా చాలా పరిశోధన అవకాశాలు ఉన్నాయని, ఒక క్రిటికల్ మినరల్ పార్క్ మచిలీపట్నంలో ఏర్పాటు చేయుటకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఖనిజాలను ప్రాసెస్ చేసి విదేశాలకు పంపడం, విదేశాల నుండి ముడి సరుకులు తెప్పించడం వంటి ప్రక్రియను 20 నుంచి 30 వేల కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్నామని తద్వారా మంచి ఉద్యోగ అవకాశాలు రాబోతున్నాయన్నారు.



మీడియా సమావేశంలో ప్రసంగిస్తున్న ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్

# రాయలసీమను సుభిక్షం చేసేందుకే హంద్రీ-నీవా ప్రాజెక్టు

### - రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
### అక్టోబర్ నాటికి కుప్పానికి కృష్ణా జలాలు!
### - ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, జూలై 16 ప్రభాతవార్త** రాయలసీమ ప్రాంతాన్ని సుభిక్షం చేసేందుకే సిఎం చంద్రబాబునాయుడు హంద్రీ-నీవా ప్రాజెక్టును పూర్తి చేయిస్తున్నారని ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. బుధవారం కుప్పం ఎన్టీఆర్ భవన్‌లో ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, కడ సభ్యుడు డా॥ బిఆర్ సురేష్‌బాబుతో కలసి పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు.దాదాపు 60లక్షల మంది రైతులు, ప్రజల కోసమే సిఎం చంద్రబాబు హంద్రీ-నీవా కాలువల పనులు పూర్తి చేయిస్తున్నట్లు పేరొన్నారు. దివంగత ఎన్టీఆర్ ప్రారంభించిన ఈ పథకంతో నేడు రైతులకు లబ్ధి కలుగుతోందన్నారు. వైఎస్ఆర్ పాలనలో జలయజ్ఞం పేరిట ధనయజ్ఞం జరగ్గా వైఎస్ జగన్ పాలనలో రాయలసీమ రైతులకు తీరని అన్యాయంజరిగిందన్నారు. రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. వచ్చే అక్టోబర్ నాటికి కుప్పానికి కృష్ణా జలాలు వచ్చేలా సిఎం చంద్రబాబు చర్యలు చేపట్టారన్నారు. 2019నాటికే కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులు 87శాతం పూర్తయ్యాయని అనంతరం వైఎస్ జగన్ కుప్పానికి నీళ్లు ఇచ్చినట్లు సెట్టింగ్‌లు వేసిన విషయం ప్రజలు, రైతులు ఇంకా మరచిపోలేదన్నారు. కుప్పానికి పరిశ్రమలు వస్తున్న తరుణంలో 3వేల కోట్లతో గండికోట నుంచి సైతం కుప్పానికి నీరు తెచ్చేందుకు ప్రతిపాదనలు సిద్ధం అయ్యాయన్నారు. సిఎం చంద్రబాబు 2027 నాటికి పోలవరం ప్రాజెక్ట్ సైతం పూర్తి చేయిస్తారన్నారు. వైఎస్సార్సీ మంత్రులకు అప్పట్లో డయాఫ్రంవాల్ అంటే కూడా తెలియని దుస్థితి ఏర్పడిందన్నారు. వర్షాభావంలో రైతుల పంటలు దెబ్బతినకుండా రెయిన్ గన్లతో కాపాడిన వ్యక్తి సిఎం చంద్రబాబు అన్నారు. ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం మాట్లాడుతూ వైఎస్ జగన్ తన పాలనలో రివర్స్ టెండరింగ్ పేరిట ప్రాజెక్టుల్ని నిర్వీర్యం చేశారన్నారు. హంద్రీ-నీవా ప్రాజెక్టు దివంగత ఎన్టీఆర్ మానసపుత్రిక అన్నారు. కృష్ణాజలాలతో కప్పం ప్రాంతంలోని అన్ని చెరువులను అనుసంధానం చేయడంతో పాటు చెక్‌డ్యాములను 53కోట్లతో మరమ్మత్తులు చేయనున్నట్లు తెలిపారు. సిఎం చంద్రబాబు ముందుచూపుతో రైతులను ఆదుకుంటున్నారన్నారు. కడ సభ్యుడు డా॥ బిఆర్.సురేష్‌బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల గురించి ఆలోచించే వ్యక్తి సిఎం చంద్రబాబు అని పేర్కొన్నారు. వైఎస్సార్సీ చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు విశ్వసించరాదన్నారు. సమావేశంలో మండల టిడిపి అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, కడ సభ్యులు సుగుణమ్మ, వెంకటేష్ పాల్గొన్నారు.

# కనకదుర్గమ్మ హుండీ లో రూ.4కోట్ల 37లక్షలు



**ఇంద్రకీలాద్రి, జూలై 16, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయంలో భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను బుధవారం ఈఓ వికె శీనా నాయక్ పర్యవేక్షణలో లెక్కింపులు జరిపారు. ఈ లెక్కింపుల్లో రు.4కోట్ల 37 లక్షల 16వేల 326ల నగదు, 395 గ్రాముల బంగారం, 9కెజిల 614 గ్రాముల వెండి లభించినట్లు ఇఓ తెలిపారు. - ఎండకి కాళ్ళు కాలకుండా మ్యాట్లు ఏర్పాటు: దుర్గమ్మవారి ఆలయంలో భక్తులకు ఎండవేడిమి నుండి కాళ్ళు కాలకుండా నడవడానికి వీలుగా నూతన రాజగోపురం, ప్రధాన ఆలయం ముందు, మహామండపం, ఘాట్‌రోడ్డు సహా పలు ప్రాంతాల్లో కొబ్బరిపీచు మ్యాట్లు పరిచారు. వాటిపై కనకదుర్గానగర్ నుండి మహామండపం వరకు నీళ్ళు చిమ్మించే ఏర్పాటు చేశారు. అలాగే క్యూలైన్లలో త్రాగునీరు అందించే ఏర్పాటు ను కూడా చేశారు.

## ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులను కించపరచవద్దని ఆదేశాలివ్వాలి

### రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్ర రాజు

**విజయవాడ, జూలై 16, ప్రభాతవార్త :** ప్రభుత్వ అధికారులపై ప్రజా ప్రతినిధులు ప్రజలముందు కించపరుస్తూ మాట్లాడకుండా హుందాగా వ్యవహరించేలా ఆదేశాలిచ్చేలా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, ఐటి మంత్రి నారా లోకేష్ ల దృష్టికి తీసుకెళ్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర రాజు, ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయడులు తెలిపారు. నిన్న కడప జిల్లాలో జరిగిన సంఘటన రాష్ట్రవ్యాప్తంగా సోషల్ మీడియాలో ప్రచారమవుతోందని, అక్కడ ఎమ్మెల్యే మాధవిరెడ్డి అక్కడున్న మున్సిపల్ కౌన్సెలర్ పేరుతో అక్కడ పనిచేస్తున్న గ్రామ రెవెన్యూ అధికారిపై నెపం మోపుతూ మున్సిపల్ కౌన్సెలర్‌కి బ్రోకర్‌గా పనిచేస్తున్నావా అని అందరి సమక్షంలో ఆ ఎమ్మెల్యే మాట్లాడడం సరైన పద్ధతి కాదు అని తీవ్రంగా ఖండించారు. ఒమ మహిళకు రేషన్‌కార్డు విషయంలో విఆర్ఓ చెప్పేది వినకుండా అసభ్యంగా మాట్లాడిన ఎమ్మెల్యే వ్యాఖ్యలు ఉపసంహరించుకుని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారికి విఆర్ఓ రెవెన్యూ ఇన్స్పెక్టర్ లాగిన్‌కు పంపుతారని అది మాత్రమే విఆర్ఓ బాధ్యత అన్నారు. కొంతమంది పెన్షన్ల కోసం వారి కార్డుల్లో వున్న వారిని విడదీయాలని అడగడంతో పలు టెక్నికల్ ప్రాబ్లం వుండడం వల్ల దానిపై ప్రజాప్రతినిధులకు ఆయా కార్డు లబ్దిదారులు ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం ఇచ్చిన నిబంధనలన్నీ ఆప్షన్లు సరిగా వుంటే వెంటనే రేషన్ కార్డు ఎవరి రికమండేషన్ లేకుండానే మంజూరు అవుతుందన్నారు. దీంటో విఆర్ఓ పాత్ర ఏమిటి అనేది ఆలోచించకుండా ప్రజలకు సేవలందిస్తున్న విఆర్ఓలను చులకనగా మాట్లాడితే వారి మనోభావాలు దెబ్బతింటాయి అన్నారు.

## వైకుంఠం కంపార్టుమెంట్ గ్రిల్ దూకిన ఒడిశా భక్తుడికి తీవ్రగాయాలు

**తిరుమల,జూలై 16ప్రభాతవార్తప్రతినిధి:** ఒరిస్సాకు చెందిన నలుగురు భక్తుల్లో ఒకడు వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ 5వనంబర్ కంపార్టుమెంట్ గ్రిల్‌దూకి క్రిందపడటంతో తీవ్రగాయాలయ్యాయి. అతని రెండు కాళ్ళకు బలమైన గాయాలయ్యాయి. 15వతేదీ అర్ధరాత్రి జరిగిన సంఘటనతో బుధవారం ఉదయం స్నేహితులు గుర్తించారు. ఒరిస్సా గంజాంకు చెందిన ఎస్.ఆలయరెడ్డిఅనే ఎల్లయ్యరెడ్డి(42), ముగ్గురు స్నేహితులతో తిరుమలకు వచ్చారు. వైకుంఠమ్‌లో రద్దీ ఎక్కువగా ఉండటంతో కంపార్టుమెంట్లలో వేచివున్నారు. ఆ సమయంలో ఆలయరెడ్డి విచిత్రంగా ప్రవర్తించాడని, గ్రిల్ దూకేశాడు.క్రిందపడి కాళ్ళకు, ఒంటిపై బలమైన గాయాలయ్యాయి. తోటి స్నేహితులు, బంధువులు ముగ్గురూ తెల్లవారుజామున వైకుంఠంనుండి వెలుపలకు వచ్చి వెదికారు. ఉదయం అతను వైకుంఠమ్ 1 వెనుకభాగంలో రక్తపుమడుగులో పడిఉండటాన్ని గుర్తించారు తిరుమల 1టౌన్ పోలీసుల సహకారంతో అతనిని తిరుపతి స్విమ్స్‌కు తరలించారు.

# రైల్వే ఇన్‌స్టిట్యూట్ ఎన్నికలకు సర్వం సిద్ధం

### - 9పోస్టులకు 20మంది పోటీ

**గుంతకల్లు రైల్వే, జూలై 16,ప్రభాతవార్త** రానున్న రెండేళ్ల కాలవ్యవధికిగాను దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు రైల్వే ఇన్స్‌స్టిట్యూట్ పాలక మండలికి ఈ నెల 18న శుక్రవారం జరుగనున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఎన్నికల ప్రక్రియను స్థానిక రైల్వే ఇన్స్‌స్టిట్యూట్‌లో నిర్వహిస్తున్నారు. ఎన్నికల నిర్వహణకు దాదాపు 30మందిని సిబ్బందిని నియమించారు. పోలింగ్‌ను ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు నిర్వహిస్తుండగా కౌంటింగ్ ప్రక్రియ సాయంత్రం 5గంటలకు ప్రారంభించి తుది ఫలితాలు వెలువడే వరకు ఏకధాటిగా కొనసాగుతుందన్నారు. రైల్వే ఇన్స్‌స్టిట్యూట్‌లో మొత్తం 943మంది సభ్యులు ఉండగా, కార్యదర్శి, సంయుక్త కార్యదర్శి, కోశాధికారి వంటి కీలక పదవులతో పాటు అకౌంట్స్,జనరల్ అడ్మినిస్ట్రేషన్,ఇంజనీరింగ్, పర్సనల్ విభాగాలకు కలిపి ఒకటి,కమర్షియల్, ఆర్‌పిఎఫ్, స్టోర్స్‌లకు-1,ఎలక్ట్రికల్,ఎస్అండ్ టి-1, మెడికల్,ఆపరేటింగ్-1,మెకానికల్ విభాగానికి రెండు చొప్పున మొత్తం ఆరుగురు కమిటీ మెంబర్ పోస్టులను సభ్యులు రహస్య బ్యాలెట్ ద్వారా ఎన్నుకున్నారు. కార్యదర్శి పదవికి రెండు, సంయుక్త కార్యదర్శి పదవికి మూడు,కోశాధికారి పదవికి ఇద్దరు అభ్యర్థులు చొప్పున పోటీచేస్తుండగా, విభాగాల వారిగా కమిటీ మెంబర్ పోస్టులకు మరో 13మంది ఎన్నికల బరిలో నిలిచారు. వీరిలో దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ కార్మిక సంఘం నుంచి 9మంది, రైల్వే మజ్దూర్ యూనియన్ నుండి మరో 9మందితో పాటు మరో ఇద్దరు ఔత్సాహికులు తమ తమ అదృష్టాన్ని పరిరక్షించుకోనున్నారు. రెండు కార్మిక సంఘాలు కూడా తమ తమ ఉనికిని కాపాడుకునేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నాయి. ఏప్యానెల్‌కు కూడా సంపూర్ణ మెజారిటీ రావడం కష్టమేనని, ఈ దఫా కూడా మిశ్రమ ఫలితాలు వెలువడే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనాలు వేస్తున్నారు.

# ఎంఎస్ఎంఇ మంత్రి జితిన్‌రాం మాంజిని కలిసిన దాసరి సువర్ణరాజు కమిటీ



కేంద్రమంత్రి జితిన్‌రామ్‌తో దాసరి సువర్ణరాజు

**విజయవాడ, జూలై 16, ప్రభాతవార్త :** ఢిల్లీ హోం పార్టీ వ్యవస్థాపకులు బీహార్ మాజీ ముఖ్యమంత్రి ఎంఎస్ఎంఇ మంత్రి జితిన్‌రాం మాంజిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు దాసరి సువర్ణరాజు కమిటీ బుధవారం కలిసింది. ఈ సందర్భంగా సువర్ణరాజు ఎంఎస్ఎంఇ సేవలు బడుగు బలహీన వర్గాలకు చేరుకోడానికి కొన్ని ప్రతిపాదనలు కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. వైజాగ్‌లో ఇప్పటికే వున్న ఎంఎస్ఎంఇ కేంద్రంతో పాటు విజయవాడ, తిరుపతిలో కూడా ఏర్పాటు చేయాలని కోరగా మంత్రి ఆమోదించారు. ఎంఎస్ఎంఇ స్కీంతోపాటు కేంద్రం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన క్లస్టర్, స్ఫూర్తి పథకాలు ప్రజలకు చేరుకోడానికి ఎంఎస్ఎంఇ అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని కోరగా మంత్రి అంగీకరించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి జితిన్‌రాం మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాలు మరియు ప్రతి ఒక్కరు కూడా ఎంఎస్ఎంఇ ద్వారా వ్యాపార పరిశ్రమ రంగాల్లోకి వచ్చేలా చూడాలని, దాంట్లో ఆంధ్రప్రదేశ్ హం పార్టీ చురుకుగా పాల్గొంటూ ముందుకెళ్ళాలన్నారు. బడుగు బలహీన వర్గాల్లో వెలుగులు నింపడమే ఉద్దేశ్యంతో ఆగస్టులో రాయచోటి, ఆంధ్రప్రదేశ్ కేంద్రంగాపార్టీ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో బహుజన రాజ్యాధికార సభను పెట్టబోతుందని సువర్ణరాజు తెలిపారు. కార్యక్రమంలో బోనామల ఖాదర్ వలీ, జాతీయ ఛీఫ్ సెక్రటరి రాజేష్ పాండే, సౌత్‌ఇన్చార్జ్ వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబాన్ని బంగారు కుటుంబం చేయాలన్నదే ప్రభుత్వధ్యేయం:ఎమ్మెల్యే దగుమాటి



**కావలిరూరల్ (నెల్లూరు), జూలై 16, ప్రభాతవార్త :** ప్రతి కుటుంబాన్ని బంగారు కుటుంబం చేయాలన్నదే ప్రభుత్వధ్యేయమని ఆ లక్ష్యం దిశగా రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అడుగులు వేస్తున్నారని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. కావలి ఆర్డీఓ కార్యాలయం నందు బుధవారం స్వర్ణాంధ్ర 2047 కార్యక్రమంపై ఆర్డీఓ సన్ని వంశీకృష్ణ, ఇతర అధికారులతో కలిసి ఎమ్మెల్యే దగుమాటి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగుమాటి మాట్లాడారు. కావలి నియోజకవర్గంలో దారిద్ర్యరేఖకు దిగువన దాదాపు తొమ్మిదివేల కుటుంబాలు ఉన్నాయని గుర్తించడం జరిగిందని తెలిపారు. ఆ కుటుంబాలను ఆదుకునేందుకే పి4 పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం, ప్రైవేటు, ప్రజల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. కావలి నియోజకవర్గంలో దాదాపు తొమ్మిదివేల కుటుంబాలు దారిద్ర్య దిగువరేఖన ఉన్నందున మరీ చాలా పేదరికాన్ని అనుభవిస్తున్నందువలన వారందరిని ధనవంతులను చేయాలనేది ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. గ్రామాలలో ఉన్నత శిఖరాలు అధిరోహించినవారు ఆ కుటుంబాలను దత్తత తీసుకోవడం జరుగుతుందని, వారికి అవసరమైన అన్ని సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి పేద కుటుంబాన్ని బంగారు కుటుంబంగా మారుస్తామని తెలిపారు. ఎవరికైతే ఆర్థికస్థోమత ఉందో వారు ఒక కుటుంబాన్ని దత్తత తీసుకుని ఆ కుటుంబానికి అండగా ఉండగలిగితే నిజంగా మన జీవితానికి ధన్యత ఉంటుందన్నారు. దేవుని గుడికి దానం చేయడం కంటే మానవుడి జీవితాన్ని బాగుపరచగలిగితే ఆ దేవుడు హర్షించే నిజమైన విషయమని తెలిపారు. ప్రజలందరూ కూడా మానవసేవకు అంకితం కావాలని ఎమ్మెల్యే దగుమాటి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వంశీకృష్ణ, ఎంపిడిఓ చేవూరి శ్రీదేవి, తహశీల్దారు శ్రావణ్‌కుమార్, నియోజకవర్గంలోని తహశీల్దార్లు, వ్యవసాయశాఖ అధికారులు, విద్యుత్‌శాఖ అధికారులు, ఆర్‌డబ్ల్యు ఉన్నారు.

## కృష్ణ, గోదావరి నదీ జలాల పై రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల చర్చలు సఫలం: మంత్రి నిమ్మల

**విజయవాడ,జూలై16,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా, గోదావరి నదీ జలాలకు సంబంధించి కేంద్ర జల శక్తి మంత్రి సి ఆర్ పాటిల్ ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలో జరిగిన ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ఫలప్రదమైనట్లు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. కేంద్ర జలశక్తి మంత్రి సి ఆర్ పాటిల్, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇరు రాష్ట్రాల జలవనరుల శాఖామంత్రులు, సి డబ్ల్యు సి అధికారులు, ఇంజనీర్లు, అలాగే ఇరు రాష్ట్రాల ఇరిగేషన్ అధికారులు పాల్గొన్న ఈ సమావేశం స్నేహపూరిత, సుహృద్భావ వాతావరణంలో జరిగిందని మంత్రి రామానాయుడు చెప్పారు. ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ సమావేశంలో మూడు ముఖ్యాం శాలపై నిర్ణయాలు తీసుకున్నారన్నారు. అందులో మొదటి ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని రిజర్వాయర్ల నుంచి కాలువలకు వెళ్లే అవుట్ ఫ్లో కు సంబంధించి టెలిమీటర్లు ఏర్పాటు చేయాలనే నిర్ణయంపై ఇరు రాష్ట్రాలు అంగీకారం తెలిపాయి. రెండవది తెలుగు జాతి సంపద అయిన శ్రీశైలం ప్రాజెక్టును ఆంధ్ర, తెలంగాణ రెండు రాష్ట్రాలు కలసి కాపాడుకోవాలి. ఈ ప్రాజెక్టు మరమ్మతుల విషయంలోనూ, ప్లంజ్ పూల్ రక్షణ విషయంలోనూ సిడబ్ల్యూసి సిఫార్సులు, నిపుణుల సూచనలు సత్వరమే పాటించి చర్యలు తీసుకోవాలనే అంశంపై ఇరు రాష్ట్రాలు ఏకాభిప్రాయం వ్యక్తం చేసి అంగీకారం తెలిపాయి. మూడో అంశమైన కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డ్ ( కె ఆర్ ఎం బి ) అమరావతి లోను, గోదావరి రివర్ మేనేజ్మెంట్ బోర్డ్( జి ఆర్ ఎం బి ) హైదరాబాదులోను ఉండాలని నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి రామానాయుడు వివరించారు.

# మెట్టప్రాంత యువత బంగారు భవిష్యత్తు కోసం మెగా జాబ్‌మేళా

### - హాజరు కానున్న 50 జాతీయ స్థాయి సంస్థలు :దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**మర్రిపాడు (నెల్లూరు), జూలై 16, ప్రభాతవార్త :** మెట్ట ప్రాంతాలైన ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవరానగల్లోని నిరుద్యోగ యువత బంగారుభవిష్యత్తు కోసం మెగా జాబ్‌మేళాను నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. బుధవారం మర్రిపాడు మండలంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌తో కలిసి సుమారు 5కోట్ల విలువైన అభివృద్ధి పనులకు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపనలు చేశారు. తొలుతమర్రిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్ఆర్ఐ కొర్రపాటి ప్రియ దంపతుల సహకారంతో ఏర్పాటు చేసిన శంకర్‌నేత్రాలయ ఉచిత కంటి వైద్యశిబిరాన్ని , మొబైల్ సర్జికల్‌యూనిట్ బస్సులను మంత్రి ఆనం ఎమ్మెల్యే సురేష్‌తో కలిసి ప్రారంభించారు. పదిరోజుల పాటు ఈ శిబిరాన్ని నిర్వహిస్తామని ఎమ్మెల్యే సురేష్ తెలిపారు. ఈ శిబిరాన్ని సమీప గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకొని కంటిచూపును పొందాలన్నారు. మర్రిపాడు గ్రామంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తోకలిసి ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ కోసం 95లక్షలతో జలజీవన్ మిషన్ పనులకు మంత్రి శంఖుస్థాపన చేశారు. 8సిమెంటు రోడ్లుకు ప్రారంభోత్సవాలు , శంఖుస్థాపనలు చేశారు. మర్రిపాడులోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో 2.54 కోట్లతో అదనపు తరగతి గదులు, మౌళిక వసతుల నిర్మాణానికి శంఖుస్థాపనలు చేశారు. ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో వ్యవసాయ ఉత్పత్తుల సేకరణ, కోల్డ్ స్టోరేజ్ భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ఈసందర్భంగా మంత్రి ఆనం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖామంత్రి నారా లోకేష్ ఆలోచనల మేరకు యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాది అవకాశాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 1,2 తేదీల్లో ఆత్మకూరులోని ఆంధ్ర ఇంజనీరింగ్ కాలేజీలో మెగా జాబ్‌మేళాకు శ్రీకారం చుట్టిందన్నారు. ఇప్పటికే సుమారు 30జాతీయ స్థాయి కంపెనీలుజాబ్‌మేళాకు హాజరయ్యేందుకు నమోదు చేసుకున్నారన్నారు. మరో 20కంపెనీలు కూడా పాల్గొంటాయని మంత్రి స్పష్టం చేశారు.

స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ వెబ్‌సైట్‌లో ఉన్న క్యు ఆర్ కోడ్ ద్వారా నిరుద్యోగ యువత తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మంనరతి తెలిపారు. జాబ్‌మేళా లో అభ్యర్థుల అర్హత మేరకు తక్షణమే సుమారు 1400వరకు ఉద్యోగాలను ఇచ్చేందుకు కంపెనీలు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఐటిఐ , పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ చదివిన యువత అందరూ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు.

# జిల్లా జైలు నుంచి ఖైదీ పరార్

### - వెంకటాచలంలో కేసు నమోదు

**వెంకటాచలం (నెల్లూరు), జూలై 16, ప్రభాతవార్త :** నెల్లూరు సెంట్రల్ జైల్లో శిక్ష అనుభవిస్తున్న ఖైదీ ఎట్టకేలకు మంగళవారం సాయింత్రం జైలు అధికారుల కల్లు కప్పి పరారైనాడు.దీంతో విషయం తెలుసుకున్న జైలు అధికారులు వెంకటాచలం పోలీస్ స్టేషన్లో ఖైదీ పరారైన విషయంపై ఫిర్యాదు చేశారు.వివరాలు సంఘం మండలం గాంధీ జన సంఘానికి చెందిన ఇండ్ల సురేష్ నెల్లూరు సెంట్రల్ జైల్లో శిక్ష అనుభవిస్తున్నాడు.ఐదు సంవత్సరాల నుండి జైలు వద్ద ఉన్న గేదలకు మేత పని చేస్తూ ఐదు సంవత్సరాలు నమ్మకంగా జైలు వద్దనే ఉన్నాడు.దీంతో మంగళవారం సాయింత్రం జైలు నుండి పరారు కావడంతో అటు జైలు అధికారులు ఇటు వెంకటాచలం పోలీసులు పరారైన ఖైదీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.ఇప్పటివరకు ఖైదీ ఆచూకి లబ్యం కాలేదు.

# రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించండి : కలెక్టర్ లక్ష్మీశ



**విజయవాడ,జూలై16,ప్రభాతవార్తప్రతినిధి:** రసాయన ఎరువుల విచ్చలవిడి వినియోగంతో కలిగే దుష్పరిణామాలపై రైతులకు అవగాహన కల్పించి ప్రకృతి సాగు విధానాలు దిశగా వారిని మళ్లించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ లక్ష్మీశ కలెక్టరేట్ నుంచి ఆర్‌డీవోలు, ఎంపీడీవోలు, వ్యవసాయ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ రసాయన ఎరువుల వినియోగాన్ని 1520 శాతం వరకు తగ్గించాలని, పీఎం ప్రణమ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎరువుల వినియోగంపై మంగళ, బుధవారాల్లో జరిగే పొలం పిలుస్తోంది కార్యక్రమాల్లో రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో యూరియా 12,737 మెట్రిక్ టన్నులు, డీఏపీ 2,729 మెట్రిక్ టన్నులు.. ఇలా మొత్తం 33,479 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నట్లు అధికారులు వివరించగా.. అవసరం మేరకు, భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా విచక్షణతో ఎరువులను వినియోగించాలే తప్ప ఇష్టానుసారం ఉపయోగించవద్దని, దీనివల్ల భూసారం దెబ్బతింటుందని, పర్యావరణానికీ ముప్పు ఏర్పడుతుందని వివరించారు. నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహించాలని, డ్రోన్లతో పిచికారీ చేసే విధానంపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. నానో యూరియాపై ఉన్న అపోహలను తొలగించాలని, డీలర్లుకు కూడా అవగాహన కల్పించాలన్నారు. సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో అన్ని ఎరువులు, పురుగు మందుల దుకాణాలను విస్తృతంగా తనికీ చేయాలని, అవకతవకలకు పాల్పడితే కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. అగ్రి కనెక్ట్ ప్లస్ ద్వారా విద్యార్థులను పొలం సందర్శనలకు తీసుకెళ్లి భూసారం, ప్రకృతి సేద్యం, పర్యావరణ పరిరక్షణ తదితరాలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.



బుధవారం సిద్ధిపేటలో జరిగిన మహాసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

# దేశంలో 60%సంపద 10% మంది వద్దే

## కమ్యూనిస్టు పార్టీని అంతం చేయడం అమిత్‌షా వల్లకాదు

## కమ్యూనిజం లేకుంటే మనిషికి మనుగడ లేదు..

## సిపిఐ పార్టీ జిల్లా మహాసభలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

**హుస్నాబాద్ రూరల్, జూలై 16, ప్రభాతవార్త:** దేశంలో పెట్టుబడిదారులకు మద్దతుగా పాలక ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు అన్నారు. బుధవారం భారత కమ్యూనిస్టు పార్టీ సిద్దిపేట జిల్లా నాలుగవ మహాసభలు పట్టణంలోని కెజెఆర్ గార్డెన్‌లో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి మల్లెచెట్టు చౌరస్తా మీదుగా కెజెఆర్ గార్డెన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ దేశంలో 60శాతం సంపద కేవలం పదిశాతం మంది వద్దనే ఉందని వేలకోట్ల రూపాయలు అక్రమంగా సంపాదించే వాళ్లు బిజెపి దృష్టిలో దేశభక్తులు, సామాన్యుల హక్కుల సాధన కోసం తుపాకులు పట్టుకుని అడవుల్లోకి వెళ్ళిన వాళ్లు దేశద్రోహుల్లా కనబడుతున్నారా అని ప్రశ్నించారు. ఇక రాష్ట్రంలో పొత్తుల గురించి సంచలన వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల నుండి ఇక పొత్తుల విషయంలో ఒక్కసీటుతో పొత్తులు ఉండవని స్పష్టం చేశారు. ఇది కావాలంటే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపిటిసి, ఎంపిపి, జడ్పిటిసిలుగా తమ పార్టీకి చెందిన కార్యకర్తలే గెలిచి తమ బలమేంటో పాలకులకు చూపించాలన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నుండి రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర చేస్తుందని సామాన్యుల హక్కుల సాధన కోసం తుపాకులు పట్టుకుని అడవుల్లోకి ఉన్న మావోయిస్టులను ఆపరేషన్ ఖగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం హత్యలు చేస్తున్నారని మండిపడ్డారు. 2026 వరకు మావోస్టులను అంతం చేస్తామని చెబుతున్న అమిత్‌షా, బిజెపి ప్రభుత్వాలు మావోయిస్టులను , కమ్యూనిస్టులను అంతం చేయాలంటే వాళ్ల బాబులు దిగి వచ్చినా సాధ్యం కాదన్నారు. కమ్యూనిజం లేకుంటే మనిషి మనుగడ లేదని స్పష్టం చేశారు. దేశంలో పాలక ప్రభుత్వాలు పెట్టుబడి, పెత్తందారులకు అనుగుణంగా చట్టాలు తయారు చేస్తూ వారిని పెంచి పోశిస్తున్నారు. ప్రజల హక్కుల కోసం పోరాడే వాళ్లు తిండి లేకుండా అడవుల్లో చస్తుంటే దేశ సంపదను రాజకీయ నాయకుల ముసుగులో దోచుకొని జనవాసాల్లో దర్జాగా తిరుగుతున్నారన్నారు. కేంద్రంలో పాలన సాగిస్తున్న నాయకులు పాలకులా లేక రాక్షసులా అర్థం కావడం లేదని సిపిఐ జాతీయ కార్యదర్శివర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి విమర్శించారు. మావోయిస్టులు దేశ ద్రోహులా, వారివల్ల దేశానికి ఏమైనా నష్టం జరిగిందా అని ప్రశ్నించారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం ప్రశ్నించే గొంతుకలు తప్పకుండా ఉంటాయని, ప్రశ్నించే వాళ్లకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత పాలకులదే అన్నారు.



మేడిపల్లిలోని ఫ్లైఓవర్ పనులు పర్యవేక్షిస్తున్న మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య బండారి లక్ష్మారెడ్డి , కొత్త కిషోర్ గౌడ్ ,పిల్లి నాగరాజు తదితరులు

# ఉప్పల్ ఫ్లైఓవర్ పై ప్రత్యేక శ్రద్ధ

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**మేడిపల్లి, జూలై 16 ప్రభాతవార్త:** ఉప్పల్ రింగ్ రోడ్డు నుంచి నారపల్లి వరకు 8 కిలోమీటర్ల మేరకు నిర్మిస్తున్న ఫ్లైఓవర్ పేనులు శరవేగంగా జరుగుతున్నాయని రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం ఆలేరు ఎమ్మెల్యే బీర్లఐలయ్య , ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి ఫ్లైఓవర్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యాదగిరిగుట్ట భువనగిరి వరంగల్ హైవేపై దాదాపు 8 సంవత్సరాల క్రితం ప్రారంభించిన ఫ్లైఓవర్ పనులు ఆర్థిక వనరులు, ఇతర కారణాలవల్ల తీవ్ర జాప్యం జరిగిందన్నారు. తమ ప్రభుత్వం రాగానే ఫ్లైఓవర్ పై ప్రత్యేక దృష్టి సారించి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో చర్చలు జరిపి పనుల్లో వేగం పెంచామన్నారు. వచ్చే దసరా నాటికి ఫ్లైఓవర్ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్‌బి ఎస్ సి ధర్మారెడ్డి , ఈ ఈ రామకృష్ణారెడ్డి , మేడ్చల్ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్‌గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల మధుసూదన్ రెడ్డి, పిల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్అండ్‌బి మంత్రికి టిడిఎఫ్ ఆహ్వానం

**హైదరాబాద్, జూలై 16,ప్రభాతవార్త:** అమెరికా సంయుక్త రాష్ట్రాలలో ఆగస్టు 8,9,10 తేదీల్లో నిర్వహించే తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం సిల్వర్ జూబ్లీ వేడుకలకు రావాలని తెలంగాణ రాష్ట్ర ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని టిడిఎఫ్ ప్రతినిధులు ఆహ్వానించారు. బుధవారం మంత్రిని టిడిఎఫ్ ప్రతినిధులు కలిసి ఆహ్వానపత్రం అందించడంతో తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర వహించి రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న టిడిఎఫ్ ప్రతినిధులను ఆయన అభినందించారు. తెలంగాణ డెవలప్మెంట్ ఫోరంతో తనకు ఉన్నతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. గతంలో అనేక సభలకు హాజరుకావాలని ఆహ్వానించడానికి ఆ ప్రతినిధులు వచ్చిన సందర్భంగా వారిచ్చిన ఆహ్వానాన్ని, ఆతిద్యం గుర్తుచేసుకున్నారు. సామాజిక బాధ్యతతో ఈ సంస్థ ప్రతినిధులు పనిచేస్తున్నారని కోమటిరెడ్డి అన్నారు. ఇండియా అధ్యక్షుడు మట్ట రాజేశ్వర్ రెడ్డి, పిడిఎఫ్ ఇండియా చైర్మన్ యంవి గోన రెడ్డి , ఇం డియా జనరల్ సెక్రెటరీ విసీల్ రెడ్డిలు తదితరులు ఉన్నారు.

# దోపిడిదారుల ఆస్తులు జప్తు చేసి పేదలకు పంచాలి

## ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు

**హైదరాబాద్,జూలై 16,ప్రభాతవార్త:** సాగునీటి ప్రాజెక్టుల్లో అవినీతికిపాల్పడి ప్రజాధనం కొల్లగొట్టిన దోపిడీదారుల ఆస్తులు జప్తుచేసి పేద ప్రజలకు పంచాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు డిమాండ్ చేశారు. గాంధీ భవన్‌లో బుధవారం "అందుబాటులో ప్రజాప్రతి నిధులు కార్యక్రమంలో" మదన్‌మోహన్‌రావు ప్రజాసమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారంకు అధికారుల దృష్టికి తీసుకెళ్ళారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మధన్ మోహన్ రావు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టునిర్మాణంలో భాగస్వామ్యం అయిన వారిఎవరు ఆస్తులు లెక్క కట్టినా అంచనాకు మించిఉన్నాయని ఎసిబి సోదాలలో వెల్లడవుతున్నాయన్నారు. ఇఎన్‌సి మురళీధర్ రావు దగ్గరే ఐదువందలకోట్ల రూపాయల పైన ఉన్నాయి అంటే కెసిఆర్ ,కేటీఆర్, హరీష్ దగ్గర ఎంత ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. శ్రీధర్ ,హరిరామ్ నాయక్‌ల దగ్గర ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయి. కాళేశ్వరం నిర్మాణంలో భాగస్వామ్యం అయిన ప్రతీ ఒక్కరిపై విచారణ జరపాలి. కెసిఆర్ అసమర్థతతో ప్రాజెక్టులు పూర్తి కాలేదని ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో పదేళ్ల ఇరిగేషన్‌శాఖను కేసీఆర్ ,హరీష్ రావే చూసారని ఆయన గుర్తుచేశారు.

# దళితబంధుపై కెటిఆర్ మొసలి కన్నీరు

## చొప్పదండి ఎమ్మెల్యే ఎం.సత్యం

**హైదరాబాద్,జూలై 16,ప్రభాతవార్త:** పదేళ్ళు అధికారంలో ఉండి ఎందుకు దానిని పూర్తిగా అమలు చేయలేదని దళితబంధు పై కెటిఆర్ మొసలి కన్నీరు కారుస్తున్నాడని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం విమర్శించారు. సిఎల్‌పి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ పదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు కెసిఆర్,కెటిఆర్ కి దళితులు గుర్తుకురాలేదన్నారు. దళిత బంధుకోసం రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేయాలని దళితులను రెచ్చగొడుతున్నాడని ఆరోపిం చారు. హుజురాబాద్ ఉపఎన్నిక కోసం మీ పీఠం కదులుతుందని దళితబంధు స్కీం తీసుకువచ్చారని కేవలం మూడు నాలుగు మండలాల్లో దళిత బంధు స్కీం మొదలు పెట్టారన్నారు.

ఆ కొద్ది మండలాలలో దళితబంధు కింద మీరు వాళ్లకు ఇచ్చిన చెక్‌లు కూడా చెల్లకుండా ద్రోహం చేశారని దుయ్యబట్టారు. రాజకీయ లబ్ధికోసం స్కీంలు పెట్ట డం తప్ప మీకు దళితులపైన ఏమాత్రం ప్రేమ లేదన్నారు. కాళేశ్వరం గొప్ప ప్రాజెక్టు, ప్రపం చంలో ఎవరూ కట్టలేదని చెప్పుకున్నారు నెల రోజుల్లో ముగ్గురు ఇంజనీర్ల కళ్ల బైర్లు

# నీళ్లొచ్చాయో, లేదో రైతుల్నే అడుగుదాం

## దమ్ముంటే రా.. చిన్న సీతారాం తండాకు వెళ్దాం

## కాళేశ్వరంపై సిఎం రేవంత్‌కు మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి సవాల్

## పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్‌తో వివరించిన మాజీ మంత్రి



**సూర్యాపేట, జూలై 16 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని మాజీ సీఎం కట్టించిన కాళేశ్వరం ప్రాజెక్టు గురించి అసలు వాస్తవాలపై, రైతులకు అర్థమయ్యే విధంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రైతులకు నీళ్ళొచ్చాయో లేదో రైతుల వద్దకే వెళ్లి తెలుసుకుందం అని దమ్ముంటే రా..చిన్న సీతారాం తండాకు వెళ్దాం..అక్కడి రైతు చేతికే చెప్పు ఇద్దాం,వాళ్ల భూములకు నీళ్ల అందలేదంటే నన్ను కొడతారు. నీళ్లు అందినాయంటే నిన్ను కొడతారని ఎద్దువా చేశారు. ఇంటి దొంగలను దొరకబట్టి. ఇక్కడనే పాతి పెట్టాలె, కండ్ల ముందు నీళ్లు పోతుంటే,రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు, కాళేశ్వరంపై కాంగ్రెస్ వర్గం మీడియా దుష్ప్రచారం చేసిందని ఆరోపించారు. కూలిందన్న ప్రాజెక్టుపై నేనే స్వయంగా కారులో తిరిగి వచ్చిన సాక్షాలన్నీ ప్రజల కళ్ళముందుంచిన.,ఇసుక దందాకోసమే కాళేశ్వరం నీళ్ల ఇస్తలేరు,ఆ దారిలో 9 కిలోమీటర్లకు పైగా ఇసుక లారీలు ఆగి ఉన్నాయి,ప్రపంచంలోనే అద్భుతమైన ప్రాజెక్టు నిర్మించిన ఘనత కేసీఆర్ ది మాత్రమే.సూర్యాపేట జిల్లాకు లక్షలాది ఎకరాల్లో కాళేశ్వరం నీళ్లందించినం.కాళేశ్వరం కూలేశ్వరం అయిందని కాంగ్రెస్ బిజెపిలో విష ప్రచారం చేశాయి, కన్నెపల్లి నుంచి 380 కిలోమీటర్ల మేర ప్రవహించి సూర్యాపేటకు నీళ్లు వస్తున్నాయి, ఇసుక దందా కోసమే కాళేశ్వరం నీళ్ల ఎత్తిపోయడం లేదు.దీంతో రేవంత్ కు స్వామి కార్యం, స్వకార్యం రెండూ నెరవేరుతున్నాయి.పోయిన యాసంగిలో పొలాలు ఎందుకు ఎండినయో సమాధానం చెప్పాలి. నీళ్ల పారె కాలువల్లో నేడు తుమ్మలు, సర్కారు చెట్లు మోలుస్తున్నాయ్, చంద్రబాబు లాంటి నీటిదొంగలతో చర్చలెందుకు, చంద్రబాబు పంపిన వాళ్ళను సలహాదారులుగా పెట్టి మరింత దిగజారినవ్, మేడిగడ్డలో ఒకటి, రెండు పిల్లర్లు మాత్రమే కుంగిపోయినయ్, మోటార్లు పాడైతే రిపేర్ చేయించుకోమా, కుంగిన పిల్లర్‌ను రిపేర్ చేయకుండా.. కుంటిసాకుతో రైతులను కన్నీళ్ల పెట్టిస్తున్నారు,చరిత్రలో ఎప్పుడు లేనివిధంగా గోదావరిలో 38 లక్షల క్యూసెక్కుల వరద నీరు,కాళేశ్వరం అంటే 3 బ్యారేజీలు,15 రిజర్వాయర్లు 19 సబ్ స్టేషన్లు, 21 పంపు హౌజ్ లు అన్ని.203 కిలోమీటర్ల మీద సొరంగాలు.. 1531 కిలోమీటర్ల మేర గ్రావిటీ కెనాల్స్,98 కిలోమీటర్ల మేర ప్రెజర్ మెయిన్స్,141 టీఎంసీల స్టోరేజ్ కెపాసిటీ,530 మీటర్ల ఎత్తుకు లిఫ్టు, 240 టీఎంసీల నీటి వినియోగం ఉన్నది.ఇది కాళేశ్వరం ప్రాజెక్టు సమగ్ర స్వరూపం,ఇప్పుడు నీళ్ల ఇస్తే కాళేశ్వరం పైన చేసిన ఆరోపణలు తప్పని తేలుతుందని భయం,కెసిఆర్‌కు మంచి పేరు వస్తుందని మరో భయం పట్టుకుంది. ఇప్పుడు నువ్వు ఏదో కుంటి సాకులు చెబితే రైతులు నమ్మరు,ఇకనైనా చంద్రబాబుకు గులాంగిరి మాని.. తెలంగాణ రైతాంగంపై దృష్టి పెడితే మంచిది. నీళ్ల ఇస్తే రైతులు పంట సాగు చేసుకుని బాగుపడతారని రైతులతో రాజకీయం చేస్తే మంచిది కాదని అన్నారు. రైతులు అధిక సంఖ్యలో పాల్గొని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి చెప్పిన విషయాన్ని పూర్తిగా తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మాజీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఎంపీలు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాంటేషన్ పోడులో ఘర్షణ

## ఫారెస్టు వర్సెస్ పోడుదారులు

## బలవంతంగా గుడిసె తొలగింపునకు అధికారుల యత్నం

## అడ్డుకున్న పోడుదారులు



**కారేపల్లి, జూలై 16 ప్రభాతవార్త:** సింగరేణి మండలం మాణిక్యారరాఎర్రబోడు ఊటవాగు సమీపంలోని ప్లాంటేషన్ పోడు లో పోడుదారులు, ఫారెస్టు అధికారుల మధ్య బుధవారం ఘర్షణ జరిగింది. పోడులో పోడుదారులు వేసుకున్న గుడిసెలను తొలగించే క్రమం ఇరువర్గాల మధ్య తోపులాట, నెట్టుకోవటం చోటుచేసుకుంది. మహిళలను చూడకుండా ఫారెస్టు అధికారులు మహిళ పోడుదారులపై దాడికి దిగారు. అదే స్థాయిలో పోడుదారులు ప్రతిఘటించారు. ఐదేండ్లుగా ప్లాంటేషన్ పోడు సమస్య ఫారెస్టు అధికారుల నాన్చుదోరణితో జఠిలం అయింది. ప్రత్యామ్నాయ పోడు చూపుతామని 2020లో ప్లాంటేషన్ కోసం 50 హెక్టార్ల పోడును 60 మంది పోడుదారుల నుండి సేకరించారు. పోడు నిర్వాసితులకు ప్రత్యామ్నాయం చూపకుండా దాటవేత ద్రోరణి అవలంభిస్తుండటంతో మూడేండ్లుగా ప్లాంటేషన్ పోడులో ఉద్రిక్తత పరిస్థితిలు నెలకొంటున్నాయి. ఈ ఏడాది సైతం పోడుదారులు పోడులో విత్తనాలు వేసి అక్కడే గుడెసెలు వేసుకోని ఉంటున్నారు. దీనిపై ఎఫ్‌డీవో సైతం ఆప్రాంతాన్ని సందర్శించి ఐదు రోజులలో దానిపై నిర్ణయం తీసుకుంటాని తెల్పారు. అయినా ఎటువంటి చర్యలు లేక పోవటంతో పోడుదారులు ప్లాంటేషన్ పోడు సాగుకు ఉపక్రమించారు. చర్చలకు పిలిచి గుడిసె పీకేయత్నం పోడుదారులను, ప్రజాసంఘాల నాయకులను ఎఫ్‌డీవో వస్తున్నారు. చర్చలకు రావాలని రేంజ్ కార్యాలయం నుండి పిలిచారు. చర్చలకు ప్రజాసంఘాల నాయక్కులైన కే.నరేంద్ర, వజ్జా రామారావు, అజ్మీర శోభన్‌నాయక్ లు పోడు వద్దకు వచ్చారు. పోడుదారులతో చర్చలు చేయకుండానే ఎఫ్ఆర్వో , ఎఫ్ఎస్వో లు చక్రవర్తి, వీరభద్రం ఆధ్వర్యంలో ఫారెస్టు అధికారులు ప్లాంటేషన్‌కు చేరుకోని అక్కడి ఉన్న గుడిసెను తీసివేయాలని డిమాండ్ చేయటంతో పాటు దానిని పీకటంతోపాటు అరక వస్తువులను ధ్వంసంకు ప్రయత్నించటంతో మహిళా పోడుదారులు అడ్డుకున్నారు. దీంతో వారి మధ్య మాటామాట పెరిగింది. కరపటి అరుణ, మల్లమ్మ అనే మహిళలను ఫారెస్టు అధికారులు నెట్టివేయటంతో ఘర్షణ జరిగింది. మహిళలని చూడకుండా మగ ఫారెస్టు అధికారులు దౌర్జన్యం చేశారు. అదే స్థాయిలో పోడుదారులు ఎదురించి నిలిచారు. ప్రజాసంఘాల నాయకులు కే.నరేంద్ర, వజ్జా రామారావు, అజ్మీర శోభన్ లు ఘర్షణను నివారించే ప్రయత్నం చేసినా ఫారెస్టు అధికారులు మొండిగా వ్యవహరించి మహిళలపై దౌర్జంకు దిగారు. పోడులో ఘర్షణ విషయం తెలుసుకున్న కారేపల్లి ఎస్సై బీ.గోపి సంఘట స్థలానికి చేరుకున్నారు. ఇరువర్గాలను సముదాయించారు. విషయాన్ని ఫారెస్టు డివిజన్ అధికారి దృష్టికి తీసుకెళ్ళారు. సమస్య పరిష్కారంకు రెండు రోజుల గడువు కోరారు. అప్పటి వరకు ఇరు వర్గాలు ఆ ప్రాంతంలో ఎలాంటి పనులు చేపట్టవద్దని ఎస్సై గోపి సూచించారు. దీంతో ఇరువర్గాలు అక్కడి నుండి వెళ్ళిపోయారు. దీనిపై ఇరువర్గాలు కారేపల్లి పోలీసులకు ఫిర్యాదులు చేసుకున్నారు.

# రాష్ట్ర ఏర్పాటులో న్యాయవాదులు కీలక పాత్ర పోషించారు

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు




బుధవారం రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్‌లో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు

**హైదరాబాద్, జూలై 16 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో న్యాయవాదులు ఎంతో కీలక పాత్ర పోషించారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్‌రావు అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ కార్యక్రమంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎన్. రాంచందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రాజ్యసభ, లోక్‌సభలలో సుమారు 250 మంది న్యాయవాదులు పార్లమెంటు సభ్యులుగా ఉన్నారన్నారు. న్యాయం కోసం ఎలా పనిచేస్తామో, ప్రజల సేవలో కూడా అలాంటి అంకితభావంతో పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు సేవ చేయడం కోసమే రాజకీయాల్లోకి రావాలని, గెలిచినా, ఓడిపోయినా, నేను నమ్మిన సిద్ధాంతాల కోసం మాత్రమే పని చేస్తున్నానన్నారు. డబ్బు కోసం ఎప్పుడూ రాజకీయాలు చేయలేదని, తెలంగాణలోని రాజకీయ సంస్కృతిని మనం మార్చాలన్నారు. న్యాయవాదులు కదలితే దేశమే కదులుతుందన్నారు. నేను కూడా అడ్వకేట్ కమ్యూనిటీకి చెందినవాడినే కాబట్టి, ఇలాంటి వేదికపై మాట్లాడే అవకాశం నాకు లభించిందని అన్నారు. మనం వేర్వేరు రాజకీయ పార్టీలకు చెందినప్పటికీ, కోర్టులో వాదనలు నడిపిన తర్వాత బయట మాత్రం కలిసిమెలిసి ఉంటామని, అరుణ్ జైట్లీ, కపిల్ సిబల్, అభిషేక్ మను సింఘ్వీ వంటి ప్రముఖ న్యాయవాదులు వేర్వేరు పార్టీలకు చెందినవారైనా, కోర్టులో కలిసి పని చేశారు. యువ న్యాయవాదులు ఈ ప్రొఫెషన్‌ను సిన్సియర్‌గా తీసుకొని పని చేయాలన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిస్థితులను మనం రోజూ చూస్తున్నాం. అసెంబ్లీ సమావేశాలు చూడాలంటే చాలా మంది భయపడుతున్నారు. కొత్త కొత్త బూతులు నేర్చుకోవాల్సి వస్తుందని ప్రజలు చెప్తున్నారని అన్నారు.

# బిసి రిజర్వేషన్లపై బిజెపి-బిఆర్ఎస్‌లది తప్పుడు ప్రచారం

## ఆగస్టు 7న గోవాలో 'ఓబిసిల జాతీయ మహాసభ': జాజుల శ్రీనివాస్‌గౌడ్



మహాసభ పోస్టర్ ఆవిష్కరిస్తున్న జాజుల, గణేష్‌చారి, కుల్కచర్ల శ్రీనివాస్,శ్యాంకురుమ, విక్రంగౌడ్ తదితరులు

**హైదరాబాద్,జూలై 16,ప్రభాతవార్త:** బీసీ రిజర్వేషన్ల పెంపు పై బిజెపి టిఆర్ఎస్ నేతలు అదేపనిగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం జీవో ఇచ్చిన, ఆర్డినెన్స్ తెచ్చిన కోర్టులలో నిలువదని అని గ్లోబల్ ప్రచారానికి తెగబడుతున్నారని ఇలాంటి ప్రచారాలు మానుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ బిజెపి టిఆర్ఎస్ నేతలకు విజ్ఞప్తి చేశారు. ఆగస్టు 7న గోవాలో జరిగే జాతీయ ఓబీసీ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ ఈరోజు బీసీ కుల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మహాసభ పోస్టులను కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి లతో కలిసి జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు, కేంద్రమంత్రి బండి సంజయ్‌లు నిన్న బీసీ రిజర్వేషన్లపై అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని,42 బీసీ రిజర్వేషన్లలోనే 10 శాతం ముస్లింలకు రిజర్వేషన్లు అమలు చేస్తున్నారని ఆరోపించడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తెలంగాణ ప్రభుత్వం బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లను పెంచుతూ తెలంగాణ అసెంబ్లీలో బిల్లు ఆమోదించి గవర్నర్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపి మూడు నెలలు పూర్తి అయినప్పటికీ నేటి వరకు ఆ రిజర్వేషన్ల బిల్లుకు ఆమోదం తెలప కుండా బీసీలకు అన్యాయం చేస్తూ పైగా మత ప్రతిపదికన రిజర్వేషన్లు ఉంటే మేము ఆమోదం తెలుపము అని చెప్పి తప్పించుకోవడం వారి దివాలకోరుతనానికి నిదర్శనమన్నారు. నిజంగా బీసీ రిజర్వేషన్లు పెంచాలంటే కేంద్ర ప్రభుత్వం పై టిఆర్ఎస్ ఢిల్లీలో ధర్నా చేపట్టాలని చేశారు .అలాగే బిసి రిజర్వేషన్లు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర గవర్నర్‌కి పం పించిన ఆర్డినెన్స్‌పై సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# సంక్షేమ స్కాలర్‌షిప్‌ల దరఖాస్తు గడువు పెంపు

**హైదరాబాద్, జూలై 16, ప్రభాతవార్త:** రాష్ట్రం లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీలు, వికలాంగుల విద్యార్థులు ఉపకార వేతనాలు పొందేందుకు గాను దరఖాస్తు చేసుకునే గడువును పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఈపాస్ స్కాలర్‌షిప్‌ల కోసం దరఖాస్తుల ప్రక్రియ ఈ నెల 1 న ప్రారంభమైంది.

ఫ్రెష్, రెన్యూవల్ స్కాల కోసం అర్హులైన విద్యార్థులు సెప్టెంబర్ 30 లోపు తమ దరఖాస్తులను సమర్పించాలని సంక్షేమ శాఖ అధికారులు వెల్లడించారు.

# పెండింగ్ బిల్లులు చెల్లించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి

## మాజీ సర్పంచ్‌ల జెఎసి అధ్యక్షుడు యాదయ్య గౌడ్

**హైదరాబాద్,జూలై 16,ప్రభాతవార్త :** పెండింగ్ బిల్లులు చెల్లించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని మాజీ సర్పంచ్‌ల జేఏసీ అధ్యక్షుడు సుర్వియాదయ్యగౌడ్ సిఎం, పంచాయితీరాజ్ శాఖ మంత్రికి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని కోరుతూ ఈ నెల 18న( శుక్రవారం) ఉదయం 11 గంటలకు ఇందిరాపార్క్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. అభివృద్ధి పనుల బిల్లులను ప్రభుత్వం విడుదల చేయకపోవడం వల్ల చాలా మంది సర్పంచ్‌లు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతున్నారని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వంపై నమ్మకం పెట్టుకుని, తమ స్వంత ఖర్చులతో అప్పులు చేసి, వడ్డీకి డబ్బులు తెచ్చి ప్రభుత్వ ఆదేశాలకు చేసిన సర్పంచ్‌లు ఇప్పుడు ఆ బిల్లులు రావడం ఆలస్యం కావడంతో భయంకరమైన ఒత్తిడిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పు చేసిన డబ్బులకు వడ్డీలు పెరిగిపోతున్నా, ప్రభుత్వం స్పందించకపోవడం ఎంతోమందిని ఆత్మహత్యలు చేసుకునే స్థితికి నెట్టేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధికి పనిచేసిన వారికి ఇది లభించాల్సిన న్యాయమైన జీతం అనుచితంగా పెండింగ్‌లో వేయడం చట్ట విరుద్ధమన్నారు. పెండింగ్ బిల్లులపై వెంటనే ప్రభుత్వం స్పందించక పోతే బాధితుల జాబితా పెరుగుతూనే ఉంటుందన్నారు. పెండింగ్ బిల్లుల అంశంపై ప్రభుత్వం స్పందిచక పోతేబాధిత మాజీ సర్పంచ్‌లు ఉద్యమానికి దిగక తప్పదని ఆయన హెచ్చరించారు.

# బిసి రిజర్వేషన్లకు బిజెపి వ్యతిరేకం: మంత్రి సీతక్క

**హైదరాబాద్,జూలై16,ప్రభాతవార్త:** బిసి రిజర్వేషన్లకు బిజెపి ఎప్పుడూ వ్యతిరేకమని మంత్రి సీతక్క ఒక ప్రకటనలో విమర్శించారు. కాంగ్రెస్ చేపటిన కులగణనను విమర్శించిన బిజెపి ఇప్పుడు దేశమంతటా కులగణన చేపటేందుకు సిద్ధమైందన్నారు. కర్ణాటకలో బిజెపి చేసినట్లుగానే తాము రిజర్వేషన్లు చేస్తే దానికి బిజెపి మతం రంగు పలుముతోందన్నారు. బిజెపి నేతలకు అణువణువుకుల దురహంకారం ఉండటంతోనే ఆ పార్టీ బీసీ కులగణనను మొదటి నుంచి వ్యతిరేకిస్తోందన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణనను సాధ్యమే కాదని బిజెపి మొదట్లో వాదించిందని, అయితే రాష్ట్ర ప్రభుత్వం కులగణనను విజయవంతంగా నిర్వహించి బిసిలకు 42 శాతం రిజర్వేషను అమలు దిశగా వెళ్తుంటే ఇప్పుడు కొర్రిలు పెట్టే ప్రయత్నం చేస్తోందని ఆమె ఆరోపించారు.

# బోనాలకు రండి.. ఆర్అండ్‌బి మంత్రికి ఆహ్వానం

**హైదరాబాద్,జూలై 16,ప్రభాతవార్త:** శ్రీభాగ్యలక్ష్మీ అమ్మవారి బోనాలకు హాజరుకావాలని ఆర్అండ్ బి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డిని ఆలయ ట్రస్టుబోర్డు కోరుతూ ఆహ్వానపత్రిక అందజేసింది. మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మవారి ఆశిస్సులతో రాష్ట్రం త్వరగా అభివృద్ధిచెందాలని ఆలయంకు తప్పక వస్తానని హామి ఇచ్చారు. బోనాల పండుగ ఉత్సవాలు పురస్కరించుకొని ఈనెల 20న ఆదివారం చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మి అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. ఈ నేపథ్యంలో మంత్రిని ఆలయ ట్రస్టీలు శశికళ సూర్యప్రకాష్ బుధవారం సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలసి, శాలువా కప్పి, ఆహ్వానపత్రిక అందజేశారు.

# మరో రూ.2,500 కోట్లు రుణం తీసుకున్న సర్కార్

**హైదరాబాద్, జూలై 16, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం మరో 2,500 కోట్ల రూపాయల మేర రుణాన్ని తీసుకున్నది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్వహించిన ఈవేలం ద్వారా ఆ రుణాన్ని సేకరించింది. ఇందుకు గాను ప్రభుత్వ బాండ్లను రిజర్వ్ బ్యాంక్‌కు సమర్పించింది. ఈ విధంగా సేకరించిన రుణంలో 32 ఏళ్ల కాల పరిమితి, 7.10 శాతం వార్షిక వడ్డీతో 1000 కోట్ల రూపాయలు, 35 ఏళ్ల కాల పరిమితి, 7.09 శాతం వార్షిక వడ్డీతో 1000 కోట్ల రూపాయలు, 38 ఏళ్ల కాల పరిమితి, 7.09 శాతం వార్షిక వడ్డీతో 500 కోట్ల రూపాయల చొప్పున ఈ రుణాన్ని తీసుకున్నది. ఈ విధంగా తెలంగాణతో కలిపి దేశంలోని 12 రాష్ట్రాలు మొత్తంగా 26,900 కోట్ల రూపాయల మేర అప్పులు తీసుకున్నాయి. కాగా ఈ 2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి జూన్ నెలాఖరు వరకూ తొలి క్వార్టర్‌కు గాను 14 వేల కోట్ల రూపాయలు, జూలై నుండి సెప్టెంబరు వరకూ రెండో త్రైమాసికంలో 12 వేల కోట్ల రూపాయల చొప్పున రుణం తీసుకుంటామని ఆర్థిక శాఖ ప్రతిపాదనలు పంపించింది. ఈ విధంగా ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరంలో మార్కెట్ రుణాల కింద మొత్తం 64,539 కోట్ల రూపాయలు సమీకరిస్తామని వార్షిక అంచనా బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది.

# వెన్నెల

## డూప్ లేకుండా

# మేజర్ సాహసం




ఇప్పుడు ఇండియన్ సినిమా దగ్గర ఇంకా ఎలాంటి అధికారిక అనౌన్స్‌మెంట్ కూడా లేకుండా ఊహించని లెవెల్ అది కూడా గ్లోబల్ లెవెల్ హైప్ ఉన్న సినిమా ఏదన్నా ఉంది అంటే అది సూపర్ స్టార్ మహేష్ బాబు, ఎస్ ఎస్ రాజమౌళి కాంబినేషన్ సినిమానే అని చెప్పవచ్చు. అయితే మహేష్ బాబు నుంచి ఒక స్పెషల్ క్వాలిటీ తన కెరీర్ ఆరంభం నుంచే ఉంది. ఇప్పుడు అదే మళ్ళీ ఈ భారీ ప్రాజెక్ట్ కోసం బయట పెట్టనున్నట్టుగా తెలుస్తుంది. మహేష్ బాబు తన కెరీర్ స్టార్టింగ్ లోనే టక్కరి దొంగ, ఒక్కడు, 1 నేనొక్కడినే ఇంకా పలు సినిమాల్లో చాలా రిస్క్ తో కూడుకున్న స్టంట్స్ చేసేసారు. ఇప్పుడు అంటే ఆ తరహా సినిమాలు తనకి పడట్లేదు కానీ రిస్క్ పరంగా మహేష్ కథ డిమాండ్ చేస్తే ఎంత దూరమైనా వెళ్లడం మహేష్ నైజం. ఇప్పుడు ఇదే డేరింగ్ అండ్ డాషింగ్ దూకుడుతో జక్కన్న కోసం ప్రాణం పెట్టి మరీ వర్క్ చేస్తున్నారట. ఈ సినిమాలో మేజర్‌గా అసలు డూప్‌కి నో చెప్పేస్తున్నారట. ఎలాంటి రిస్క్ అయినా కూడా మహేష్ బాబే చేయాలని ఫిక్స్ అయ్యినట్టుగా తెలుస్తుంది. ఈ సినిమా కోసం మహేష్ బాబు తన బెస్ట్ ఇవ్వాలనే చూస్తున్నారట. సో ఈ బిగ్ ప్రాజెక్ట్‌లో మాత్రం మహేష్ బాబు నుంచి ఊహించని స్టంట్స్ మనం ఆశించవచ్చు.

# మనీషాకు అరుదైన గౌరవం



బాలీవుడ్ సీనియర్ నటి మనీషా కొయిరాలాకు అరుదైన గౌరవం దక్కింది. లండన్ లోని యూనివర్సిటీ ఆఫ్ బ్రాడ్‌ఫోర్డ్ ఆమెకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఈ విషయాన్ని మనీషా తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా తెలియజేస్తూ సంతోషం వ్యక్తం చేశారు. అలాగే డాక్టరేట్ ప్రధానం చేసిన వీడియోను కూడా పంచుకున్నారు. తనకు విద్య చదువుకోవడం ద్వారా కాకుండా నిజ జీవిత అనుభవాల ద్వారా వచ్చిందని తెలిపారు. ఈ మేరకు మనీషా తన పోస్టులో ఇలా రాసుకొచ్చింది.. నేను సాంప్రదాయ విద్యా మార్గం ద్వారా వచ్చిన వ్యక్తిగా ఇక్కడ నిలబడలేదు. జీవితంలో ఎదుర్కొన్న కష్టాలు, వైఫల్యాల నుంచి నేర్చుకున్న వ్యక్తిగా నిలబడ్డాను. ఈ గౌరవం నేను మాటల్లో చెప్పలేనంత విలువైనది. మీరు ఎక్కడి నుంచి జీవితం ప్రారంభించినా.. చివరికి మీ ప్రయాణం ముఖ్యమని ఇది రుజువు చేస్తుంది. నా కథకు విలువనిచ్చి, గుర్తించిన యూనివర్సిటీ ఆఫ్ బ్రాడ్‌ఫోర్డ్‌కు కృతజ్ఞతలు అని పోస్ట్ పెట్టారు.

# ఇండియన్ 3 రావడం పక్కా



యూనివర్సల్ హీరో కమల్ హాసన్ హీరోగా నటించిన ఎన్నో ఐకానిక్ హిట్ చిత్రాల్లో ఇండియన్ కూడా ఒకటి. మావెరిక్ దర్శకుడు శంకర్‌తో చేసిన ఈ సినిమాకి ఎంతో మంచి పేరుంది. అయితే దీనికి సీక్వెల్ అనౌన్స్ చేసినప్పుడు కలిగిన హైప్ అది రిలీజ్ అయ్యాక మాత్రం వాటిని అందుకోలేదు. అయితే దీనికి ముందే మేకర్స్ పార్ట్ 3ని కూడా లాక్ చేసేసుకున్నారు. కానీ పార్ట్ 2 విఫలం అయ్యేసరికి ఈ పాటికే వచ్చేయాల్సిన ఇండియన్ 3 మాత్రం ఇంకా రాలేదు. మధ్యలో చాలా తతంగమే నడిచింది. సినిమా ఆగిపోయింది అని అలానే డైరెక్ట్ ఓటిటిలోకి వస్తుంది అంటూ పలు కామెంట్స్ వినిపించాయి. కానీ దర్శకుడు శంకర్ మాత్రం ఇండియన్ 3 ఉందని కన్ఫర్మ్ చేశారు. అయితే లేటెస్ట్ ట్విస్ట్ గా తమిళ సినీ వర్గాలు నుంచి ఇండియన్ 3 డెఫినెట్ గా వస్తుందనే అంటున్నారు. అలాగే ఒక సాంగ్ ఇంకా కొన్ని పోర్షన్స్ షూట్ మిగిలి ఉందని వాటిని తెరకెక్కిస్తారని కొత్త రూమర్లు మొదలయ్యాయి. మరి ఇందులో ఎంతవరకు నిజం ఉంది అనేది వేచి చూడాలి.



# ఐదు భాషల్లో ఆశ

మలయాళ సినిమా రంగానికి చెందిన ప్రముఖ నటీనటులు ఊర్వశి , జోజు జార్జ్ కలిసి క్రేజీ మల్టీ లింగ్వల్ మూవీలో నటిస్తున్నారు. తాజాగా పూజా కార్యక్రమాలతో మొదలైన ఆ సినిమా ఆశ అనే పేరు పెట్టారు. అజిత్ వినాయక ఫిల్మ్స్ సమర్పణలో, వినాయక అజిత్ నిర్మిస్తున్న ఈ చిత్రం ద్వారా సఫర్ సనల్ డైరెక్టర్ గా పరిచయం అవుతున్నారు. జోజు జార్జ్, రమేష్ గిరిజ, సఫర్ సనల్ సంయుక్తంగా దీనికి స్క్రీన్ ప్లే, డైలాగ్స్ రాశారు. త్రిక్కక్కర వామన మూర్తి ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమంతో ఆశ చిత్రం ప్రారంభమైంది. జోజు జార్జ్, సినిమాటోగ్రాఫర్ మధు నీలకందన్, దర్శకుడు సఫర్ సనల్ జ్యోతి ప్రజ్వలన చేశారు. జోజు జార్జ్ క్లాప్ కొట్టగా, మధు నీలకందన్ కెమరా స్విచ్ ఆన్ చేశారు. ఈ వేడుకలో ఆశ టైటిల్ లుక్ పోస్టర్ లాంచ్ చేశారు. ఇది ఆడియన్స్‌లో ఆసక్తిని రేకెత్తించేలా ఉంది. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ సైతం అదే రోజు మొదలైంది. విజయ రాఘవన్, ఐశ్వర్య లక్షి ్మ, పాణి ఫేమ్ రమేష్ గిరిజ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఆశ ఐదు భారతీయ భాషల్లో పాన్ ఇండియన్ మూవీగా విడుదల కానుంది. ఈ సినిమాకు మిథున్ ముకుందన్ సంగీతం అందిస్తున్నారు.



## నదివే నువ్వు నదివే..

# నీ మార్పే రానుంది వినవే

నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షి త్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా 'ది గర్ల్ ఫ్రెండ్'. ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు. బుధవారన 'ది గర్ల్ ఫ్రెండ్' సినిమా నుంచి నదివే...రికల్ సాంగ్ ను హిందీతో పాటు తమిళ, తెలుగు, కన్నడ, మలయాళం..ఐదు భాషల్లో రిలీజ్ చేశారు. నదివే... పాటను బ్యూటిఫుల్ మెలొడీగా కంపోజ్ చేసి పాడారు మ్యూజిక్ డైరెక్టర్ హేషమ్ అబ్దుల్ వాహబ్. రాకేందు మౌళి లిరిక్స్ అందించారు. నదివే నువ్వు నదివే, నీ మార్పే రానుంది వినవే. నదివే నువ్వు నదివే..నీకే నువ్వియాలి విలువే..సిలువ బరువేమోయక, సులువు భవితే లేదుగా, వెన్నెల వలదను కలువే నువ్వుగా..నదివే నువ్వు నదివే.. అంటూ ప్రేయసి ప్రత్యేకతను పొగుడుతూ పొయెటిక్ గా సాగుతుందీ పాట. చిత్రీకరణ తుది దశలో ఉన్న ఈ సినిమా రిలీజ్ డేట్‌ను మేకర్స్ త్వరలోనే అనౌన్స్ చేయబోతున్నారు. నటీనటులు రశ్మిక మందన్న, దీక్షి త్ శెట్టి, తదితరులు. టెక్నికల్ టీమ్‌లో సినిమాటోగ్రఫీ కృష్ణన్ వసంత్, సంగీతం హేషమ్ అబ్దుల్ వాహబ్, కాస్ట్యూమ్స్ శ్రావ్య వర్మ, ప్రొడక్షన్ డిజైన్ ఎస్ రామకృష్ణ, మోనిక నిగోత్రి, పీఆర్ఓ జి.ఎస్.కే మీడియా,వంశీ కాక, మార్కెటింగ్ ఫస్ట్ షో సమర్పణ అల్లు అరవింద్ బ్యానర్స్ గీతా ఆర్ట్స్,ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ నిర్మాతలు ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి



## సినిమా చేయాలంటే .. / అన్నీ వదిలేయక్కరలేదు

ఒక సినిమా చేయాలంటే అన్ని వదిలేసుకుని రావాలి అనే ఒక ఆలోచనకు భిన్నంగా డైరెక్టర్ కొత్తపల్లిలో ఒకప్పుడు సినిమాని తీశారు. ఇందులో అన్ని మనకి తెలిసిన పాత్రలే మన చుట్టూ ఉన్న పాత్రలే అనిపించాయి అని హీరో రానా దగ్గుబాటి అన్నారు. ఈ నెల 18న సినిమా విడుదల కానుంది.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రీరిలీజ్ ప్రెస్ మీట్‌లో మూవీ ప్రజెంటర్ రానా దగ్గుబాటి మాట్లాడారు. డైరెక్టర్ ప్రవీణ కార్డియాలజిస్ట్. తను ప్రాక్టీస్ చేస్తూనే ఈ సినిమా తీశారు. అలాగే మనోజ్ కూడా జాబ్ చేస్తున్నాడు. ఇతర వృత్తుల్లో, వ్యాపకాల్లో ఉంటూ కూడా సినిమా తీయవచ్చని వారు నిరూపించారు. ఇలాంటి మరిన్ని మంచి సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను. మనోజ్ మస్త్ హీరో లాగా ఉన్నాడు.

తనని స్క్రీన్ మీద చూస్తున్నప్పుడు చాలా నచ్చాడు.

మంచి యాక్టర్ అని పేర్కొన్నారు. రానా గారు వల్లే కేరాఫ్ కంచరపాలెం సినిమా జనాల్లోకి వెళ్ళింది. రానాగారి లాంటి బిగ్ ప్రొడక్షన్ హౌస్ నాలాంటి ఫిలిం మేకర్స్ చేస్తున్న సినిమాల్ని సపోర్ట్ చేయాలంటే ఆడియన్స్ వచ్చి తప్పకుండా థియేటర్స్‌లో చూసి సపోర్ట్ చేయాలి.

హీరో మనోజ్ చంద్ర మాట్లాడుతూ.. కష్టపడి నిజాయితీగా ఒక సినిమా తీస్తే ఆడియన్స్ ఎప్పుడూ కూడా ఆదరిస్తారని మరోసారి నిరూపించారు అని పేర్కొన్నారు. యాక్టర్ రవీంద్ర విజయ్, యాక్టర్ బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

# వేశ్య పాత్రకు గ్రీన్‌సిగ్నల్



శ్రీకాంత్ ఓదెల నాని కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న మాస్ యాక్షన్ డ్రామా పారడైస్‌లో కాయదు నటిస్తున్నట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఇందులో నానికి జోడీగా వేశ్య పాత్రలో కనిపించబోతుందని టాక్. సాధారణంగా హీరోయిన్లు వేశ్య పాత్రలు చేయడానికి వెనకడుగు వేస్తారు. కానీ, పాత్ర బలంగా ఉండడంతో కాయదు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఒకవేళ నిజంగానే సినిమాలో ఈ పాత్ర ప్రభావం బలంగా ఉంటే కాయదు కెరీర్ కి కీలకంగా మారుతుందని నెటిజన్లు అనుకుంటున్నారు. ఇది మాత్రమే కాదు నాని కాయదు మధ్య బోల్డ్ సీన్స్ కాస్త ఎక్కువగానే ఉన్నట్లు టాక్. ఇదిలా ఉంటే ఇటీవలే నాని పారడైజ్ సెకండ్ షెడ్యూల్ షూటింగ్‌లో జాయిన్ అయ్యారు. హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో జరుగుతున్న ఈ షెడ్యూల్‌లో నానికి సంబంధించిన కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. వచ్చే ఏడాది మార్చి 26న ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. దసరా తర్వాత నాని శ్రీకాంత్ ఓదెల కాంబోలో రాబోతున్న ఈమూవీపై ఫ్యాన్స్‌లో అంచనాలు భారీగా ఉన్నాయి. అంతేకాదు ఇప్పటికే విడుదలైన గ్లిమ్స్ వీడియోలో మాస్ అండ్ రగ్గడ్ అవతార్ లో నాని లుక్ విపరీతమైన హైప్ క్రియేట్ చేసింది.

# అందుకే నేను ఒప్పుకోలేదు



సన్సేషనల్ క్రైమ్ థ్రిల్లర్ ఆ గ్యాంగ్ రేపు3 త్వరలోనే ప్రముఖ ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది. కాగా ఈ చిత్రం కంటెంట్ ట్రైలర్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో అతిథిగా విచ్చేసిన నటుడు, కొరియోగ్రాఫర్ ఆటా సందీప్ మాట్లాడుతూ గ్యాంగ్ రేపు.. షార్ట్ ఫిల్మ్‌గా వైరల్ అయ్యింది. దీని రెండో భాగంలో నేను చేశాను. అది కూడా బాగా హిట్ అయ్యింది. ఆ గ్యాంగ్ రేపు 3కి అడిగారు. కానీ నేను ఒప్పుకోలేదు. నేను కొరియోగ్రాఫర్‌గానే ఉండాలనుకుంటున్నాను. ఇంత బోల్డ్‌గా ఉన్న పాత్రను చేయాలనుకులోదు. అందుకే ఈ సినిమా చేయలేదు. చాలా కారణాలతో ఈ సినిమా చేయలేదు. ఈటీమ్‌తో నాకు చాలా మంచి స్నేహం ఉంది. ఫీచర్ ఫిలిం చేసి, కథ నచ్చి ఓటీటీ కోసం మంచి పాషన్‌తో ఈ సినిమా చేశాడు. ఈ ట్రైలర్, బోల్డ్‌గా ఉంది. నేడు సమాజంలో జరుగుతున్న పరిణామాలను కూడా ఈ సినిమాలో దర్శకుడు చర్చిస్తున్నాడు. తప్పకుండా ఈ సినిమా ఓటీటీలో అందరి ఆదరణ పొందాలని కోరుకుంటున్నాను అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ నిర్మాత నన్ను నమ్మి బాగా ఖర్చు పెట్టారు. డిఫరెంట్ కాన్సెప్ట్‌తోచేసిన ఈ సినిమా బ్లాక్‌బస్టర్ అవుతుంది. నిర్మాత మాట్లాడుతూ దర్శకుడిని నమ్మి ఈ సినిమా చేశాను. కొత్త టీమ్‌తో చేశాం. ఈ సినిమా ప్రాసెస్‌లో నాకు ఈ చిత్రంపై ఇష్టం పెరిగింది అన్నారు. ఈ సమావేశంలో ఈ చిత్రంలో నటించిన నటీనటులు, సాంకేతిక నిపుణులు కూడా పాల్గొన్నారు. నరేన్ అన్నసాగరం, ప్రీతి సుందర్, సందీప్ సాండిలియా, దయానంద్ రెడ్డి, మహిపాల్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి బ్యానర్: సహచర ప్రొడక్షన్స్, నిర్మాత: నోక్షి యస్ నాగ్స్, దర్శకుడు: యోగేష్ కుమార్, డీఓపీ: నాని ఐనవల్లి, సంగీతం: కబీర్ రఫీ, ఎడిటర్: అనిల్ కుమార్ జల్లు .

# అన్నీ అడ్డంకులే



యూవీ క్రియేషన్స్ నిర్మిస్తున్న అనుష్క శెట్టి ఘాటి సినిమా సెప్టెంబర్‌లో విడుదలయ్యే అవకాశం కనిపిస్తోంది. ఇందులో గిరిజన మహిళగా అనుష్క పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నారు. అనుష్క శెట్టి, క్రిష్ జాగర్లమూడి కాంబినేషన్లో తెరకెక్కిన ఘాటి థియేటర్లలోకి వచ్చేందుకు పురిటి కష్టాలు పడుతోంది. ఈ సినిమా షూటింగ్ ఎప్పుడో పూర్తయినా అనేక కారణాలతో రిలీజ్ వాయిదా పడుతూ వస్తోంది. ఏప్రిల్‌లో రిలీజ్ అనుకుంటే వాయిదా పడింది. ఇక జులై 11న రిలీజ్ చేస్తామని నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ అధికారికంగా ప్రకటించినా మేకర్స్ నుంచి ఎలాంటి అప్‌డేట్ లేకపోవడంతో ఫ్యాన్స్ నిరాశకు గురయ్యారు. చాలామంది యూవీ క్రియేషన్స్ మీద ట్రోల్స్ గట్టిగా వేశారు. మీకు సినిమాలు తీయడం తప్పు.. టైమ్‌కి రిలీజ్ చేయడం చేతకాదని, సినిమాలు మానేసి వేరే ఏదైనా పని చేసుకోవచ్చు కదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొత్తానికి ఈ ట్రోల్స్ భరించలేక సినిమా రిలీజ్ వాయిదా వేస్తున్నట్లు అఫిషియల్‌గా ప్రకటించారు.

# వారంలో వార్ షురూ



బ్లాక్‌బస్టర్ ఐఆర్ఎఫ్ స్పై యూనివర్స్ నుంచి రానున్న వార్ 2 గురించి ప్రస్తుతం దేశమంతా ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఈ యాక్షన్ ఓరియెంటెడ్ స్పై డ్రామాని యష్ రాజ్ ఫిల్మ్స్ గ్రాండ్‌గా నిర్మించింది. ఈ వార్ 2 చిత్రం మరో ముప్పై రోజుల్లో బాక్సాఫీస్ వద్ద విధ్వంసం సృష్టించేందుకు రానుంది. అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో హృతిక్ రోషన్, ఎన్టీఆర్, కియారా అద్వానీ నటించిన సంగతి తెలిసిందే. ఈ హైఆక్టేన్ స్పై థ్రిల్లర్ ఆగస్టు 14న తెరపైకి గ్రాండ్‌గా రానుంది. వార్ 2 ముప్పై రోజుల్లో రానుందని తెలిసేలా మేకర్లు తాజాగా ఓ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో ప్రధాన పాత్రల్ని చూపించిన తీరు ఆకట్టుకుంటోంది. ఈ త్రయానికి చిత్రంలో ఉన్న ఇంపార్టెన్స్ చూపించేలా ఈ పోస్టర్‌ను డిజైన్ చేశారు. ఈ కొత్త పోస్టర్ అభిమానులలో ఉత్సాహాన్ని పెంచేసింది. హిందీ, తెలుగు, తమిళ భాషలలో విడుదల కానున్న వార్ 2 ఈ సంవత్సరంలోనే బిగ్గెస్ట్ రిలీజ్‌గా రికార్డులు క్రియేట్ చేయబోతోంది.

# పాట చిత్రీకరణలో చిరు, నయన్

మెగాస్టార్ చిరంజీవి, స్టార్ డైరెక్టర్ అనిల్ రావిపూడి కాంబోలో తెరకెక్కుతున్న క్రేజీ ప్రాజెక్ట్ మూడో షెడ్యూల్‌ను ప్రారంభించుకుంది. జూలై 16 నుండి కేరళలోని అలెప్పి పరిసర ప్రాంతంలో ఇది మొదలైంది. ఈ షెడ్యూల్ ఓ ప్రధానంగా చిరంజీవి, నయనతార పై ఓ పాటను చిత్రీకరిస్తారు. సంక్రాంతికి వస్తున్నాం మూవీకి కొరియోగ్రఫీ అందించిన భాను మాస్టర్ ఈ పాటకు వినూత్నరీతిలో నృత్యరీతులు సమకూర్చబోతున్నారు. అనంత శ్రీరామ్ రాసిన ఈ పాటకు భీమ్స్ స్వరాలు సమకూర్చారు. మెగాభిమానులు కన్నులకింపుగా ఈపాట రూపుదిద్దుకోబోతోంది. వచ్చే సంక్రాంతిని టార్గెట్ చేస్తూ అనిల్ రావిపూడి దర్శకత్వంలో సాహు గారపాటి, సుస్మిత కొణిదెల దీన్ని నిర్మిస్తున్నారు. కేరళలో జరుగుతున్న మూడో షెడ్యూల్ జూలై 23 వరకూ కొనసాగుతుంది

## అవకాశాలు రాక

# ఇలా..



నటనపై ఆసక్తితో కథల్ ఏ జాక్‌ఫ్రూట్ మిస్టరీ సినిమాతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చింది ఈ ముద్దుగుమ్మ. కానీ ఈ సినిమా ఆశించిన స్థాయి లో ఆకట్టుకోలేకపోయింది. అందం, గ్లామర్ పుష్కలంగా ఉన్నప్పటికీ అవకాశాలు రాకపోవడంతో.. సోషల్ మీడియాలో తన గ్లామరస్ ఫొటో షూట్లతో నెటిజన్లను ఆకట్టుకుంటోంది. వెరైటీ వెరైటీ దుస్తుల్లో బాడీ పార్ట్స్ కనిపించేలా ఫోటోలకు ఫోజిలిస్తూ సోషల్ మీడియాను హీటెక్కిస్తోంది. సోషల్ మీడియాలో ఆమె పోస్ట్ చేసిన ప్రతీ ఫోటో నిమిషాల్లో వైరల్ అవుతూ ఉంటుంది. ఈ బ్యూటీ అందాలను కొందరు పొగుడుతుండగా .. మరికొందరు ఏంటిది? అంటూ తిట్టిపో స్తున్నారు. గ్లామరస్ ఫోటోషూట్‌లతో పాటు, ఆమె తన వ్యక్తిగత జీవితం, ప్రయాణ అనుభవాలను కూడా సోషల్ మీడియాలో పంచుకుంటుంది మేఘా. సోషల్ మీడియాలో ఎల్లప్పుడూ ఫుల్ యాక్టీవ్ గా కనిపించే ఈ బోల్డ్ బ్యూటీ మిలియన్ పైగా ఫాలోవర్లు ఉన్నారు. తాజాగా పర్పుల్ బాడీ కాన్ గౌన్‌లో ఇన్నర్ వేర్స్ లేకుండా ఈ బ్యూటీ థై షో నెట్టింట వైరల్ అవుతోంది.

# కోటదాటి ప్రజాసేవ కోసం..

ఒకప్పుడు మహారాణులు, యువరాణులు కోట దాటి బయటికొచ్చేవారు కాదు. తమ రాజ్యంలోని ప్రజల కోసం తామేం చేయాలన్నా, తామే ఏ నైపుణ్యాలు నేర్చుకోవాలన్నా అన్నీ రాజభవనంలోనే సాగేవి. కానీ ఈ కాలపు యువరాణులు అలా కాదు. ప్రజా సేవ కోసం ప్రపంచాన్నే చుట్టేస్తున్నారు. విభిన్న రంగాల్లో అరితేరుతూ బహుముఖ ప్రజ్ఞాశాలిగా పేరు తెచ్చుకుంటున్నారు. మేవాడ్ రాకుమారి పద్మజా కుమారి సర్కార్ కూడా ఇదే కోవకు చెందుతుంది. తన తాతగారి స్ఫూర్తితో ఓ స్వచ్ఛంద సంస్థను నెలకొల్పిన ఆమె.. ఈ వేదికగా ఎన్నో సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. మరోవైపు కుటుంబ వ్యాపార బాధ్యతన్నీ చూస్తోంది. కోట దాటితేనే ప్రజల కష్టాలు తెలుస్తా యంటోన్న ఈ మోడ్రన్ ప్రిన్సెస్ గురించి కొన్ని ఆసక్తికర విశేషాలు తెలుసుకుందాం..



మన దేశంలో ఇప్పటికీ కొన్ని చోట్ల పలు రాజవంశాల ఉనికి కొనసాగుతోంది. ఆయా రాజవంశాలకు చెందిన కొంతమంది వారసులు కుటుంబ నేపథ్యంతో తమదైన ప్రత్యేకతతో సమాజంలో గుర్తింపు తెచ్చుకుంటున్నారు. రాజస్థాన్‌లోని మేవాడ్ రాజవంశంలో పుట్టిన పదజా కుమారి పర్మార్ కూడా వీరిలో ఒకరు. ప్రపంచంలోనే పురాతన రాజవంశాల్లో ఒకటైన ఈ రాజవంశానికి చెందిన 76వ సంరక్షకుడైన శ్రీజీ అరవింద్ సింగ్ మేవాడ్ కుమార్తె ఆమె. మహిళలకు చేయూత. ఈ యువరాణికి ప్రజాసేన అంటే చిన్నప్పట్నుంచే ప్రాణం. 1969లో తన తాతగారు 'మహారాణా ఆఫ్ మేవాడ్ చారిటబుల్ ఫౌండేషన్' అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి.. ఈ వేదికగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఇవి చూస్తూ పెరిగిన ఆమె.. తానూ పెద్దయ్యాక ప్రజాసేవ చేయాలని సంకల్పించుకుంది. ఈ ఆశయంతోనే 2013లో తన తాతగారి జ్ఞాపకార్థం ఫ్రెండ్స్ ఆఫ్ మేవాడ్ పేరుతో ఓ ఎన్జీవోను స్థాపించారు. ఆరోగ్యం, విద్య, మహిళా సాధికారత, సాంస్కృతిక వారసత్వం.. ఈ నాలుగు విషయాలపై అవగాహన కల్పించాలన్న ముఖ్యోద్దేశంతోనే ఈ స్వచ్ఛంద సంస్థ రూపొందించినట్లు చెబుతోంది పద్మజ. 'డాక్టర్ కుష్ పర్మార్ను వివాహం చేసుకున్నాక బోస్టన్‌లో స్థిరపడ్డా. ప్రస్తుతం అక్కడ్నుంచే సేవా కార్యక్రమాలు జరుగుతాయి. అలాగని పుట్టిన దేశాన్ని మర్చిపోలేదు. వీలు చిక్కినప్పుడల్లా ఉదయ్‌పూర్‌లోని మా ప్యాలస్‌కు వచ్చి వెళ్తుంటా, మా పూర్వీకుల్ని కలుస్తుంటా. నేను సేవా రంగంలో సేవాకి రావడానికి మా తాతగారే కారణం. ఇక్కడి మహిళలన్ని సాధికారత దిశగా నడిపించేందుకు వివిధ చేతివృత్తులలో శిక్షణ ఇప్పిస్తున్నా. ఈ క్రమంలోనే వాళ్ల రూపొందించిన ఉత్పత్తుల్ని ఇక్కడ జరిగే ఫెస్టివల్స్, ఎగ్జిబిషన్లలో ప్రదర్శించేలా ప్రోత్సహిస్తున్నా. ఇలా ఇకనకడి మహిళల చేతిలో తయారైన స్టోల్స్/స్కార్ఫ్లు దేశవిదేశీయుల్ని ఆకట్టుకుంటున్నాయి. దీనివల్ల వీరికి ఓ ఉపాధి మార్గమూ దొరికినట్లయింది. ఒక ప్రతి ఆడపిల్లలకూ చదువు ముఖ్యమని నేను నమ్ముతా. అందుకే ఇక్కడి బాలికల్ని విద్యావంతుల్ని చేయడానికి మా పూర్వీకులు స్థాపించిన ప్రభుత్వ బాలికల సీనియర్ సెకండరీ స్కూల్ నిర్వహణ బాధ్యతల్నీ చూసుకుం టున్న వారికి నాణ్యమైన విద్యను అందించేలా కృషి చేసునతన్నా అంటోంది పద్మజ.



**మధుమేహంపై యుద్ధం!** తన ఎన్జీవో వేదికగా బాలికలు, మహిళల అభ్యున్నతికి పాటుపడుతున్న ప్రిన్సెస్ పద్మజ.. ఆరోగ్య స్పృహ పెంచేందుకు కృషి చేస్తోంది. ముఖ్యంగా టైప్1 మధుమేహంపై అవగాహన పెంచేందుకు ఎన్నో కార్యక్రమాలు, నిపుణులతో ప్రత్యేక సెషన్స్ నిర్వహిస్తోందీ రాకుమారి. మధుమేహాన్నే ఎందుకు ఎంచుకోవాలంటే. ఈ ఆరోగ్య సమస్యతో కలిసి జీవించడం కష్టమో నాకు తెలుసు. ఎందుకంటే నాకు ఐదేళ్ల వయసులోనే టైప్-1 మధుమేహం ఉందనా నిర్ధరణ అయింది. పెరిగే అనేక సమస్యలు ఎదుర్కొన్నా. అయితే నాలా మరే ఈ అనారోగ్యం బారిన పడకుండా ఉండాలనే సంకల్పంతో నా ఎన్జీవో వేదికగా మధుమేహంపై అవగాహన పెంచుతోంది. ఇందులో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో శిశ సంరక్షణ కేంద్రాలు ఏర్పాటుచేయడం. గిరిజన చిన్నారులకు పోషకాహారం అందించడం, ఈ వ్యాధిపై అవగాహన పెంచేందుకుగ్రామీణ గిరిజన ప్రాంతాల ప్రత్యేక క్యాంపులు నిర్వహించడం.. వంటి వెన్నో చేస్తున్నాం. దీనితో పాటు ఆయా కంటి ఆస్పత్రుల సహకారంతో ఇక్కడి గ్రామాల్లో కంటి వైద్య శిబిరాలూ ఉచితంగా అందిస్తాం.. మరో వైపు మానసిక ఆరోగ్యం గురించి వివరిస్తున్నాం.. అంటోన్న ఈ మనసున్న యువరాణి.. 'బ్రేక్‌త్రూ టిఐడి గ్లోబల్' గానూ కొనసాగుతోంది. కొనసాగుతోంది

**వ్యాపారంలోనూ రాణిస్తూ!...** రాకుమారే అయినా.. క్షేత్రస్థాయికి వెళ్లి ప్రజల సమస్యల్ని తెలుసుకొని.. వాటిని దూరం చేసే ప్రయత్నం చేస్తోన్న పద్మజ..మరోవైపు మేవాడ్ రాజవంశానికి వారసురాలిగా తమ రాచరికపు సంప్రదాయాన్ని, సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడే బాధ్యతనూ తన భుజాలపై వేసు కుంది. ఈ క్రమంలోనే ఉదయ్‌పూర్‌లోని తమ రాజప్రాసాదానికి మరమ్మతులు చేయించడం, మోడ్రన్ హంగులద్దడం, రాజవంశానికి చెందిన పాత మ్యాప్స్‌ని డిజిటలైజ్ చేయించడం.. వంటివెన్నో నిర్వర్తిస్తోందీ బ్యూటిఫుల్ ప్రిన్సెస్. అంతేకాదు. తమ కుటుంబ వ్యాపారమైన 'హిస్టారిక్ రిసార్ట్ హోటల్స్' గ్రూప్ నిర్వహణ బాధ్యతల్నీ తన భుజాలకెత్తుకుంది పద్మజ. ❑

# అగ్నిమాపక దళంలో మహిళాశక్తి




**మహిళలకు సంప్రదాయ** ఉద్యోగాలైతే మేలు అన్న పరిస్థితులు ఇప్పుడు మారిపోయాయి. అంతరిక్షం నుంచి అగ్నిమాపక దళం వరకూ అన్నింటా అమ్మాయిలు తమ ప్రతిభను, శక్తి సామర్థ్యాలను చాటుతున్నారు. అందుకు ఉదాహరణే **శుభాంగి ఘులే** మహారాష్ట్రలోని పన్వేల్ మున్సిపల్ కార్పొరేషన్ (పీఎంపీ)లో ఫైర్ ఫైటర్‌గా పని చేస్తున్నారు. తాజాగా అమెరికాలోని అలబామాలో జరిగిన 21వ 'వరల్డ్ పోలీస్ అండ్ ఫైర్ గేమ్స్'లో కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు. ప్రపంచ యవనికపై భారతదేశ ప్రతిష్టను, దేశ మహిళాశక్తిని చాటి చెప్పారు. 50కి పైగా దేశాల నుంచి వచ్చిన అగ్రస్థాయి పోలీస్, ఫైర్‌ఫైటింగ్ నిపుణులతో ఈ పోటీలు జరిగాయి. ఇందులో అత్యంత కఠినమైన 'అల్టిమేట్ ఫైర్ ఫైటింగ్ చాలెంజ్'లో మెరుగైన ప్రదర్శన చేశారు. అత్యవసర పరిస్థితులలో వేగం, శక్తి. వ్యూహాత్మక నైపుణ్యాలను ఇందులో ఎక్కగడతారు. శుభాంగి ఉద్యోగంలో చేరిన ఏడాదిలోనే ప్రపంచస్థాయి పోటీల్లో పాల్గొనడం విశేషం ❑

# వినికిడి లోపించకుండా..





పెద్ద శబ్దాలు లోపలి చెవిలోని సున్నిత భాగాలకు హాని చేస్తాయి. ఇది వినికిడి ఆ వంటి సమస్యలకు దారితీయొచ్చు. టినిటస్లో చెవితో మోత మోగుతున్నట్టు నిరంకుశంగా వినిపిస్తోంది. వినికిడి వెంటనే తగ్గొచ్చు లేదా క్రమంగా తగ్గుతూ రావొచ్చు. ఎంత అంత ఎక్కువ హాని చేస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో వినికిడిని కాపాడుకోవటానికి పెద్ద శబ్దాలకు గురికాకుండా చూసుకోవటం, అలాంటి వాతావరణం నుండి బయటపడటం, స్పీకర్ల వంటి వాటి వాల్యూమ్‌ను తగ్గించుకోవడం. ఇలాంటివి సాధ ఇయర్ ప్లగ్స్, ఇయర్మాఫ్స్ వంటి సాధనాలు మేలు చేస్తాయి. ఇవి తీవ్ర శబ్దాలు చెవిల అడ్డుకోవటం ద్వారా వినికిడిని కాపాడతాయి. సంగీత కచేరీలు, ఆటల స్టేడియాలు, ప్రదర్శన వంటి వాటికి వెళ్లినప్పుడు వినికిడి రక్షణ పరికరాలు వాడు కోవటం మంచిది. వచ్చే పరిశ్రమలు, బోరు బావి తవ్వకం వంటి వాతావరణంలో పనిచేసే వారికీ ఇవి మేలు చేస్తాయి. ❑



# చంద్రవంక నగ వన్నెలెక్కువ





అందాన్ని పోల్చడానికి చందమామను మించిన ఉపమానం ఉండదు. అందుకే, ఆ నెలవంక మొగలుల కాలంల నాడే మగువల నగల డిజైన్లలో భాగమైపోయింది. నిజాం రాజ్యంలో చాంద్‌బాలీల రూపంలో చెవిన చేరి చమక్కున మెరిసింది. ఇక, ఆధునిక యుగంలోకి వచ్చేశాం. వాటినెవరు ఎంచుకుంటారనే సందేహాలను పటాపంచలు చేస్తూ.. ఈతరం ఆడపిల్లలూ మెచ్చేస్తున్నారు. చంద్రవంకతో తీర్చిదిద్దిన జ్యూయెలరీ డిజైన్లను ధరించి మురిసిపోతున్నారు. వారి అభిరుచులకు తగ్గట్లే మార్పులూ వచ్చేశాయి. ఒకప్పుడు ముత్యాలతో కనిపించాయి. ఇప్పుడు నవరత్నాలతో నగిషీలు చెక్కుతున్నారు. భారతీయత ఉట్టిపడే టెంపుల్ డిజైన్లతో తీర్చిదిద్దుతున్నారు. అందుకే, చాంద్‌బాలీలే కాదు, నెక్లెస్‌లు, హారాలు, పెండెంట్లు.. ఇలా ఒకటేమిటీ, అన్ని రూపాల్లోకీ తెచ్చేస్తున్నారు. మీరూ వాటినోసారి చూడండి. ఎంత బాగున్నాయో!







# పొట్లంలో అన్నం తిందామా!

ఎప్పుడూ చేసుకునే వంటకాలు ఎంత బాగున్నా సరే.. మన నాలుక ఇంకేవో కొత్త రుచులు కోరుకుంటాయి. అలాంటి క్రేవింగ్ సంతృప్తి పరచాలనుకుంటే త్రిపురవాసుల ప్రసిద్ధ వంటకం 'ఆవాన్ బంగయి' ప్రయత్నించండి.

**కావలసినవి :** కప్పు బియ్యం, ఒక చెంచా అల్లం తరుగు, కొద్దిగా కొత్తిమీర తరుగు, కిస్‌మిస్, జీడిపప్పులు చారెడు చొప్పున, రుచికి ఉప్పు, అర ఉల్లిపాయ ముక్కలు, పావు కప్పు చొప్పున క్యారెట్, బీన్స్ ముక్కలు, 3 టేబుల్ స్పూన్ల నెయ్యి, అరటాకులు అవసరం.

**తయారీ:** బియ్యాన్ని ఒక



గంట నానబెట్టాలి. తర్వాత నీళ్లు వడకట్టేసి అందులో ఉప్పు, అల్లం, ఉల్లి, బీన్స్, క్యారెట్ ముక్కలు, కొత్తిమీర తరుగు, కిస్మి జీడిపప్పులు, నెయ్యి వేసి కలపాలి. ఒక్కో అరిటాకును శంఖంలా (కోన్) చుట్టి, అందులో సగం వరకూ బియ్యం మిశ్రమాన్ని వేయాలి. పైన కొంత ఖాళీభాగం ఉంచి.. పొట్లం కట్టినట్టు అంచు మడిచేసి, దారంతో విడిపోకుండా కట్టేసి, ఉడితే సరి.. రుచికరమైన 'అవాన్ బంగుయి' సిద్ధం త్రిపుర వాళ్ల ఈ వంటకాన్ని మనమూ చేసి చూద్దామా! ❑

**చెలి చిట్కా**

వామును నీళ్ళలో నానబెట్టి ఆ నీటిలో కొద్దిగా ఉప్పు కలిపి తాగితే వాంతులు తగ్గుతాయి. ❑

# వ్యధ: అక్కకు కౌన్సెలింగ్ చేయించండి..



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

**ప్రశ్న** : మా అక్క ఆసుపత్రి అంటే హడలిపోతుంది. ఆమె ఎట్టి పరిస్థితులలోను ఆసుపత్రికి వెళ్లదు. కుటుంబ సభ్యులను కూడ వెళ్లనివ్వదు. ఆమె వయస్సు 50 ఏళ్ళు. కుటుంబసభ్యులను కూడ వెళ్ళలనివ్వదు. ఏదైనా జబ్బు చేస్తే డాక్టరు వద్దకు మేము ఎవరో ఒకరు వెళ్ళి మందులు తెచ్చిబలవంతంగా మింగిస్తాము. నాలుగేళ్ళ క్రితం ఆమె రెండవ కూతురు మానసిక సమస్యలకు గురయ్యింది. ఇంటర్ చదువుతున్న ఆ అమ్మాయి లేనిపోని అనుమానాలు వ్యక్తం చేసేది కాలేజికి వెళ్ళనంటూ మారాం చేసేది. తన గదిలో కూర్చుని స్మార్ట్ ఫోన్‌తో కాలక్షేపం చేసేది. దీనితో మా బావ ఆ అమ్మాయిని సైకియాట్రిస్టు వద్దకు తీసుకెళ్ళి చికిత్స ప్రారంభించారు. అయితే మా అక్క కూతురుని మందులు వాడనివ్వలేదు. ఎలాగోలా ఆమె ఇంటర్ పాసై బి.టెక్‌లో చేరింది. ఇప్పుడు రెండవ సంవత్సరం చదవుతోంది. పూర్తిగా కాలేజి మానేసి గదికే పరిమితం అయ్యింది. కాలేజికి వెళ్లమంటే ఏడుస్తోంది. మరీ బలవంతం చేస్తే ఆత్మహత్య చేసుకుంటాననంటోంది. దీనితో మా బావ ఆమెను సైకియాట్రిస్టు వద్దకు తీసకెళ్లే ప్రయత్నం చేస్తే అక్క అడ్డుకుంటోంది. పెళ్లి కావాల్సిన ఆడపిల్లను పిచ్చిసుపత్రికి తిప్పడం ఏమిటని ప్రశ్నిస్తోంది. నేను మావారు, సన్నిహితులు చెప్పినా వినడం లేదు. ఈ పరిస్థితులు తెలుసుకున్న నా స్నేహితురాలు ముందు మీ అక్కకు చికిత్స చేయించమని సలహా ఇచ్చింది. ఆమె ఆసుపత్రి ఫోబియాతో బాధపడుతున్నదని చెప్పింది సైకాలజిస్టు ద్వారా కౌన్సెలింగ్ చేయించమని సలహా ఇచ్చింది. అప్పటికి తగ్గక పోతే సైకియాట్రిస్టు ద్వారా చికిత్స చేయించక తప్పదని చెప్పింది. ఆసుపత్రి అంటే భయపడే ఆమెకు చికిత్స చేయించడం ఎలాగో అర్థం కావడం లేదు మీరే ఏదైనా సలహా చెప్పండి.

- ఒక సోదరి,చిత్తూరు.



**జవాబు :** అమ్మా మీ స్నేహితురాలు చెప్పినట్టు మీ అక్క ఆసుపత్రుల పట్ల ఫోబియా పెంచుకున్నది. దీనిని శాస్త్రీయంగా నోసోకోమె ఫోబియా అంటారు. ఇతర ఫోబియాల లాగే ఇదొక నిర్థిష్ట ఫోబియా ఈ సమస్య ఉన్న వ్యక్తులు ఆసుపత్రులను తలుచుకున్న చూసినా భయం ఆందోళన వ్యక్తం చేస్తుంటారు. వీరు వైద్యుల పట్ల కూడ వ్యతిరేకత వ్యక్తం చేసే అవకాశం ఉంది. ఈ భయం వల్ల వారే కాకుండా ఇతరులు ఆసుపత్రికి వెళ్లకుండా అడ్డుపడుతుంటారు. ఈ ఫోబియాతో బాధపడే వారు ఆసుపత్రి పేరు ఎత్తగానే భయం, ఆందోళనకు గురవు తారు. గుండె దడ, చేతుల్లో చెమటపట్టడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడటం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. కొందరికి ఆసుపత్రి, వైద్యులు, వైద్య పరికరాలను చూసినపుడు వికారం, వాంతులు రావచ్చు. అయితే కౌన్సెలింగ్ లేదా చికిత్సతో ఈ సమస్యను తగ్గంచవచ్చు. పూర్తిగా నయం చేసే అవకాశం ఉంది. సైకాల జిస్టు ద్వారా కౌన్సెలింగ్ చేయించడం ప్రాథమికంగా చాలా మంచిది. కాగ్నెటివ్ బిహేవియర్ థెరపీ, రిలాక్సేషన్ పద్ధతులు, ఎక్స్పోజర్ థెరపీ ద్వారా క్రమంగా భయం తగ్గిస్తారు. ఒక్కో సారి సమస్య తీవ్రంగా ఉంటే మందులు వాడవలసి ఉంటుంది. కాబట్టి మీ అక్కకు సున్నితంగా నచ్చజెప్పి కౌన్సెలింగ్ ప్రారంభించండి. ఆమె కూతుర్ని తక్షణం సైకియాట్రిస్టు వద్దకు తీసుకుని వెళ్ళండి. ఇప్పటికే మీ అక్క కూతురికి చికిత్స చేయించడం చాల ఆలస్యం చేశారు. డాక్టరు సలహా తీసుకుని మీ అక్కకు కూడ మందులు వాడండి. మీ అక్క సమస్య త్వరగానే తగ్గిపోతుంది. అయితే ఆమె కూతురికి దీర్ఘకాలిక చికిత్స అవసరం. ❑

# థైరాయిడ్‌ను తగ్గించే బ్రెజిల్ నట్స్

బాదం, పిస్తా, జీడిపప్పుల్లా బ్రెజిల్ నాట్స్ కూడా మంచి పోషకాహారం. రోజుకు ఒకటి లేదా రెండు గింజలు నానబెట్టి తినడం వల్ల ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో చూడండి..



- బ్రెజిల్ నట్స్ తినటం వల్ల శరీరానికి ప్రొటీన్లు, పీచు, సెలీనియం, మెగ్నీషియం, మాంగనీస్, కాపర్, భాస్వరం, పొటాషియం, క్యాల్షియం, జింక్, ఐరన్, బి1, బి6, ఇ విటమిన్లు అందుతాయి.
- రోగనిరోధక శక్తి పెరుగుతుంది.
- వీటిలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు విస్తారంగా ఉన్నాయి.
- థైరాయిడ్‌ను తగ్గించటంలో సాయపడతాయి.
- కొలెస్ట్రాల్ స్థాయిని అదుపులో ఉంచుతాయి.
- మెదడు చురుగ్గా పనిచేస్తుంది. ఉద్వేగాలను నియంత్రణలో తోడ్పడతాయి.
- క్రమం తప్పకుండా తింటుంటే ఎముకలు, దంతాలు దృఢంగా ఉంటాయి.
- మధుమేహం నుంచి ఉపశమనం కలుగుతుంది. అలర్జీ సమస్య ఉన్నవారికి ఇవి సరిపడవు. అలాంటివారు వీటికి దూరంగా ఉండాలి.
- అలాగే వీటిని మోతాదు మించి తింటే పేగుల్లో సమస్య, మగత, విసుగు, వెన్ను దెబ్బతినటం, గుండెజబ్బులు వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది.కనుక వైద్యుని సలహాతో తినటం శ్రేయస్కరం. ❑

# ప్రకృతిని శాసించే సాయి



**ఆధ్యాత్మికం**

సత్పురుషులలో శ్రేష్టుడయిన సాయి పరమేశ్వరుని మరో అవతారం అంటారు హేమాడ్‌పంత్ శ్రీ సాయి సచ్చరిత్ర పదుకొండవ అధ్యాయంలో సాయికి ప్రకృతి శక్తులన్నీ ఆధీనమే. ఏ ప్రకృతి శక్తి అయినా సాయినాథుని ఆజ్ఞను,ఆదేశాన్ని, సంకల్పాన్ని మీరజాల గలదా? సాయి భక్తుడు శ్రీ జి.వి.రామ అయ్యర్. ఆయన కుమారుడే డాక్టర్ జి.ఆర్. విజయకుమార్. విజయకుమార్‌కు బాల్యం నుండి సాయిబాబా తెలుసు. సాయి సచ్ఛరిత్రా తెలుసు. ఎందుకంటే తండ్రి సాయి భక్తుడు కనుక. విజయకుమార్‌లో సాయి భక్తి అంకురింప లేదు. భక్తి బీజం నాటుకునే సమయం ఇంకా రాలేదు. ఆయన తండ్రి రామ అయ్యర్ మరణించారు. సాయిబాబా వెండి గొలుసు ఆయన మెడలో ఉండేది. ఆ గొలుసుతోనే ఆయనను దహనం చేశారు. మరునాడు విజయకుమార్ తండ్రి ఆస్తికలకొరకు స్మశానానికి వెళ్లి ఆస్తికలు ఏరుతున్నాడు. ఆయన ఆశ్చర్యపోయాడు. తండ్రి ధరించే ఆ వెండి హారం ఏ మాత్రం చెక్కు చెదరలేదు. తండ్రి హారాన్ని తెచ్చి తల్లికి చూపాడు ఇక ఆ హారాన్ని విజయకుమార్‌ని ధరింపమన్నది ఆ తల్లి. అంతటి ఉష్ణోగ్రతకు ఆ హారం కరిగి పోవలసిందే అది సాయి మహత్తు అని గ్రహించాడు. ఇక సాయిపై నమ్మకం ఏర్పడింది. సాయిని ఏ అగ్ని తాకగలదు? ఇది పూనా నగరం. అక్కడి శివాజీనగర్‌లో సాయి మందిరం ఉన్నది. ఆ మందిరంలో గల సాయినాథుని వర్ణ చిత్రపటం నిత్యంభక్తులచే పూజ లందుకునేది. ఆ మందిర నిర్మాణమే ఒక విశేషం. పూనాలో పాన్షెర్ డ్యాం ఉన్నది. 12.7.1961న ఆకస్మాత్తుగా అది కృంగిపోయింది.



నీరు వెలుపలకు ప్రవహించి పూనా నగరాన్ని ముంచెత్తింది. ఎంత నష్టం వాటిల్లింది. ఆ ముంపు నీరు శివాజీనగర్‌ను కూడా ముంచి వేసింది. సాయిమందిరం పైన 20, 25 అడుగుల ఎత్తు వరకు వరద నీరు చేరింది. ఆ మందిరం కొన్ని రోజులపాటు బురదలోని వరద నీటిలోను మునిగి ఉంది. వరద తగ్గు ముఖం పట్టిన తరువాత భక్తులందరూ సాయి మందిరం దగ్గర పేరుకుపోయిన బురదను తొలగించారు. వారందరకూ ఒక అద్భుత దృశ్యం కనువిందు చేసింది. ఆ మందిరంలో ఉన్న సాయినాథుని చిత్రపటాన్ని వరద నీరు ఏమి చేయలేకపోయింది. ఇంకా ఔదంబర వృక్షం కూడా కళకళలాడుతూ ఉన్నది. వరదాయి సాయిని వరద నీరేం చేస్తుంది. ఎన్ని రోజులునిల్వ ఉన్నా! సాయి పటం జీవకళ లొలుకుతూ అందరినీ ఆకర్షించింది. ఇది సాయి మహిమే కదా! సాయి మనలను ప్రకృతి విపత్తుల నుండి కాపాడు గాక! ❑

- యం.పి.సాయినాథ్

# దీపికకు టాప్ ప్రైజ్

## పాలిగ్రాస్ మ్యాజిక్ స్కిల్ అవార్డు



**న్యూఢిల్లీ:** ప్రో లీగ్ 2024-25 లో నెదర్లాండ్స్‌పై తన సంచలనాత్మక సోలో గోల్‌కు గాను భారత మహిళా హాకీ మిడ్‌ఫీల్డర్ దీపిక ప్రతిష్టాత్మక ఎఫ్ఐహెచ్ పాలిగ్రాస్ మ్యాజిక్ స్కిల్ అవార్డును గెలుచుకుంది. 21 ఏళ్ల ఆమె అద్భుతమైన పరుగుతో ప్రపంచవ్యాప్తంగా అభిమానుల అదరాన్ని సంపాదించింది. మహిళల విభాగానికి జరిగిన ఓటింగ్‌లో వరల్డ్‌లో అగ్రస్థానాన్ని సంపాదించింది. ఫిబ్రవరి 2025లో భువనేశ్వర్‌లోని కళింగ స్టేడియంలో నెదర్లాండ్స్‌తో జరిగిన ప్రో లీగ్ మ్యాచ్‌లో దీపిక అద్భుతమైన గోల్ చేసి భారత్ విజయానికి కీలకమైంది. భారతదేశం 0-2తో వెనుకబడి ఉండగా, దీపిక హాఫ్‌వే లైన్ దగ్గర బంతిని అందుకుంది, త్వరిత స్టిక్‌వర్క్‌తో డచ్ డిఫెన్స్‌ను ఛేదించి, ఒత్తిడిలో బేస్‌లైన్ వెంట పరిగెత్తింది. తెలివిగా బంతిని డిఫెండర్ స్టిక్ పైకి ఎత్తి, ప్రశాంతంగా గోల్ కీపర్ దాటి వెళ్ళింది. ఈ గోల్ భారత్‌ను తిరిగి మ్యాచ్‌లోకి తీసుకువచ్చింది, మ్యాచ్ 2-2తో ముగిసింది, తర్వాత షూటౌట్‌లో భారత్ విజయం సాధించింది. ఆమె అద్భుతమైన క్షణం అనేక ప్రపంచ నామినీలలో షార్ట్‌లిస్ట్ చేయబడింది మరియు అభిమానుల ఓట్లను గెలుచుకుంది, మహిళల విభాగంలో ఆమెను ప్రత్యేకంగా నిలిపింది. కాగా ఎఫ్ఐహెచ్ ప్రో లీగ్ సీజన్‌లో అత్యంత అత్యుత్తమ మరియు వినోదాత్మక నైపుణ్య క్షణాన్ని అందించిన పురుష మరియు మహిళా క్రీడాకారులకు పాలిగ్రాస్ మ్యాజిక్ స్కిల్ అవార్డును ఏటా ప్రదానం చేస్తారు. దీపిక విజయం ఆమె వ్యక్తిగత ప్రతిభను మాత్రమే కాకుండా ప్రపంచ వేదికపై భారత మహిళల హాకీ పెరుగుతున్న స్థాయిని కూడా హైలైట్ చేస్తుంది.

# జపాన్ ఓపెన్‌లో రెండో రౌండ్‌లోకి చిరాగ్, లక్ష్య

**న్యూఢిల్లీ:** జపాన్ ఓపెన్ 2025లో సాత్విక్ చిరాగ్, లక్ష్యసేన్ రెండో రౌండ్‌లోకి ప్రవేశించగా, మహిళల విభాగంలో డబుల్ ఒలింపిక్ విజేత పివి సింధు టోర్నీ నుండి నిష్క్రమించింది. బుధవారం జరిగిన 2025 జపాన్ ఓపెన్ సూపర్ 750లో లక్ష్య సేన్ మరియు సాత్విక్ సాయిరాజ్ రాంకిరెడ్డి చిరాగ్ శెట్టి విజయం సాధించగా, పివి సింధు మరో మొదటి రౌండ్‌లోనే నిష్క్రమించడంతో బిడబ్ల్యుఎఫ్ వరల్డ్ టూర్‌లోకి తిరిగి వచ్చిన తర్వాత అగ్రశ్రేణి భారత షట్లర్లు మిశ్రమ ఫలితాలను ఎదుర్కొన్నారు. చైనాకు చెందిన జెంగ్ జింగ్ వాన్ పై సేన్ 21-11, 21-18 వరుస గేమ్‌ల విజయం సాధించడంతో భారతదేశం ఈ రోజును ఘనంగా ప్రారంభించింది. ఆ తర్వాత పురుషుల డబుల్స్ లో సాత్విక్ మరియు చిరాగ్ లు 21-18, 21-10 తేడాతో విజయం సాధించారు. అయితే, సింధు విజయ ఊపును కొనసాగించలేకపోయింది, ఈ సంవత్సరంలో ఆమె ఐదవ మొదటి రౌండ్ నిష్క్రమణను ఎదుర్కొంది, దక్షిణ కొరియాకు చెందిన సిమ్ యు జిన్ చేతిలో 1521, 14 21 వరుస గేమ్‌లలో ఓడిపోయింది. ఇద్దరు క్రీడాకారిణుల మధ్య ఇది నాల్గవ పోటీ కాగా, మొదటిసారిగా, దక్షిణ కొరియా షట్లర్ పివి సింధుపై విజయం సాధించింది. ఇక పురుషుల సింగిల్స్‌లో, భారత ఏస్ లక్ష్యసేన్ తన ఐదు మ్యాచ్‌ల పరాజయాల వరుసను తొలి రౌండ్‌లో తక్కువ ర్యాంక్‌లో ఉన్న చైనా షట్లర్‌పై అద్భుతమైన విజయంతో ముగించాడు, 2025లో మూడోసారి ప్రీ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నాడు.



### టెస్ట్ ర్యాంకింగ్స్ టాప్‌లో

# బుమ్రా, జడేజా

## వెనక్కి జైస్వాల్, శుభమన్ గిల్

**న్యూఢిల్లీ:** ఐసీసీ లేటెస్ట్ టెస్ట్ ర్యాంకింగ్స్ ఇంగ్లాండ్ స్టార్ ఆటగాడు జో రూట్ టెస్టుల్లో నెంబర్ స్థానానికి చేరుకున్నాడు. ఐసీసీ ర్యాంకింగ్‌ను బుధవారం ప్రకటించింది. సహచరుడు బ్రూక్ ను వెనక్కి నెట్టి 888 రేటింగ్ పాయింట్లతో జో రూట్ అగ్ర స్థానానికి దూసుకెళ్లాడు. గత వారంలో నెంబర్ వన్ ర్యాంక్ లో ఉన్న బ్రూక్ (867) మూడో స్థానానికి పడిపోయాడు. టీమిండియాపై ఎడ్జ్ బాస్టన్‌లో జరిగిన రెండో టెస్టులో తొలి ఇన్నింగ్స్‌లో 158 పరుగులు చేసిన బ్రూక్ టాప్ కు దూసుకొచ్చాడు. అయితే ఇటీవలే ముగిసిన లార్డ్స్ టెస్టులో 144 పరుగులు చేసిన రూట్ మళ్ళీ తన అగ్ర స్థానానికి చేరుకున్నాడు. ఈ టెస్ట్ రెండు ఇన్నింగ్స్ ల్లో బ్రూక్ విఫలం కావడం అతని ర్యాంక్ దిగజారింది. విలియంసన్ రెండో స్థానంలో స్మిత్ నాలుగో స్థానంలో కొనసాగుతున్నారు. ఇక ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో టీమిండియా ఆటగాళ్లు వెనకపడ్డారు. ఎడ్జ్ బాస్టన్ టెస్టులో రెండు ఇన్నింగ్స్ ల్లో కలిపి 430 పరుగులు చేయడంతో ఒక్కసారిగా 15 స్థానాలు ఎగబాకి ఆరో స్థానానికి చేరిన కెప్టెన్ శుభమన్ గిల్ మూడో టెస్టులో రెండు ఇన్నింగ్స్ ల్లో కలిపి కేవలం 22 పరుగులే చేయడంతో తొమ్మిదో స్థానానికి పడిపోయాడు. ఓపెనర్ జైస్వాల్ కూడా మూడో టెస్టులో విఫలం కావడంతో నాలుగు నుంచి ఐదో స్థానానికి పడిపోయాడు. లార్డ్స్ టెస్టులో రెండు ఇన్నింగ్స్ ల్లో హాఫ్ సెంచరీలతో ఆకట్టుకున్న జడేజా 34వ ర్యాంక్ కు చేరుకోవడం విశేషం. బౌలింగ్ లో బుమ్రా టాప్ ర్యాంకు నిలబెట్టుకున్నాడు. ఇంగ్లాండ్ తో లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్టులో బుమ్రా రెండు ఇన్నింగ్స్ ల్లో కలిపి 7 వికెట్లు పడగొట్టాడు. దీంతో 901 పాయింట్లతో ఎవరికీ అందనంత ఎత్తులో టాప్ లో ఉన్నాడు. రెండో స్థానంలో సౌతాఫ్రికా ఫాస్ట్ బౌలర్ రబడా 851 పాయింట్లతో రెండో స్థానంలో ఉన్నాడు. బుమ్రాను మినహాయిస్తే భారత్, ఇంగ్లాండ్ జట్లలో ఎవరూ కూడా టాప్10 లో స్థానం సంపాదించుకోలేకపోయారు. ఆల్ రౌండర్స్ విభాగంలో జడేజా అగ్ర స్థానంలో కొనసాగుతున్నాడు.





# లార్డ్స్ ఫలితం: పాయింట్ల పట్టికలో భారత్ డౌన్

## 4వ స్థానానికి దిగజారిన ర్యాంక్

**న్యూఢిల్లీ:** ఇంగ్లాండ్ గడ్డ పై భారత ప్రయాణం పడుతూ లేస్తూ సాగుతోంది. ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ కోసం ఇంగ్లాండ్‌లో అడుగుపెట్టిన భారత్ తొలి టెస్టు మ్యాచ్‌లో ఓటమి పాలైంది. ఆ తరువాత పుంజుకుని రెండో టెస్టు మ్యాచ్‌లో విజయం సాధించింది. కాగా, లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్టు మ్యాచ్‌లో ఆఖరి వరకు పోరాడి ఓడిపోయింది. ఈ మ్యాచ్‌లో టీమ్‌ఇండియా 22 పరుగుల తేడాతో ఓడిపోయింది. ఫలితంగా ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025-27 సైకిల్ పాయింట్ల పట్టికలో లార్డ్స్ ఓటమి భారత్ పై గట్టి ప్రభావాన్నే చూపించింది. భారత్ రెండు స్థానాలు దిగజారి నాలుగో స్థానానికి పడిపోయింది. అటు భారత్ పై గెలిచిన ఇంగ్లాండ్ రెండో స్థానానికి ఎగబాకింది. ఇప్పటి వరకు ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ గెలిచిన ఆస్ట్రేలియా 100 శాతం విజయశాతం కలిగి 36 పాయింట్లతో డబ్ల్యూటీసీ 2025-27 పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఇక ఇంగ్లాండ్ జట్టు ఇప్పటి వరకు మూడు మ్యాచ్‌లు ఆడగా రెండు మ్యాచ్‌ల్లో గెలిచింది. ఓ మ్యాచ్‌లో ఓడిపోయింది. దీంతో ఇంగ్లండ్ 66.670 విజయశాతం 24 పాయింట్లతో పట్టికలో రెండో స్థానంలో ఉంది. ఇక మూడో స్థానంలో శ్రీలంక నిలిచింది. లంక జట్టు రెండు మ్యాచ్‌లు ఆడగా ఓ మ్యాచ్‌లో గెలవగా, మరో మ్యాచ్‌ను డ్రా చేసుకుంది. ఆ జట్టు ఖాతాలో 16 పాయింట్లు ఉండగా విజయశాతం 66.670గా ఉంది. ఇక టీమ్‌ఇండియా నాలుగో స్థానానికి పడిపోయింది. ఈ కొత్త సైకిల్‌లో టీమ్‌ఇండియా ఇప్పటి వరకు మూడు మ్యాచ్‌లు ఆడగా, అందులో ఓ మ్యాచ్‌లో మాత్రమే గెలిచింది. మరో రెండు మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. పర్యవసానంగా ప్రస్తుతం భారత జట్టు ఖాతాలో 12 పాయింట్లు ఉండగా, విజయశాతం 33.330గా ఉంది. అలాగే ఐదో స్థానంలో బంగ్లాదేశ్ ఉండగా, అ జట్టు రెండు మ్యాచ్‌లు అడగా, వాటిల్లో ఒకటి పరాజయం, మరొకటి డ్రాతో ముగించింది. ఇందువల్ల బంగ్లాదేశ్ 4 పాయింట్లను సంపాదించి 16.670 విజయశాతంతో కొనసాగుతోంది. అలాగే ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025-27 సైకిల్‌లో వెస్టిండీస్ చిట్టచివరిన ఆరో స్థానంలో ఉంది. వెస్టిండీస్ ఇప్పటి వరకూ మూడు మ్యాచ్‌లు అడగా, మూడింటిలోనూ ఓటమి చెంది ఒక్క పాయింట్‌ను కూడా తన ఖాతాలో వేసుకోలేదు. కాగా టీమ్‌ఇండియా ఇంగ్లాండ్‌తో మిగిలిన ఉన్న రెండు టెస్టుల్లో విజయం సాధిస్తే అప్పుడు తన స్థానాన్ని మెరుగుపరచుకునే అవకాశం ఉంటుంది.

# ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో వెల్‌బ్రాక్ ఈత టైటిల్ కైవసం

**న్యూఢిల్లీ:** ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో జర్మనీకి చెందిన ఫ్లోరియన్ వెల్‌బ్రాక్ ఈత టైటిల్‌ను తిరిగి కైవసం చేసుకుంది. బుధవారం సింగపూర్‌లో జరిగిన 2025 ప్రపంచ ఆక్వాటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో ఫ్లోరియన్ వెల్‌బ్రాక్ పురుషుల 10 కి.మీ ఓపెన్ వాటర్ స్విమ్మింగ్ ప్రపంచ టైటిల్‌ను తిరిగి గెలుచుకున్నాడు. ఈ విజయంతో, వెల్‌బ్రాక్ మూడు 10 కి.మీ ఓపెన్ వాటర్ వరల్డ్ టైటిళ్లను గెలుచుకున్న మొదటి ఈతగాడు అయ్యాడు. 2019 మరియు 2023లో తన టైటిళ్లను సాధించడంతో పాటు, ప్రస్తుత సింగపూర్ స్వర్ణాన్ని జోడించాడు. ఇది ఓపెన్ వాటర్ స్విమ్మింగ్‌లో ఫ్లోరియన్ వెల్‌బ్రాక్ యొక్క ఆరవ ప్రపంచ ఛాంపియన్‌షిప్ టైటిల్. జర్మన్ ఆటగాడు ప్రారంభం నుండి దాదాపు మొత్తం రేసులో ముందంజలో ఉన్నాడు. మరియు మాజీ ప్రపంచ ఛాంపియన్ గ్రెగోరియో పాల్ట్రినియరీ చేసిన చివరి దాడిని జర్మనీయన్ అధిగమించాడు. చివరి ల్యాప్‌లో, వెల్‌బ్రాక్ 1:59:55:50 సమయంలో టైటిల్‌ను కాపాడుకున్నాడు. అతడు టోక్యో 2020 ఒలింపిక్స్‌లోను అలాగే, మునుపటి రెండు ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లలో ఈ ఈవెంట్‌ను గెలుచుకున్నాడు. ఇటలీకి చెందిన పాల్ట్రినియరీ 3.70 సెకన్ల వెనుకబడి రజతంతో సరిపెట్టుకున్నాడు, ఆస్ట్రేలియాకు చెందిన కైల్ లీ 2:00:10.3 సెకన్లలో గమ్యస్థానం చేరుకుని మూడో స్థానంలో నిలిచాడు. కాగా తీరంలోని ద్వీప ప్రాంతమైన సెంటోసాలో నీటి నాణ్యత సరిగా లేకపోవడంతో రెండు సార్లు వాయిదా పడిన తర్వాత బుధవారం ప్రపంచ అక్వాటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో ఓపెన్ వాటర్ పోటీ జరిగింది.

# వాణిజ్యం

# యుపిఐ వ్యవస్థలోకి కొత్తగా 13 బ్యాంకులు

## విదేశీ జమలకోసం ఎన్‌పిసిఐ ఇంటర్నేషనల్ వ్యవస్థ

**న్యూఢిల్లీ, జూలై 16:** నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్‌కు అనుబంధంగా నడుస్తున్న ఎన్‌పిసిఐ ఇంటర్నేషనల్ పేమెంట్స్ కొత్తగా 13 బ్యాంకులను చేర్చింది. విదేశాల నుంచి కూడా సులభశైలి జమలు చేసుకునేందుకు వీలుగా ఈ బ్యాంకులను కూడా యుపిఐ వ్యవస్థలోకి తెచ్చింది. ఇకనుంచి సింగపూర్‌నుంచి భారత్‌కు సులువుగా యుపిఐ చెల్లింపులు చేసుకోవచ్చు. ఈ వ్యవస్థ ఈ నెల 17వ తేదీ నుంచే అమలులోకి వస్తుంది. రెండుదేశాలు కూడా పరస్పరం జమలు చేసుకోవచ్చు. విస్తరిస్తూ పోతున్న ఈ వ్యవస్థలోకి ఇపుడు 19 బ్యాంకులు వచ్చిచేరాయి. బ్యాంక్ ఆఫ్ బరోడా, బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంకు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఫెడరల్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐడిఎఫ్‌సి ఫస్ట్‌బ్యాంకు, ఇండస్‌ఇండ్ బ్యాంకు, కరూర్ వైశ్యబ్యాంకు, కోటక్ మహీంద్రా బ్యాంకు, పంజాబ్ నేషనల్ బ్యాంకు, సౌత్ ఇండియన్ బ్యాంకు, యూకోబ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, డిబిఎస్ బ్యాంక్ ఇండియా, ఐసిఐసిఐ బ్యాంకు, ఇండియన్‌బ్యాంకు, ఐఒబి, భారతీయ స్టేట్‌బ్యాంకులు యుపిఐ అంతర్జాతీయ వ్యవస్థలోకి వచ్చినట్లు ఎన్‌పిసిఐ వెల్లడించింది. సింగపూర్ నుంచి ఇపుడు ఈ 19 బ్యాంకుల్లో ఏ బ్యాంకుకయినా పంపించుకోవచ్చు. యుపిఐ అమలులో ఉన్న యాప్‌లు భీమ్, గూగుల్‌పే, ఫోన్‌పే వంటి సాయంతో పంపించుకోవచ్చు. అలాగే బ్యాంకు యాప్‌ల నుంచి కూడా చేసుకునే వెసులుబాటు కల్పించింది. అలాగే భారత్ నుంచి విదేశాలకు కెనరాబ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, కరూర్ వైశ్యబ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, ఇండియన్ బ్యాంకు, ఐఒసి, ఎస్‌బిఐ, డిబిఎస్, లిక్విడ్‌గ్రూప్‌లు ఈ సేవలు వినియోగించి పంపించే అవకాశం ఉటుంది. సింగపూర్ భారతీయులు వలసజీవులు, విద్యార్థులకు ఈ వ్యవస్థ ఎంతో ప్రయోజనకారిగా ఉంటుంది. ఎన్‌పిసిఐకి అనుబంధంగా ఎన్‌పిసిఐ ఇంటర్నేషనల్ పేమెంట్స్ లిమిటెడ్ సంస్థ 2020 ఏప్రిల్‌లోనే విలీనం అయింది. అంతర్జాతీయ విభాగం కింద ఇపుడు అంతర్జాతీయంగా కూడా సేవలు విస్తరిస్తున్నది.



# హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ షేర్‌హోల్డర్లకు జొనాంజా!

**న్యూఢిల్లీ, జూలై 16:** ప్రైవేటు రంగానికి చెందిన బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ బోర్డు జులై 19న భేటీ కాబోతోంది. ఈ సమావేశంలో బోనస్ షేర్ల జారీ, మధ్యంతర డివిడెండ్‌పై కీలక నిర్ణయం తీసుకోబోతోంది. ఈ సమావేశంలో బోనస్ షేర్ల జారీకి బోర్డు గ్రీన్‌సిగ్నల్ ఇస్తే.. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ నుంచి బోనస్ షేర్ల జారీ ఇదే తొలిసారి అవుతుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-జూన్ త్రైమాసికానికి ఫలితాల ప్రకటనపై జులై 19న బోర్డు భేటీ కాబోతోందని జూన్ 23నే హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వెల్లడించింది. తాజాగా బీఎస్ఈకి సమర్పించిన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో ఇదే భేటీలో బోనస్ షేర్ల జారీ, మధ్యంతర డివిడెండ్ పైనా చర్చించనున్నట్లు పేర్కొంది. బ్యాంక్ నుంచి ఈ ప్రకటన వెలువడడంతో బుధవారం బ్యాంక్ షేర్లు 1.33 శాతం పెరిగి రూ.2,021 వద్ద గరిష్ఠాన్ని తాకాయి. బోనస్ షేర్ల జారీ అనేది నియంత్రణ సంస్థలు, వాటాదార్ల ఆమోదానికి లోబడి ఉంటుందని బ్యాంక్ తెలిపింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ గత ఆర్థిక సంవత్సరానికి గానూ చివరి త్రైమాసికంలో ఒక్కో షేరుపై రూ.22 చొప్పున డివిడెండ్ ప్రకటించింది. బ్యాంక్ షేర్లు కూడా ఇటీవల




కాలంలో దూసుకెళ్తున్నాయి. గత ఏడాదిలో షేరు విలువ 23.01 శాతం పెరగ్గా.. గత ఆరు నెలల్లో 21.46 శాతం మేర లాభపడింది. మూడు నెలల్లో 6.99 శాతం రిటర్నులు ఇవ్వగా.. గత నెలలో 4.07 శాతం మేర పెరిగింది. బ్యాంకు మెరుగ్గా రాణిస్తుండడంతో ఇన్వెస్టర్లకు తీపికబురు అందించేందుకు సిద్ధమవుతోంది. మరోవైపు 2011, 2019లో రెండుసార్లు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ స్టాక్ స్ప్లిట్‌ను ప్రకటించింది.


# ఐటిసి హోటల్స్ నికర లాభం రూ.133.71 కోట్లు

**ముంబై, జూలై 16:** ఐటిసి హోటల్స్ 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో ఏకీకృత నికర లాభంలో సంవత్సరానికి 53.4 శాతం రూ.133.71 కోట్లుగా నమోదు చేసింది. గత సంవత్సరం ఇదే కాలంలో కంపెనీ 87.16 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం 15.5 శాతం పెరిగి 815.54 కోట్లకు చేరుకుంది. ఏడాది క్రితం ..705.84 కోట్ల నుండి వచ్చింది. వడ్డీ, తరుగుదల మరియు పన్ను ముందు లాభం సంవత్సరానికి 33 శాతం పెరిగి, 223.18 కోట్ల నుండి 296.95 కోట్లకు చేరుకుంది. ఈ వ్యాపారం ఆస్తి యజమానులలో దాని ఐకానిక్ బ్రాండ్‌లతో భాగస్వామ్యం కోసం పెరుగుతున్న ఆసక్తిని కొనసాగిస్తోంది. కంపెనీ 4,500కి పైగా కీలతో 50 హోటళ్ల బలమైన పైప్‌లైన్‌ను కలిగి ఉంది. బ్రౌన్‌ఫీల్డ్ ఆస్తుల యొక్క అధిక ప్రాముఖ్యతతో మరియు 2030 నాటికి 20వేలకిపైగా కీలతో 220 కార్యాచరణ హోటళ్ల పోర్ట్‌ఫోలియోను లక్ష్యంగా చేసుకుంది. భారతీయ ఆతిథ్య రంగం 2026ని బలమైన పునాదిపై ప్రారంభించింది. తొలి త్రైమాసికం 2026 అందుబాటులో ఉన్న గదికి ఆదాయం 2025 మేలో కొన్ని రోజులు డిమాండ్‌ను ప్రభావితం చేసినప్పటికీ రెండంకెల వృద్ధిని నమోదు చేసింది. ఐటిసి హోటల్స్ 1,750 కోట్ల నగదు నిల్వలతో రుణ రహిత బ్యాలెన్స్ షీట్‌ను కలిగి ఉంది. సమర్థవంతమైన మూలధన కేటాయింపుతో, పునరుద్ధరణ కొనసాగుతున్న ప్రాజెక్టులపై మూలధనం కోసం 8-10 శాతం పెట్టుబడి పెట్టడం ద్వారా, రాబోయే సంవత్సరాల్లో నగదు ప్రవాహ ఉత్పత్తి బలంగా ఉంటుందని భావిస్తున్నారు. ఐటిసి హోటల్స్ తన ఆదాయంలో 40శాతం ఎఫ్‌అండ్‌బి వ్యాపారం నుంచి పొందుతుంది. ఇది లిస్టెడ్ పీర్లలో ఎఫ్‌అండ్‌బి ఆదాయసహకారం 13-35 శాతం. ఐటిసి హోటల్స్ ఎఫ్‌అండ్‌బి వ్యాపార ఆదాయాలు ఆర్థికసంవత్సరం 23-25తో పోలిస్తే 13శాతం కార్గ్ వద్ద రూ.1,410.30కోట్లకు పెరిగాయి.



# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూలై 16:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. త్రైమాసిక ఫలితాల సీజన్ కావడం, భారత్ అమెరికా మధ్య ట్రేడ్ డీల్‌పై ఇంకా స్పష్టత రాకపోవడంతో మదుపర్లు అప్రమత్తత పాటిస్తున్నారు. ఈ క్రమంలో ఉదయం నష్టాల్లో ట్రేడయిన సూచీలు.. రోజంతా ఓ మోస్తరు శ్రేణిలో కదలాడి స్వల్ప లాభాల్లో ముగిశాయి. ప్రభుత్వరంగ బ్యాంక్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. సెన్సెక్స్ ఉదయం 82,534.66 పాయింట్ల వద్ద స్వల్ప నష్టాల్లో ప్రారంభమైంది. ఉదయమంతా దాదాపు నష్టాల్లోనే కొనసాగింది. మధ్యాహ్నం తర్వాత లాభాల బాట పట్టింది. ఇంట్రాడేలో 82,784.75 వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 63 పాయింట్ల లాభంతో 82,634.48 వద్ద ముగిసింది. నిఫ్టీ 16.25 పాయింట్లలాభంతో 25, 212.05వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.94గా ఉంది. మహీంద్రా అండ్ మహీంద్రా, టెక్ మహీంద్రా, స్టేట్ బ్యాంక్‌ఆఫ్‌ఇండియా, ఇన్ఫోసిస్, అదానీ పోర్ట్స్ ప్రధానంగా లాభపడ్డాయి. ఎటర్నల్, సన్ ఫార్మా, టాటా స్టీల్, టాటా మోటార్స్, బీఈఎల్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 68.50 డాలర్ల వద్ద కొనసాగగా, బంగారం ఔన్సు 3,347 డాలర్ల వద్ద ట్రేడయింది.



# జొమాటో సిఇఒ ప్రైవేట్ జెట్ కొనుగోలు!

**ముంబై, జూలై 16:** ప్రముఖ ఫుడ్ డెలివరీ యాప్ జొమాటో మాతృ సంస్థ ఎటర్నల్ వ్యవస్థాపకుడు, సీఈఓ పౌర విమానయాన రంగంలోకి అడుగుపెట్టేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే ఎల్‌ఏటీ ఏరోస్పేస్ పేరుతో ఏవియేషన్ వెంచర్‌ను ప్రారంభించిన ఆయన.. తాజాగా ఓ ప్రైవేటు జెట్‌ను కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. బాంబర్డియర్ గ్లోబల్ సిరీస్‌కు చెందిన లగ్జరీ ప్రైవేటు జెట్‌ను ఎల్‌ఏటీ ఏరోస్పేస్ కొనుగోలు చేసినట్లు కథనాలు వెల్లడించాయి. ఈ బాంబర్డియర్ విమానం ఈ ఏడాది జూన్ నుంచి ఢిల్లీ ఎయిర్‌పోర్టు లోని వీఐపీ బే వద్ద కన్పిస్తోంది. జులై 16 నుంచే దీని కార్యకలాపాలు ప్రారంభం కానున్నట్లు ఆ కథనాల సమాచారం. ఈ విమానం నిర్వహణ, ఇంజినీరింగ్ బాధ్యతలను ఇందమెర్ ఎంజెట్స్ ఎయిర్‌పోర్ట్ సర్వీసెస్, బర్డ్ ఎగ్జిక్యూజెట్ ఎయిర్‌పోర్టు సర్వీసెస్ కంపెనీలకు అప్పగించినట్లు తెలుస్తోంది. కాగా.. ఈ ప్రైవేట్ జెట్ మోడల్, ఇతర ఫీచర్స్ గురించి ఇంకా తెలియరాలేదు. దీపిందర్ గోయల్ ఇటీవలే ఓ లగ్జరీ అపార్ట్‌మెంట్‌ను కొనుగోలు చేసి వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే. గురుగ్రామ్‌లోని డీఎల్‌ఎఫ్‌లో గల ఈ అపార్ట్‌మెంట్‌ను ఏకంగా రూ.52.3 కోట్లకు సొంతం చేసుకున్నట్లు వార్తలు వచ్చాయి. ఫోర్బ్స్ నివేదిక ప్రకారం.. ఈ ఏడాది జూన్ నాటికి దీపిందర్ గోయల్‌కు జొమాటోలో 3.83 శాతం వాటాలున్నాయి. ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం.. ఆయన వాటాల విలువ రూ.9,847కోట్లుగా ఉంది. దీంతో గోయల్ నికర సంపద 1.6 బిలియన్ డాలర్ల పైనే ఉన్నట్లు ఫోర్బ్స్ వెల్లడించింది.



# ఏప్రిలియా నుంచి 177సిసి స్కూటర్

**న్యూఢిల్లీ, జూలై 16:** ఇటలీకి చెందిన స్కూటర్ కంపెనీ ఏప్రిలియా ప్రీమియం శ్రేణిలో ఎస్ఆర్ 175 పేరిట కొత్త స్కూటర్‌ను మార్కెట్‌లోకి విడుదల చేసింది. దీని ప్రారంభ ధర రూ.1.26 లక్షలు (ఎక్స్ షోరూమ్)గా నిర్ణయించింది. గతంలో తీసుకొచ్చిన ఎస్ఆర్ 160 స్థానంలో 175 మోడల్‌ను విడుదల చేశారు. లుక్ పరంగా ఇది ఎస్ఆర్ 160 మోడల్‌ను పోలి ఉన్నప్పటికీ అధిక సామర్థ్యం కలిగిన ఇంజిన్ ఉండడంతో మెరుగైన పనితీరు కనబరుస్తుంది. ఈ ప్రీమియం స్కూటర్‌లో 174.7 సీసీ సింగిల్ సిలిండర్ ఎయిర్‌కూల్డ్ ఇంజిన్‌ను త్రీ వాల్వ్ సెటప్‌తో తీసుకొచ్చారు. ఇది 7200 ఆర్‌పీఎం వద్ద 12.92హెచ్‌పీ శక్తిని ఉత్పత్తి చేస్తుంది. ఎస్ఆర్ 160లో 11.27 హెచ్‌పీ మాత్రమే ఉండేది. పీక్ టార్క్ కూడా 13.44ఎన్‌ఎం నుంచి 14.14 ఎన్‌ఎం కు పెరిగింది. కలర్ టీఎఫ్‌టీ డిస్‌ప్లే బ్లూటూత్ కనెక్టివిటీతో వస్తోంది. కాల్ నోటిఫికేషన్లు, అలర్ట్‌లు, మ్యూజిక్ కోసం స్మార్ట్‌ఫోన్‌ను దీనికి కనెక్ట్ చేయొచ్చు. ఫ్రేమ్, సస్పెన్షన్, బ్రేక్‌లు, టైర్లు వంటి భాగాలు ఎస్ఆర్160 మోడల్ మాదిరి గానే ఉంటాయి. ఈ స్కూటర్ ముందు, వెనక 14 అంగుళాల టైర్లను అమర్చారు. వెడల్పు 120 సెక్షన్ ఉంటుంది. బ్రేకింగ్ సింగిల్ ఛానల్ ఏబీఎస్‌తో ఉన్న ఫ్రంట్ డిస్క్, వెనక డ్రమ్ బ్రేక్‌తో పనిచేస్తుంది. ఇది రెడ్‌వైట్ లేదా పర్పుల్‌రెడ్ కాంబినేషన్‌లో వస్తోంది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.